శ్రీ ష్ణుండశరణస్య —

శస్త్ర ప్రయం. ఇత్యాది.

ఊరఖండ్రిని

తా. వెల్ముచంటిబాంచాల

శ్రీమతే రామానుజాయ నమః.

పిళ్ళైలోకాచారియర్ సాధించిన

అష్టాదశరహస్యములలో

పదిరహస్యములు.

అనగా,

తత్త్వత్రయము, అర్థపంచకము, ప్రమేయశేఖరము, ప్రపన్నపరిత్రాణము, సారసంగ్రహము, సంసారసామ్రాజ్యము, నవరత్నమాల, నవవిధ సంబంధము, తత్త్వశేఖరము, అర్చిరాది అను పది రహస్యములు ఆంధ్రములో వ్రాయబడి,

శ్రీవాల్మీకిరామాయణము ఆంధ్రవ్యాఖ్యానము,
ఆళ్వారాచార్యుల చరిత్రము,
రహస్యత్రయము,
ఇత్యాది గ్రంథముల సంపాదకుడగు

గట్టుపల్లి • శేషాచార్యులచేత

(రెండవకూర్పు 500 ప్రతులు)

చెన్నపురి
శశిలేఖా ముద్రాక్షరశాలలో
ముద్రింపబడి ప్రకటింపబడినది.

1924.

ఫిబ్రవరి.

దీనిధర 10 అణాలు. రిజిస్టరు పోస్టుకర్చు 3 అణాలు.

ACADEMY OF SANSKRIT RESEARCH
MELKOTE LIBRARY
Acc. No. 1190

పీఠిక.

ఇదివరకు మా గ్రంథముల పీఠికలలో విశదపరచినటుల, 30 సం|| లనాడు శశిలేఖ ముద్రాక్షరశాలను నేర్పరచి, వారమునకు రెండుసార్లు శశిలేఖ అను తెనుగు వార్తాపత్రికను ముద్రించుటతోడ, ఆర్యనీతిమతగ్రంథమాల(**The Aryan Wisdom Series**) అను పేరుతో వాల్మీకిరత్నములు, భారతరత్నములు, వాల్మీకిరామాయణమునకు ఆంధ్రవ్యాఖ్యానము, భగవద్గీత, రహస్యత్రయము, ఆళ్వారుల ఆచార్యుల చరిత్రము, ముకుందమాల యిత్యాది గ్రంథములు ముద్రింపబడినవి కొన్ని సం||ల నాడు అష్టాదశరహస్యములలో మొదటిది అగు (ముముక్షుప్పడి—రహస్యత్రయము) అను గ్రంథము వ్యాఖ్యానముతోడ ఆంధ్రములో ముద్రింపబడెను. తదితర రహస్యములుసహా యిటులనే ఆంధ్రములో యేర్పడుట ద్రావిడభాషా పరిచయము లేనివారికి అనుకూలముగ నుండునని తలచి యీగ్రంథము వ్రాయబడినది. అనగా, ఈ 18 రహస్యములలో యిదివరకు ముద్రింపబడిన ముముక్షుప్పడి, యీ 10 చేరి, 11 రహస్యములు ఆంధ్రములో నేర్పడినవి. యాదృచ్ఛికపడి, శ్రియఃపతిపడి, పరందపడి, తనిప్రణవము, తనిద్వయము, తనిచరమము, అను వానిలో తెలుపబడిన అంశములే ముముక్షుప్పడిలో సంగ్రహముగను విరివిగను తెలుపబడినందున వీని ఆంధ్రములో వ్రాయుట అనవసరమని తోచినది. అనగా ఈ 18 రహస్యములలో 17 ఆంధ్రములో పరివర్తన చేయబడినటులైనది. ఇక శేషించియుండు శ్రీవచనభూషణము అతిత్వరలోనే, ద్రవ్యసహాయము లభించినవేగమే ఆంధ్రములో వ్రాసి ముద్రించుటకు యత్నించెదను.

శశిలేఖా కార్యస్థానము.
చెన్నపురి.
1—2—1924.

ఇట్లు బుధజనవిధేయుడు,
గట్టుపల్లి - శేషాచార్యులు.

THE ARYAN WISDOM SERIES.

ఆర్య నీతిమత బోధ గ్రంథములు.

శ్రీ వాల్మీకిరామాయణము ఆరుకాండలు యెడమవైపు పుటలలో శ్లోకములు, కుడివైపు పుటలలో ఆంధ్రతాత్పర్యముగ ముద్రింపబడినవి. కనుక, పారాయణమునకు, లేదా, కథను చదువుటకు అనుకూలముగ నుండును.

1. బాలకాండ	1	8	0	5. సుందరకాండ		2	0	0
2. అయోధ్యాకాండ	2	8	0	6. యుద్ధకాండ 1వ, వాల్యూం		2	0	0
3. అరణ్యకాండ	1	8	0					
4 కిష్కింధకాండ	1	8	0	7. ,, 2వ, వాల్యూం		2	0	0

సుందరకాండ వచనము	0	10	0
వాల్మీకిరత్నములు	1	4	0
మహాభారతము సభాపర్వము	2	0	0
,, విరాటపర్వము	2	0	0
ఆంధ్రమహాభారతరత్నములు	0	10	0

బాలురకు అనుకూలముగ నుండుటకై పై గ్రంథమును 3 భాగములుగ ముద్రించితిమి.

1—వ, భాగము	0	4	0
2—వ, భాగము	0	4	0
3—వ, భాగము	0	4	0
ముముక్షుప్పడి లేక, రహస్యత్రియము	1	4	0
రామకృష్ణ పరమహంస జీవితము	0	10	0
అష్టాదశరహస్యములలో పదిరహస్యములు	0	10	0
పతివ్రతా మాహాత్మ్యము	0	6	0
ఆత్మమెఱుక	0	2	0
భగవద్గీత.— (రామానుజభాష్య సహితముగల గ్రంథము) ధర	1	0	0

ఈ ధరలలో వి. పి. రిజిస్టర్డు కర్చులు చేరలేదు.

గట్టుపల్లి • శేషాచార్యులు,

శశిలేఖా ఆఫీసు, నెం. 2, తంబునాయకన్ వీధి, జార్జిటవున్, మద్రాసు.

శ్రీ

శ్రీమతే రామానుజాయ నమః.

పిళ్లైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్త్వత్రయమ్—చిత్ ప్రకరణమ్.

శ్లో॥ లోకాచార్యాయ గురవే, కృష్ణపాదస్యసూనవే।
సంసారభోగిసందష్ట, జీవజీవాతవే నమః॥

ముముక్షువైన చేతనునికి మోక్షము లభించవలసినపుడు తత్త్వత్రయజ్ఞానము కలుగవలయును. తత్త్వత్రయమనగా (౧) చిత్తు, (౨) అచిత్తు, (౩) ఈశ్వరుడు అనుట. చిత్ అనగా ఆత్మ. ఆత్మస్వరూపము దేహేంద్రియ మనః ప్రాణ బుద్ధికంటె విలక్షణమై, అజడమై, ఆనందరూపమై, నిత్యమై, అణువై, అవ్యక్తమై, అచింత్యమై, నిరవయవమై, నిర్వికారమై, జ్ఞానాశ్రయమై, ఈశ్వరునికి నియామ్యమై ధార్యమై శేషమైయుండును. ఆత్మస్వరూపము దేహాదివిలక్షణమైనది యెటుల అనగా దేహాదులు నాయొక్క దేహాదులు అని అతని కంటె వేరుపడి తోచుటచేతను, ఇదం అని తోచుటచేతను, ఆత్మ నేను అని తోచుటచేతను, యివి ఒకప్పుడు తోచి ఒకప్పుడు తోచకుండుటను, ఆత్మ యెప్పుడును తోచుటచేతను, యివి అనేకప్రకారముగ నుండుటచేతను, ఆత్మ ఒకటైనందునను, ఆత్మ వీనికంటె విలక్షణమని గ్రహించవలయును ఈయుక్తులకు దోషము ఉండినను శాస్త్రబలముచేత ఆత్మ దేహాదులకంటె విలక్షణుడుగ ఉండవలయును.

౧. అజడము అనగా—ధర్మభూత జ్ఞానములేక తానే ప్రకాశించుట.

౨. ఆనందరూపము అనగా— సుఖరూపమైయుండుట. నిద్రనుండి లేచినవాడు సుఖముగ నిద్రించితిని అనుటచేత సుఖరూపమనుట.

౩. నిత్యము అనగా—సర్వకాలములలోను ఉండుట. ఎప్పుడును ఉండినటులైతే జననమరణములు కలుగుట యెటులనగా, జన్మమనగా దేహసంబంధము, మరణమనగా దేహవియోగము.

౪. అణువు అనుట యెటు లనగా—హృదయ ప్రదేశములో ఉండి ఉత్క్రమించి పోవును వచ్చును అని శాస్త్రము చెప్పుటచేత ఆత్మ అణువు అనుట. అణువై

హృదయములో మాత్రము నిలిచి ఉండినట్లైతే శరీరమంతట సరిసమానముగ సుఖదుఃఖములు అనుభవించుట యెట్లు అనగా, మణి ద్యుమణి దీపాదులు ఒకచోట నుండగా వానికాంతి చుట్టుప్రక్కలలో నంతయు సమముగ వ్యాపించునట్లు జ్ఞానము దేహములో అంతట సమముగ వ్యాపించుటచేత సుఖదుఃఖములను అనుభవించుటకు ఆక్షేపణలేదు. ఒకడు ఏకకాలములో అనేక దేహములలో ప్రవేశించుట జ్ఞానవ్యాప్తి చేతనేను.

౫. అవ్యక్తమగుట అనగా—ఘటపటాదులను గ్రహించు చక్షురాదులచేత తోచక ఉండుట.

౬. అచింత్యమగుట అనగా—అచిత్తుతో సజాతీయమని తలంచుటకు సరిపడక ఉండుట.

౭. నిరవయవమగుట అనగా—అవయవసముదాయము లేక ఉండుట.

౮. నిర్వికారమగుట అనగా—అచిత్తువలె మార్పులేక ఒకేరీతిగ నుండుట. ఇట్లుండుటచేత శస్త్రము ఛేదించుట, అగ్ని దహించుట, జలము తడుపుట, వాతము ఆతపము శోషింపచేయుటకు యోగ్యములు కావు. అర్హాతులు ఆత్మను దేహపరిమాణము అని చెప్పుచున్నారు. అది శ్రుతివిరుద్ధము. అనేక దేహములలో ప్రవేశించుచుండు యోగుల స్వరూపమునకు శైథిల్యము వచ్చును.

౯. జ్ఞానాశ్రయమగుట అనగా—జ్ఞానమునకు స్థానమై ఉండుట. ఆత్మ జ్ఞానమునకు ఆశ్రయముగ నుండక, జ్ఞానమాత్రముగ ఉండినట్లైతే, నేను జ్ఞానము అని చెప్పవలసియుండును. నేను గ్రహించితిని అని చెప్పుటకు అవకాశము ఉండదు. జ్ఞాత అనినపుడే కర్త భోక్త, అనుట చెప్పియైనది. కర్తృత్వభోక్తృత్వములు జ్ఞానావస్థా విశేషములగుటచేత కొందరు గుణములకే కర్తృత్వము కలదు, ఆత్మకు లేదు అని చెప్పెదరు. అప్పుడు ఆత్మకు శాస్త్రవశ్యత భోక్తృత్వము లేకపోవును. సాంసారిక ప్రవృత్తిలో కర్తృత్వము స్వరూపప్రయుక్తము కాదు. గుణసంసర్గకృతము. కర్తృత్వము ఈశ్వరాధీనము. జ్ఞానాశ్రయమైతే శాస్త్రములో ఆత్మను జ్ఞానమనిచెప్పుట యెట్లు అనగా, జ్ఞానములేకయే తన్ను తెలిసికొనుటచేతను, జ్ఞానము సారభూతగుణమై నిరూపకధర్మమగుటచేతను జ్ఞానము అని చెప్పబడినది.

౧౦. నియామ్యము అగుట అనగా—ఈశ్వర బుద్ధిఅధీనమై సకల కార్యములు జరుగవలసి యుండుట.

౧౧. ధార్యము అగుట అనగా—ఈశ్వరునియొక్క స్వరూపసంకల్పములను విడిచినపుడు తనయొక్క సత్త లేక ఉండుట.

౧౨. శేషమగుట అనగా—చందన కుసుమ తాంబూలాదులవలె యీశ్వరునికి యిష్టవినియోగార్హముగ నుండుట. ఇదే, గృహ క్షేత్ర పుత్రకళత్రాదులవలె పృథక్ సిద్ధాదులను యోగ్యమగునటుల ఉండక, శరీరమువలె సర్వేశ్వరునికి యోగ్యముగ ఉండుట.

ఆత్మస్వరూపము బద్ధ ముక్త నిత్య రూపములుగ మూడుప్రకారములుగ ఉండును. బద్ధులు అనగా సంసారులు. ముక్తులనగా సంసారసంబంధము తొలగినవారు. నిత్యులనగా ఒక కాలములోను సంసారములో సంబంధపడక ఉండు అనంత గరుడ విష్వక్సేనాదులు. అగ్నితో సంబంధము గల స్థాలీసంబంధముచేత జలమునకు ఉష్ణము కలిగినటుల ఆత్మకు అచిత్ సంబంధముచేత అవిద్యాకర్మ వాసనారుచులు యేర్పడు చున్నవి. అచిత్ సంసర్గము తొలగినపుడే అవిద్యాదులు తొలగునని చెప్పుదురు. ఈ మూడును ఒక్కొకటె అనంతముగ నుండును.

కొందరు ఆత్మభేదము లేదు ఏకాత్మయే ఉన్నది అందురు. ఆపక్షములో, ఒకడు సుఖిగ నుండునపుడు యింకొకడు దుఃఖిగ నుండకూడదు. అది దేహభేదముచేత అనినటులైతే, అనేక శరీరములు ధరించిన సౌభరిఋషి శరీరములోను సుఖదుఃఖభేదము కలిగి ఉండవలయును. ఒకడు అనేక జన్మములు ఎత్తుట, ఒకడు ముక్తుడగుట, ఒకడు శిష్యుడగుట, ఒకడు ఆచార్యుడగుట సంభవించదు. ఉపదేశవృష్టి కూడ గూడదు. ఆత్మభేదము చెప్పునట్టి శ్రుతితోను విరోధించును. శ్రుతి ఔపాధిక భేదమును చెప్పుచున్న దనకూడదు. మోక్షదశలోను భేదము అగుపడుటచేత. అపుడు దేవమనుష్యాది భేదమును, కామక్రోధాది భేదమును, పోయి ఆత్మలయొక్క స్వరూపము అత్యంతము సమముగను, ఒక ప్రకారముచేతను భేదము చెప్పుటకు యోగ్యము కానటుల ఉండినను, పరిమాణము తూనిక ఆకారము సమముగనుండు స్వర్ణఘటములు రత్నములు వడ్లు మొదలైనవానికి భేదము ఉండునటుల స్వరూపభేదము సిద్ధము. అందుచేత ఆత్మభేదమును అంగీకరించవలయును.

ఇక, యీ ఆత్మలకు లక్షణము శేషత్వముతో గూడిన జ్ఞాతృత్వము. ఈ చేతనుల జ్ఞానము స్వరూపమువలె నిత్య ద్రవ్యమై అజడమై ఆనందరూపమై ఉండును. అయితే, జ్ఞానమునకును స్వరూపమునకును వ్యత్యాసమేమనగా స్వరూపము ధర్మియై సంకోచ వికాసములకు తగనిదియై తన్నుతప్ప యింకొకదాని ప్రకాశింపచేయక తన్నే ప్రకాశింపచేయుటకు తగినదియై అణువుగ నుండును. జ్ఞానము ధర్మమై సంకోచవికాసములకు

యోగ్యమై తన్నుతప్ప తదితరపదార్థములను ప్రకాశింపచేయుటకు యోగ్యముకలదై, తనకు తాను ప్రకాశించక ఆత్మప్రకాశించుటకు యోగ్యమై విభువుగ ఉండును. దానిలో కొందరిజ్ఞానము యెప్పుడును విభువుగ (వ్యాపించి) ఉండును. కొందరిజ్ఞానము యెప్పుడును అవిభువుగ ఉండును. మరికొందరి జ్ఞానము ఒకపుడు విభువుగను, ఒకపుడు అవిభువుగను ఉండును. జ్ఞానము నిత్యమైనచో నాకు జ్ఞానము పుట్టినది నశించినది అనిచెప్పుట యెటులనగా ఇంద్రియములద్వారా ప్రసరించి విషయములను గ్రహించుట, తిరిగివచ్చుట అగుటచేత, అటుల చెప్పుటలో కొరతలేదు. ఈజ్ఞానము యేకరూపముగ ఉండినను నానాప్రకారములుగ తోచుట ప్రసరణభేదముచేత. జ్ఞానము ద్రవ్యమగుట యెటులనగా, క్రియాగుణములకు ఆశ్రయమై అజడమై ఉండుటచేత ద్రవ్యముగ ఉండవలయును. అజడమైతే సుషుప్తి మూర్ఛాదులలో తోచవలదా అనగా ప్రసరణము లేనందున తోచుటలేదు.

౧౩. ఆనందరూపమగుట అనగా, జ్ఞానము ప్రకాశించునపుడు అనుకూలమై ఉండుట విషశస్త్రాదులను చూపినపుడు ప్రతికూలముగ ఉండుటకు కారణము దేహాత్మభ్రమాదులు. ఈశ్వరాత్మకమగుటచేత సకల పదార్థములకు ఆనుకూల్యమే స్వభావము. ప్రతికూలము మధ్యలోవచ్చినది. మరియు, అనుకూల్యము స్వాభావికమైతే ఒకనికి ఒకకాలములో ఒక స్థానములో అనుకూలమైన చందనకుసుమాదులు దేశాంతరే, కాలాంతరే వీనికి ఆదేశములో ఆకాలములో ప్రతికూలముగ ఉండకూడదు.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్వత్రయము—చిత్ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

తత్వత్రయమ్—అచిత్ ప్రకరణమ్.

అచిత్తు జ్ఞానశూన్యమై వికారాస్పదమై ఉండును. ఇది శుద్ధసత్వము మిశ్రసత్వము సత్వశూన్యము అని త్రివిధము. దీనిలో (౧) శుద్ధసత్వమనగా, రజస్తమస్సులు చేరక కేవలసత్వమై నిత్యమై జ్ఞానానందజనకమై కర్మముచేతకాక, కేవలభగవదిచ్ఛచేత విమాన గోపురమంటప ప్రాసాదాదిరూపేణ పరిణమించుటకు యోగ్యమై, నిరవధికతేజోరూపమై, నిత్యముక్తులచేతను ఈశ్వరునిచేతను పరిచ్ఛేదించుటకు అశక్యమై, అత్యద్భుతమై ఉండుట ఒకటి. దీనిని కొందరు జడమని చెప్పుదురు. కొందరు అజడ

మనెదరు. అజడమైనపుడు నిత్యులకు ముక్తులకు ఈశ్వరునికి జ్ఞానములేకయే ప్రకాశించును. సంసారులకు ప్రకాశించదు. ఆత్మకంటెను జ్ఞానముకంటెను భిన్నమగుట యెట్లనగా నేనుఅని తోచనందునను, శరీరములై పరిణమించుటచేతను, విషయములు లేకయు స్వయముగనే తోచుటచేతను, శబ్దస్పర్శాదులు కలిగియుండుటచేతను, భిన్నముగ ఉండవలయును.

(౨) మిశ్రసత్వమనగా సత్వరజస్తమస్సులు మూటితోడ కూడి బద్ధచేతనుల యొక్క జ్ఞానానందములకు తిరోధాయక(తెర)మై, విపరీతజ్ఞానజనకమై, నిత్యమై, ఈశ్వరునికి క్రీడాపరికరమై ప్రదేశభేదముచేతను, కాలభేదముచేతను సదృశముగను విసదృశముగను ఉండు వికారములను కలిగించుటకు యోగ్యమై, ప్రకృతి అవిద్య మాయ అని పేర్లుకలిగి ఉండు అచిద్విశేషము. ప్రకృతి అనుట వికారములను కలిగించుట వలన. అవిద్యఅనుట జ్ఞానవిరోధి అగుటచేత. మాయ అనుట విచిత్రసృష్టిని చేయుట చేత. ఈప్రకృతి ౨౪ తత్వములుగ నుండును. అనగా శబ్దస్పర్శరూపరసగంధములు, జ్ఞానేంద్రియములు అయిదు (అనగా శ్రోత్ర త్వక్ చక్షు జిహ్వా ఘ్రాణములు), కర్మేంద్రియములు అయిదు (అనగా వాక్పాణిపాదపాయూపస్థలు), మనసు, మూలప్రకృతి, మహత్తు, అహంకారము, పంచభూతములు (అనగా పృథివి అప్పు తేజస్సు వాయు ఆకాశములు). వీనిలో మొదటి తత్వము ప్రకృతి. ఇది అవిభక్త తమస్సుఅని, విభక్త తమస్సు అని, కొన్నిఅవస్థలు గలదై ఉండును. ఈప్రకృతిలోనుండి గుణవైషమ్యము చేత మహదాది వికారములు కలుగును. గుణములు అనగా సత్వ రజ స్తమస్సులు. ఈ గుణములు ప్రకృతికి స్వరూపానుబంధములు గల స్వభావములై ప్రకృతి అవస్థలో అనుద్భూతములై, వికారదశలో ఉద్భూతములై ఉండును.

సత్వము జ్ఞానసుఖములను ఉభయసంగమును గలిగించును. రజస్సు రాగతృష్ణా సంగములను కర్మసంగమును కలిగించును. తమస్సు విపరీతజ్ఞానమును అనవధానమును ఆలస్యమును నిద్రనుకలిగించును. ఇవి సమములైనపుడు వికారములు సమములై, అస్పష్టములై ఉండును. విషమములైనపుడు వికారములు విషమములై స్పష్టములైఉండును. విషమవికారములలో ప్రథమవికారము మహత్తత్వము. ఇది సాత్వికము రాజసము తామసము అని మూడు విధములై అధ్యవసాయ జనకమై ఉండును. దీనిలోనుండి వైకారికము, తైజసం, భూతాది అను త్రివిధమైన అహంకారము పుట్టును. అహంకారము అభిమానహేతువై ఉండును. దీనిలో వైకారికములోనుండి శ్రోత్ర త్వక్ చక్షు జిహ్వా ఘ్రాణములు అను జ్ఞానేంద్రియములు అయిదు, వాక్పాణి పాద పాయూపస్థలను కర్మేంద్రియములు అయిదు, మనసును అగు పదునొక్క ఇంద్రియములు పుట్టును.

భూతాదులనుండి శబ్దతన్మాత్ర పుట్టును. దీనిలోనుండి ఆకాశము స్పర్శతన్మాత్ర పుట్టును. వీనిలోనుండి వాయువు రూపతన్మాత్ర పుట్టును. వాయువులోనుండి తేజస్సు రసతన్మాత్రపుట్టును. తేజస్సునుండి అప్పు గంధతన్మాత్రపుట్టును. అప్పులోనుండిపృథివి పుట్టును. స్పర్శతన్మాత్ర మొదలగు నాలుగు తన్మాత్రలును, ఆకాశము మొదలగు నాలుగు భూతములకును కార్యమై వాయువు మొదలగు నాలుగు భూతములకును కారణమై, ఉండును అని చెప్పుదురు. తన్మాత్రలు అనగా భూతములయొక్క సూక్ష్మావస్థలు. తైజసము భూతాది అను రెండు అహంకారములు స్వకార్యములను కలిగించునపుడు రాజసఅహంకారము సహకారిగ ఉండును. సాత్వికాహంకారము శబ్దతన్మాత్రాది పంచకమును క్రమముగా సహకారిగ చేసికొని, వాగాది కర్మేంద్రియములు అయిదింటిని సృష్టించును. ఇట్టి సహాయములేక స్వయముగనే మనసును సృష్టించునని కొందరనెదరు. కొందరు ఇంద్రియములలో కొన్నిటిని భూతకార్యములని చెప్పెదరు. అదిశాస్త్రవిరుద్ధము. భూతములు ఆప్యాయములు (సహకారులు) మాత్రమేను. ఇవి చేరకపోయినచో కార్యకరణముకాదు. కనుక మట్టిని ఇసుకను జలమును జేర్చి ఒక పదార్థముగ చేసి గోడను పెట్టువారివలె ఈశ్వరుడు వీని నన్నిటిని తనలో చేర్చుకొని ఒక అండముగ జేసి దానికిలోపల చతుర్ముఖుని సృష్టించి అనుగ్రహించును. అండమును అండకారణములను స్వయముగనే కలిగించును. అండములలోపల నుండు వస్తువులను చేతనులకు అంతర్యామియై నిలిచి కలిగించును. అండములు అనేకములై పదునాలుగు లోకములతోకూడి ఒకటికంటె ఒకటి పదియింతలు హెచ్చుగనుండి యేడు ఆవరణములతో చుట్టబడి ఈశ్వరునికి క్రీడాకందుకస్థానీయములై నీటిబుగ్గవలె యేకకాలములో సృష్టములై ఉండును. భూతములలో ఆకాశము అవకాశహేతువు. వాయువు వహనాదిహేతువు. తేజస్సు పచనాదిహేతువు. జలము సేచన పిండీకరణాది హేతువు. పృథివి ధారణాది హేతువని చెప్పెదరు. శ్రోత్రాది జ్ఞానేంద్రియములు అయిదింటికిని క్రమముగ శబ్దస్పర్శ రూప రస గంధములగు అయిదింటిని గ్రహించుట వ్యాపారము. వాగాది కర్మేంద్రియములు అయిదింటికిని ఉక్తి, శిల్ప, గతి, విసర్గములు వ్యాపారము. మనస్సు వీనికన్నిటికిని కారణము. ఆకాశాదిభూతములకు శబ్దాదులు గుణములుగ ఉండును. గుణవినియమము పంచీకరణముచేత. ఆకాశము నల్లగ తోచుట దానిచేతనే. ముందు చెప్పబడిన తన్మాత్రలతో కూడుకొని ఉత్తరోత్తర తన్మాత్రలు స్వవిశేషములనుపుట్టించుటచేత గుణాధికము కలిగినదనియు చెప్పుదురు. సత్వశూన్యమనగా కాలము. ఇది ప్రకృతి ప్రాకృతములయొక్క పరిణామములకు హేతువై కలాకాష్ఠాదిరూపముగ పరిణమించతగినదై నిత్యమై ఈశ్వరునికి క్రీడాపరికరమై శరీరభూతమై ఉండును. ఇది కాక రెండు అచిత్తులును ఈశ్వరునికిని ఆత్మకును భోగ్యభోగోపకరణ భోగస్థానములుగ ఉండును. భోగ్యములు అనగా విషయములు. భోగోపకరణములనగా చక్షురాది

కరణములు. భోగస్థానములగా చతుర్దశభువనములు సమస్త దేహములు. వీనిలో మొదటి అచిత్తు (శుద్ధసత్త్వము)కు క్రింద ఎల్లకలదై చుట్టును పైన యెల్లలేక ఉండును. రెండవ అచిత్తు (మిశ్రసత్త్వము)కు క్రిందచుట్టు ఎల్లలేక పైన యెల్లకలదిగ ఉండును. మూడవ అచిత్తు అగు కాలము సర్వప్రదేశములలోను ఉండును. కాలము పరమపదములో నిత్యము, ఇచ్చట అనిత్యము అనిచెప్పుదురు. కొందరు కాలమే లేదనెదరు. ప్రత్యక్షముచేతను ఆగమముచేతను సిద్ధించుటచేత అటుల చెప్పుట తగదు. కొందరు దిక్కు— అని ప్రత్యేకముగ ఒక పదార్థము కలదనెదరు. అనేకకారణములచేతను ఆకాశాదులలో అంతర్భూతమగుటచేతను అదియుచేరదు. కొందరు ఆవరణాభావమే ఆకాశమనెదరు. భావరూపేణ తోచుటచేత అదియు యుక్తముకాదు. మరికొందరు దీనిని నిత్యము నిరవయవము విభు అప్రత్యక్షము అనెదరు. భూతాదులలో పుట్టినందునను, అహంకారాదులలో లేనందునను, నేత్రమునకు విషయమగుటచేతను, యీనాలుగును చేరవు. త్వగింద్రియముచేత వాయువు అప్రత్యక్షమని చెప్పుట తగదు. తేజస్సు భౌమాది భేదముచేత బహువిధము. దానిలో ఆదిత్యాది తేజస్సు స్థిరము. దీపాది తేజస్సు అస్థిరము. తేజస్సుకు రంగు ఎరుపు, స్పర్శము ఔష్ణ్యము. జలమునకు రంగు తెలుపు, స్పర్శము శైత్యము, రసము మాధుర్యము. భూమికి రంగు రసము బహువిధము స్పర్శము దీనికిని వాయువుకును అనుష్ణాశీతము ఇటుల అచిత్తు మూడుప్రకారములుగ ఉండును.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్త్వత్రియము—అచిత్ ప్రకరణము ముగిసినది.

తత్త్వత్రియమ్—ఈశ్వరప్రకరణమ్.

ఈశ్వరుడు అఖిల హేయప్రత్యనీకానంత జ్ఞానానందైకస్వరూపుడై, జ్ఞానశక్త్యాది కల్యాణగుణగణభూషితుడై, సకల జగత్సర్గ స్థితి సంహారకర్తయై, 'ఆర్తో, జిజ్ఞాసు, రర్థార్థీ, జ్ఞాని' అను చతుర్విధ పురుషులకుఆశ్రయణీయుడై, ధర్మార్థకామమోక్షాఖ్య చతుర్విధ ఫలప్రదుడై, విలక్షణవిగ్రహయుక్తుడై, లక్ష్మీ భూమి నీళా నాయకుడై, యుండును.

౧. అఖిలహేయప్రత్యనీకుడు అగుట అనగా—తమస్సునకు తేజస్సువలెను, సర్పమునకు గరుడునివలెను, వికారాదిదోషములకు ప్రతిభటముగ ఉండును.

౨. అనంతుడగుట అనగా—నిత్యుడై, చేతనాచేతనములకు వ్యాపకుడై, అంతర్యామిగ ఉండుట. అంతర్యామి అయితే దోషములు అంటవో అనిన, శరీరగతములైన బాల్యాదులు జీవాత్మకు అంటనటుల త్రివిధచేతనాచేతన దోషములు ఈశ్వరునికి అంటవు.

3. జ్ఞానానందైకస్వరూపుడగుట అనగా — అనంతరూపజ్ఞానుడుగ ఉండుట. అనగా, అన్నియు అనుకూలమై ప్రకాశముగ ఉండుట. వీనియొక్క — జ్ఞానశక్త్యాది కల్యాణ గుణములు నిత్యములై నిస్సీమములై నిస్సంఖ్యములై నిరుపాధికములై నిర్దోషములై సమానాధికరహితములై ఉండును.

వీనిలో వాత్సల్యాది గుణములకు విషయము అనుకూలురు. శౌర్యాది గుణములకు విషయము ప్రతికూలురు. వీనికి కారణమైన జ్ఞానశక్త్యాదులకు అందరును విషయము. జ్ఞానము అజ్ఞులకు, శక్తి అశక్తులకు, క్షమ సాపరాధులకు, కృప దుఃఖితులకు, వాత్సల్యము సదోషులకు, శీలము మందులకు, ఆర్జవము కుటిలులకు, సౌహార్దము దుష్టహృదయులకు, మార్దవము విశ్లేషభీరులకు, సౌలభ్యము చూచుటకు ఆశపడినవారికి, ఇటుల యెల్లవిషయములలోను గ్రహించవలయును. ఇటుల ఈశ్వరుడు కల్యాణగుణములతో గూడియుండుటచేత ఇతరుల కష్టమును జూచినపుడు, అయ్యో, అని మనసు కరిగి వారికి యెప్పుడును సముముగ క్షేమమును ఆలోచించి, తనకే ఉండుట, తనకు యితరులకును సమానముగ ఉండుటకాక, చంద్రిక మందమారుతముచందనము జలమువలె ఇతరులకే అయి, తన్ను ఆశ్రయించినవారి విషయములో జన్మజ్ఞానవృత్తములచేత కలిగిన నికర్షమును జూడక, తాము నః ఇతరులును రక్షకములేనపుడు తాను రక్షకుడై సాందీపునిపుత్రుని, వైదికబ్రాహ్మణుని పుత్రుని తీసికొనివచ్చి యిచ్చినటుల, అమానుషమైనకార్యములుచేసియు వారిఅపేక్షితములను పూర్తిచేసి వారికి ధృవపదమువలె ముందులేనట్టివాని కలిగించియు, తమతమ ద్రవ్యములను తమరే వినియోగించుకొనినటుల ఉండుటకు తనను తన సొత్తును యిచ్చి, వారికార్యము పూర్తియైనపుడు తాను కృతకృత్యుడై, తానుచేసిన క్షేమమును ఒకదానితలంచక వారుచేసిన సుకృతలవమునే తలంచి, అనాదికాలము వాసితములైన రసములను మరచునటులచేసి, అన్నిదశలలోను ప్రీతిపాత్రుడై, భార్యాపుత్రులదోషములను చూచి చూడకఉండు పురుషునివలె, వారి దోషములను మనసులో తలంచక, ఆదోషములను పెరియపిరాట్టియారు తెలిపినను, ఆమెతో అడ్డము చెప్పి, స్థిరచిత్తుడై, నిలిచి రక్షించి, కామినియొక్క దోషములకు సంతోషించు కాముకునివలె, వారి దోషములను భోగ్యములుగ స్వీకరించి వారివిషయములో కరణత్రయముచేత ఋజుస్వభావము కలవాడై, వారిని విడిచినపుడు వారికి కలుగు వ్యసనమును గోష్పదము అనునటుల తాను బాధ్యపడి వారికి యోగ్యముగ తనను సర్వసులభుడుగ చేసికొని, వారిచేత కట్టుట కొట్టుట యిత్యాదులను సైచికొనునట్టి సులభుడై, అపుడు యీనిన దూడను రక్షించుటకై, ముందటి దూడను కసవు వేయుటకు వచ్చినవారిని కొమ్ములతోను, గిట్టలతోను త్రోసిపుచ్చునట్టి గోవువలె, పెరియపిరాట్టియారును, నిత్యసూరులను విడిచి భక్తులను స్నేహించుచుండును.

ఇతడే సకలజగత్తుకు కారణభూతుడు. కొందరు పరమాణువులు కారణమనెదరు. పరమాణువులలో ప్రాణము లేనందునను శ్రుతివిరోధముచేతను అది సంభవించదు. కపిలమతస్థులు ప్రధానము (మూలప్రకృతి) కారణమనెదరు. ఇది అచేతనమగుటచేతను, ఈశ్వరుడు అధిష్ఠించని కాలములో పరిణమించుటకు శక్తిలేనందునను సృష్టిసంహారవ్యవస్థలు చేరనందునను అదియు యుక్తముకాదు. చేతనుడు కారణము కానేరడు. కర్మపరతంత్రుడై దుఃఖిగను ఉండుటచేత. కనుక, ఈశ్వరుడే జగత్తుకు కారణము. వీడు కారణము అగుట అవిద్యాకర్మపరనియోగాదులుకాక స్వేచ్ఛచేత స్వసంకల్పముచేయుటచేత. ఇదే క్లేశములేక ఉండును. దీనికి ప్రయోజనము కేవల లీల. అయితే, సంహారములోలీలకు కొదువరాదా అనగా సంహారము లీలయగుటచేతకొదువరాదు. వీడు స్వయముగనే జగత్తుగ పరిణమించుటచేత ఉపాదానముగను ఉండును. అయితే, నిర్వికారుడని చెప్పుట యెట్లనగా, స్వరూపమునకు వికారములేనందున. అయితే, పరిణామముకలుగు ప్రకారము యెట్లనగా విశిష్ట విశేషణ సద్వారకముగ కుమ్మరపురుగుకు కలిగియుండు స్వభావము సర్వశక్తిగలవానికి ఉండక పోదుకదా. ఈశ్వరుడు సృష్టించుట అనగా అచిత్తును పరిణమించునట్లు చేయుటయు, చేతనులకు శరీరేంద్రియములను యిచ్చి జ్ఞానవికాసము గలిగించుటయు. స్థితి అనగా సృష్టమైన వస్తువులలో, సస్యాదులు జలములో నిలుచునట్లు, అనుకూలముగ ప్రవేశించి నిలిచి సర్వవిధముల రక్షకముచేయుట. సంహరించుట అనగా, అవినీతుడైన పుత్రుని తండ్రి సంకెళ్ళువేసి యుంచునట్లు, విషయాంతరములలో ప్రవణములైన కరణములను విరిచివేసి ఉంచుట. ఈమూడును ఒక్కొకటె నాలుగుప్రకారములుగ ఉండును. సృష్టిలో బ్రహ్మకును ప్రజాపతులకును కాలమునకును సకలజంతువులకును అంతర్యామిగ ఉండి రజోగుణముతోకూడి సృష్టించును. స్థితిలో విష్ణ్వాది రూపములుగ అవతరించి మన్వాదిముఖేన శాస్త్రములను ప్రవర్తింపచేసి మంచిమార్గమును జూపి, కాలమునకును సకలభూతములకును అంతర్యామియై సత్వగుణముతోగూడి స్థితిని జరిగించును. సంహారములో రుద్రునికిని అగ్నికిని అంతకాదులకును కాలమునకును సకలభూతములకును అంతర్యామియై తమోగుణముతోగూడి సంహరించును. కొందరిని సుఖులుగను, కొందరిని దుఃఖులుగను సృష్టించినచో ఈశ్వరునికి వైషమ్యము దయాహీనత్వము రాదో అనగా, వారివారి కర్మానుసారముగ చేయుటచేత, మన్నుతినిన బిడ్డను నాలుకలో వాతవేసి భయపరచు తల్లివలె, హితపరుడై చేయుటచేత, యీరెండుదోషములురావు. ఇతడు సవిగ్రహుడై సృష్ట్యాదులు జరుపును. విగ్రహము స్వరూపగుణములకంటె, అత్యంత అభిమతమై, స్వానురూపమై, నిత్యమై, యేకరూపమై, శుద్ధసత్వాత్మకమై, చేతనదేహమువలె జ్ఞానమయమైన స్వరూపమును మూర్చుకొనక, మాణిక్యచిప్పలో బంగారమును ఉంచినట్లు ఉండగా, స్వర్ణరూపమైన దివ్య ఆత్మస్వరూపమునకు ప్రకాశకమై,నిరవధిక తేజోరూపమై,సౌకుమార్యాది కల్యాణ

ణగుణగణనిధియై, యోగిధ్యేయమై, సకలజనమోహనమై, సమస్తభోగవైరాగ్యజనకమై, నిత్యముక్తానుభావ్యమై, పరమళించుచుండు తటాకమువలె, సకలతాపహరమై, అనంతావతారకందమై, సర్వరక్షకమై, సర్వ ఆశ్రయమై, అస్త్రభూషణభూషితమై ఉండును.

ఈశ్వరరూపము ౧పరత్వము, ౨ వ్యూహము, ౩ విభవము, ౪అంతర్యామిత్వము, ౫ అర్చావతారము, అని అయిదు ప్రకారములతో కూడి ఉండును.

౧. పరత్వమనగా—అకాలకాల్యమైన (అనాదిగ ఉండుట) సుఖమునకు పరిమితిలేనిదిగను, సమానరహితముగను ఉండు దేశములో నిత్యముక్తులకు భోగ్యుడై వేంచేసియుండు స్థితి.

౨. వ్యూహమనగా—సృష్టిస్థితిసంహారార్థముగను, సంసారిసంరక్షణార్థముగను ఉపాసక అనుగ్రహార్థముగను, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, రూపములతో ఉండు స్థితి. పరత్వములో జ్ఞానాదిగుణములు ఆరును పూర్ణముగ ఉండును. (ఈ ఆరు అనగా, జ్ఞాన, బల, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజస్సు అనుట).

వ్యూహములో రెండు రెండుగుణములు మాత్రము ప్రకాశముగ ఉండును. సంకర్షణుడు జ్ఞానబలములతోగూడి జీవతత్వమును అధిష్ఠించి దాని ప్రకృతిలోనుండి విడదీసి ప్రద్యుమ్న అవస్థను పొంది శాస్త్రప్రవర్తనము జగత్సంహారమును జేయుటకు తగియుందురు. ప్రద్యుమ్నుడు ఐశ్వర్యవీర్యములతోగూడి మనస్తత్వమును అధిష్ఠించి ధర్మోపదేశమును, నలుగురు మనువులు మొదలగు శుద్ధవర్గసృష్టిని, చేయదగినవాడుగ ఉండును అనిరుద్ధుడు శక్తి తేజస్సులతోగూడి రక్షణమునకును, తత్వజ్ఞానప్రదానమునకును కాలసృష్టికిని మిశ్రసృష్టికిని తగినవాడుగ ఉండును.

౩. విభవము—అనంతమై గౌణముఖ్య భేదముచేత భేదించియుండును. మనుష్యత్వము తిర్యక్త్వము స్థావరత్వమువలె గౌణత్వము యిచ్ఛచేత వచ్చినది. స్వరూపముచేత కాదు దానిలో అప్రాకృతవిగ్రహములై అజహత్స్వభావవిభవముగలవై దీపాదుత్పన్న ప్రదీపమువలె ఉండు ముఖ్యప్రాదుర్భావములుఅన్నియు ముముక్షువులకు ఉపాస్యములుగ ఉండును. విధి శివ పావక వ్యాథ జామదగ్న్యార్జున విత్తేశాదులైన గౌణప్రాదుర్భావములన్నియు అహంకారములతో కూడియుండు చేతనులను అధిష్ఠించి నిలుచుటచేత ముముక్షువులకు అనుపాస్యములు. నిత్యోదిత శాంతోదితాది భేదమును, జాగ్రత్ సంజ్ఞాదియైన చాతురాత్మ్యమును, కేశవాది మూర్త్యంతరమును, షట్త్రింశత్ భేదభిన్నమై పద్మనాభాది విభవమును, ఉపేంద్రత్రివిక్రమ దధిభక్త హయగ్రీవ నరనారాయణ హరి కృష్ణ మత్స్య కూర్మ వరాహాద్యవతార విశేషములును, వానియొక్క భుజాయుధవర్ణకృత్యస్థానాది భేదములను దురవధరములై గుహ్యతమములై ఉండుటచేత చెప్పలేదు. అవ

తారములకు హేతువు యిచ్ఛ. ఫలము సాధుపరిత్రాణాదిత్రయము. అనేక ప్రమాణము లలో భృగు శాపాదులచేత అవతరించిరి అనుటచేత అవతారములకు హేతువు కర్మము కాదోఅనగా, దానిలో శాపము వ్యాజము. అవతారము ఐచ్ఛికమని పరిహరింపబడినది.

౪. అంతర్యామిత్వము అనగా— అంతః ప్రవేశించి నియంతాగ ఉండుట. స్వర్గనరకప్రవేశాది సర్వావస్థలలోను సకలచేతనులకు తోడుగ, వారినివిడువక, నిలిచి యుండుటకాక, శుభాశ్రయమైన దివ్యమంగళ విగ్రహముతో కూడుకొని ధ్యేయుడుగ అగుటకును వారిని రక్షించుటకును బంధుభూతుడై హృదయకమలములో వేంచేసియుండు స్థితి.

౫. అర్చావతారమనగా—చేతనులకు అభిమతమైన పదార్థములో, విభవవిశేషమువలెకాక, దేశకాలాధికారినియమములేక సన్నిధిచేసి, అపరాధములను చూచి చూడక ఉండి, అర్చకపరతంత్రుడై, సమస్తవ్యాపారములుగలవాడై, దేవాలయముల లోను, గృహములలోను వేంచేసియుండుస్థితి. ఋజు జనకత్వమును శుభాశ్రయత్వమును అశేషలోకశరణ్యత్వమును అనుభాష్యత్వమును అన్నియుఅర్చావతారములో పరిపూర్ణము. స్వస్వామిభావమును మార్చుకొని అజ్ఞులవలెను, అశక్తులవలెను, అస్వతంత్రులవలెను, ఉండినను అపారకారుణ్య పరవశుడై సర్వాపేక్షితములను నొసగి కృపచేయును.

పిళ్లైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్వత్రయములో ఈశ్వరప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

అర్థపంచకము.

సంసారియైన చేతనునికి తత్వజ్ఞానము కలిగి ఉజ్జీవించుటకు అర్థపంచకజ్ఞానము కలుగవలయును. అర్థపంచకజ్ఞానము అనగా, ౧. స్వస్వరూప, ౨. పరస్వరూప, ౩. పురుషార్థస్వరూప, ౪. ఉపాయస్వరూప, ౫. విరోధిస్వరూపములను యథాప్రకారము గ్రహించుట. వీనిలో ఒక్కొకవిషయమే అయిదు ప్రకారములుగ ఉండును.

౧. స్వస్వరూపము అనగా—ఆత్మస్వరూపము. ఆత్మస్వరూపము నిత్యులు ముక్తులు బద్ధులు కేవలులు ముముక్షువులు అని అయిదు విధములు.

౨. పరస్వరూపము అనగా—పరత్వము, వ్యూహము, విభవము, అంతర్యామిత్వము, అర్చావతారము, అని అయిదు విధములు.

౩. పురుషార్థస్వరూపముఅనగా—పురుషునిచేతఅభిలషింపబడునది. ఆపురుషార్థమే ధర్మము అర్థము కామము ఆత్మానుభవము భగవదనుభవము అని అయిదువిధములు.

౪. ఉపాయస్వరూపముఅనగా—కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తి, ఆచార్యాభిమానము, అని అయిదు విధములు.

౫. విరోధిస్వరూపము అనగా—స్వరూపవిరోధి, పరత్వవిరోధి, పురుషార్థవిరోధి, ఉపాయవిరోధి, ప్రాప్తివిరోధి అని అయిదు విధములు.

౧. నిత్యులు అనగా—ఒకనాడును సంసారసంబంధమైన దోషములేక నిర్దోషులై, భగవదనుభవానుకూలైకభోగులై, శ్రీవైకుంఠనాథునికి పట్టముకట్టుటకు తగినట్టి పురాతనులైన మంత్రులై, ఈశ్వరాజ్ఞచేత సృష్టిస్థితిసంహారములుచేయుటకు శక్తిగలవారై, పరవ్యూహాదిసర్వావస్థలలోను అతని అనుసరించి కైంకర్యము చేయుటకు తగినవారై, దేవాలయములలో వేంచేసియుండు దేవతలగు సేనమొదలియారు మొదలగు-అమరులు.

౨. ముక్తులు అనగా—ప్రకృతిసంబంధముచేత వచ్చిన క్లేశమలములన్నియు భగవత్ ప్రసాదముచేత పోయి భగవత్ స్వరూపరూపగుణవిభవములను అనుభవించి, అనుభవజనితప్రీతి లోపలనిలువక ఉండుటచేత, నోటినిండుగస్తుతించి, పునరావృత్తిలేక, వైకుంఠమను గొప్పమహిమగల స్థానములో, సంతోషించి ఆనందించుచుండు-మునివరులు.

౩ బద్ధులు అనగా—పాంచభౌతికమై అనిత్యమై సుఖదుఃఖానుభవపరికరమై, ఆత్మవిశ్లేషములో దర్శన స్పర్శన యోగ్యములేనట్టి అశుద్ధాస్పదమై, అజ్ఞాన అన్యథాజ్ఞాన విపరీతజ్ఞాన జనకమైన స్వదేహమే ఆత్మఅనియు, శబ్దాది విషయానుభవజనితమైన స్వదేహపోషణమే పురుషార్థమనియు, శబ్దాదివిషయలాభమునకు తగునట్టి వర్ణాశ్రమధర్మములను పోగొట్టుకొనియు, అన్యసేవచేసియు, భూతహింసచేసియు, పరదారపరద్రవ్యాపహారముచేసియు, సంసారవర్ధకులై, భగవద్విముఖులైన-చేతనులు.

౪. కేవలుడు అనగా—ఏకాంతస్థలములో మిక్కిలి క్షుత్ పిపాసలచేత కష్టపడినవాడు. భక్ష్యాభక్ష్యవివేచనచేయక తనదేహమును స్వయముగనే పోషించిప్రసన్నుడుగ అగునటుల, సంసారదావాగ్నిచే తప్తుడైనవాడు, సంసారదుఃఖనివృత్తికి తగునట్టి శాస్త్రజన్యజ్ఞానముచేత ప్రకృతి ఆత్మవివేకముచేసి, ప్రకృతి దుఃఖాశ్రయమై, దేహపదార్థ సముదాయమై ఉండు ఆకారమును, ఆత్మ ప్రకృతికంటె భిన్నుడై, పంచవింశకుడై, స్వయంప్రకాశుడై, స్వతఃసుఖియై, నిత్యుడై, అప్రాకృతుడై ఉండు ఆకారమును అనుసంధించి, పూర్వము తాను అనుభవించినదుఃఖాభారముచేత, యీ అల్పరసములోమునిగి, భక్తిసాధ్యమైన పరమాత్మ వివేకము చేయుటకు శక్తిలేక, అతయేవ,

భగవత్ కల్యాణగుణములైన అమృతప్రవాహము కలిగినవాడుగ అగు గౌరవమును విడిచి, ఆత్మప్రాప్తికి సాధనమైన జ్ఞానయోగములో నిష్ఠుడై, యోగఫలమైన ఆత్మానుభవముమాత్రమునే పురుషార్థముగ అనుభవించి, పిదప సంసారసంబంధము భగవత్ప్రాప్తి పోయి, ఆత్మ ఉండువరకు అశరీరియై తిరుగుచుండువాడు.

౫. మోక్షములో ఇచ్ఛకలిగినవారికి ముముక్షువులు అని పేరు. ముముక్షువులు ప్రపన్నులు ఉపాసకులు అని రెండు విధములుగ ఉందురు.

ఈశ్వరవిషయములో పరత్వమనగా—పరమపదములో అవాకీ అనాదరః అనిన టుల వేంచేసియుండు, పురాతనమై అందముగల జ్యోతిస్స్వరూపమైన పరవాసుదేవుడు.

వ్యూహము అనగా--సృష్టిస్థితి సంహారకర్తలైన సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధులు.

విభవము అనగా—రామకృష్ణాద్యవతారములు.

అంతర్యామిత్వము—రెండువిధములుగ ఉండును. అనగా,(౧)ఆత్మకు లోపల ఉండుట, (౨) లక్ష్మీసహితుడై విలక్షణవిగ్రహుడై, హృదయకమలమునకు లోపల సకలప్రవృత్తి నివృత్తులను సదా అవలోకనము చేసికొనుచు, వేంచేసి ఉండు స్థితి.

అర్చావతారము అనగా—తనకు అని ఒకరూపము, ఒకపేరు లేక, ఆశ్రితులు సంతోషించి యేర్పరచిన రూపమే రూపముగను, వారు పెట్టినపేరే పేరుగను, సర్వజ్ఞుడుగనుండియు అజ్ఞుడుగను, సర్వశక్తుడుగ ఉండియు అశక్తుడుగను, రక్షకుడుగ ఉండియు రక్ష్యముగను, అవాప్తసమస్తకాముడై ఉండియు సాపేక్షుడుగను ఉండి, స్వస్వామి భావమును మార్చుకొని, నేత్రములకు విషయమగునట్టి సర్వసులభుడై, దేవాలయములలోను గృహములలోను దేశకాలావధి లేక వేంచేసియుండు స్థితి.

పురుషార్థములో ధర్మము అనగా—ప్రాణి సంరక్షణమునకు యోగ్యముగ చేయు వృత్తి విశేషము.

అర్థముఅనగా—వర్ణాశ్రమానురూపముగ ధనధాన్యాదులు సంగ్రహించి దేవతా విషయములోను, పైతృకకర్మలోను, ప్రాణులవిషయములోను, ఉత్కృష్టమైన దేశకాలపాత్రములలో, పాత్రములను తెలిసికొని, ధర్మబుద్ధితో వ్యయముచేయుట.

కామము అనగా—ఐహలౌకికముగను పారలౌకికముగను రెండు విధములుగ ఉండును. (౧) ఇహలోకములో కామమనగా, పితృమాతృ రత్న ధనధాన్య వస్త్రాన్నపాన పుత్రమిత్రకళత్ర పశుగృహక్షేత్ర చందనకుసుమతాంబూలాది పదార్థములలో, శబ్దాదివిషయానుభవముచేత కలిగిన సుఖవిశేషములు (౨) పరలోకములో కామమనగా, దీనికంటె విలక్షణమై, తేజోరూపమైన స్వర్గాదిలోకములకు పోయి క్షుత్పిపాస శోకమోహ జరామరణాదులులేక, ఆర్జించిన పుణ్యమునకు సమానముగ, అమృతపానము చేసి, అప్సరసలతోడ శబ్దాది విషయానుభవము చేయుట.

ఆత్మానుభవము అనగా—దుఃఖనివృత్తిమాత్రమైన కేవల ఆత్మానుభవము మాత్రమును మోక్షమని చెప్పుదురు.

ఇక భగవదనుభవరూపమైన పరమపురుషార్థలక్షణ మోక్షము అనగా—ప్రారబ్ధకర్మశేషమై, అవశ్యము అనుభావ్యమైన పుణ్యపాపములు నశించి అస్తి జాయతే పరిణమతే వివర్ధతే అపక్షీయ్యతే వినశ్యతే అనునటుల షడ్భావవికారాస్పదమై తాపత్రయాశ్రయమై, భగవత్ స్వరూపమును మరిపించి, విపరీతజ్ఞానమును కలిగించుటకు యోగ్యమై, సంసారవర్ధకమైన స్థూలశరీరమును ఉపేక్షతోడ క్రిందపడవైచి, సుషుమ్నానాడిచేత శిరఃకపాలమును భేదించుకొని బయలువెడలి సూక్ష్మశరీరముతో మోక్షమునకు పోవుమార్గములో ప్రవేశించి, సూక్ష్మశరీరమును వాసనారేణువులను విరజాస్నానముచేత పోగొట్టుకొని, సకలతాపములు అరునట్టి అమానవకరస్పర్శముపొంది, శుద్ధసత్వాత్మకమై, పంచోపనిషన్మయమై, జ్ఞానానందకమై, భగవదనుభవైకపరికరమై, మిగుల ప్రకాశముగలజ్యోతిస్వరూపముగనుండు అప్రాకృతవిగ్రహమును పొంది, కిరీటములుధరించిన నిత్యసూరులు క్రమముగ ఎదురుగరాగా, నిరతిశయానందమయమైన తిరుమామణి మంటపమును ప్రాపించి, లక్ష్మీసహితుడై భూమినీళానాయకుడై విలక్షణ విగ్రహయుక్తుడై, గుంపుగ నిత్యసూరులు వచ్చి అంజలిచేయగా, జ్యోతిప్రవాహములోపల కలిగిన ఒకరూపమైన శ్రీవైకుంఠనాథుని నిత్యానుభవముచేసి, నిత్యకింకరస్వభావుడు అగుట.

ఉపాయములో కర్మయోగము అనగా—యజ్ఞ దాన తపో ధ్యాన, సంధ్యావందన, పంచమహాయజ్ఞాగ్నిహోత్ర, తీర్థయాత్ర, పుణ్యక్షేత్రవాస, కృచ్ఛ్రచాంద్రాయణ, పుణ్యనదీస్నాన, వ్రత, చాతుర్మాస్య, ఫలమూలాశన, శాస్త్రాభ్యాస, సమారాధన, జప తర్పణాది కర్మానుష్ఠానముచేత వచ్చిన కాయశోషణముచేత పాపనాశము కలిగి, దానిచేత యింద్రియములద్వారా ప్రసరించుచున్న ధర్మభూతజ్ఞానమునకుశబ్దాదులు విషయము కానందున, విషయసాపేక్షకలిగి, యమ, నియ, మాసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధి రూపమైన అష్టాంగయోగ క్రమముచేత యోగాభ్యాసకాలమువరకు జ్ఞానమునకు ఆత్మను విషయముగ చేయుట. ఇదే జ్ఞానయోగమునకుసహకారియై ఐశ్వర్యమునకు ప్రధానసాధనముగ ఉండును.

జ్ఞానయోగము అనగా—ఇటుల యోగజన్యమైన జ్ఞానమునకు హృదయకమలము ఆదిత్యమండలము మొదలైన స్థలవిశేషములో వేంచేసియుండు సర్వేశ్వరుని విషయముగ చేసికొని ఆవిషయమును శంఖచక్రగదాధరమై, పీతాంబరయుక్తమై, కిరీటాదినూపురాంత దివ్యభూషణాలంకృతమై, లక్ష్మీసహితముగను అనుభవించి యోగాభ్యాసక్రమముచేత అనుభవకాలమును విస్తారముగచేసి,అనవరత భావనారూపముచేయుట.ఇదే భక్తియోగమునకు సహకారియై, కైవల్యమోక్షమునకును ప్రధానసాధనముగఉండును.

భక్తియోగము అనగా—ఇటుల తైలాధారావ దవిచ్ఛిన్నస్మృతిసంతాన రూప మైన అనుభవము ప్రీతిరూపాపన్నముగ చేయుటను, దానిని ఆలోచించి చూడగా, ప్రారబ్ధకర్మము తొలగి పోవుటయు సాధనసాధ్యములను అనుసంధించి దానియొక్క సంకోచ వికాసముగ పరిణమించుటయు.

ప్రపత్తి ఉపాయము అనగా—ఇటుల కర్మ జ్ఞాన సహకృతయైన భక్తియోగ ములో శక్తిలేనివారికిని, అప్రాప్తులకును, సుకరమై, శీఘ్రఫలప్రదమై, ఉపాయము సకృత్ అగుటచేత, ఉపాయానుష్ఠాన సమనంతరము కలుగుటకు యోగ్యమైన భగవ ద్విషయానుభవములు అన్నియు, ప్రాప్యకోటి ఘటితములగుటచేత, స్వరూపానురూ పముగ ఉండును. ఈప్రపత్తియే ఆర్తరూపప్రపత్తియనియు, దృప్తరూపప్రపత్తి అని యు రెండు ప్రకారములుగ ఉండును. ఆర్తరూపప్రపత్తి అనగా నిర్హేతుక భగవత్ కటాక్షము కారణముగ, శాస్త్రాభ్యాసముచేతను, సదాచార్యోపదేశముచేతను, యథా జ్ఞానము గలిగినపుడే భగవదనుభావమునకు విపరీతమైన దేహసంబంధమును, దేశసంబం ధమును, దేశస్థులయొక్క సహవాసమును దుస్సహమై భగవదనుభవమునకు యోగ్యమ గునటుల విలక్షణమైన దేహమును, దేశమును, దేశప్రజలను ప్రాపించుటలో త్వరపడి, దుర్బలమైన వృద్ధాప్యము జన్మము దుఃఖము పోవునటుల చేయువాడు తిరువేంగడముడ యాన్ అగుటచేత, అతనికే గతిలేని దాసభూతుడనైన నేను నమః అనుపూర్ణప్రపత్తి జేసి, ఇతరవిషయములను జూపి నన్ను యిచ్చటనే ఉంచి చెరచెదవో, సంసారమను సముద్రమునుదాటి యీతీరమునకు వచ్చితిని. ఇక నిన్ను పొందుటకు కృపచేయువల యును. ఒట్టుపెట్టి చెప్పుచున్నాను. ఇకమీదు నిన్ను విడిచిపెట్టను అని నిర్బంధించి, అతని అభీష్టములను పొందుట.

దృప్తరూపప్రపత్తిఅనగా—శరీరాంతర ప్రాప్తిలోను, స్వర్గనరకానుభవములోను, విరక్తియు భీతియు కలిగి, దానినివృత్తికిని, భగవత్ ప్రాప్తికిని యోగ్యముగ సదాచా ర్యోపదేశక్రమముచేత ఉపాయస్వీకారముచేసి విపరీతప్రవృత్తి నివృత్తులై, వేదవిహిత మైన, వర్ణాశ్రమానుష్ఠానమును, భగవత్ భాగవత కైంకర్యమును, మానస వాచిక కా యికములచేత యథాబలం అనుష్ఠించి ఈశ్వరుడు శేషియై నియంతాయై, స్వామియై, శరీరియై, వ్యాపకుడై, ధారకుడై, రక్షకుడై, భోక్తయై, సర్వజ్ఞుడై, సర్వశక్తియై, సర్వ సంపూర్ణుడై, అవాప్త సమస్తకాముడై ఉండు ఆకారమును, తాను వానికి శేషమై, నియామ్య, సొత్తుఅయి, శరీరమై, వ్యాప్యమై, ధార్యమై, రక్ష్యమై, భోగ్యమై, అజ్ఞు డై, అశక్తుడై, అపూర్ణుడై, సాపేక్షుడై ఉండు ఆకారమును, అనుసంధించుకొని, నా యొక్క దుఃఖమును పోగొట్టుము, పోగొట్టకపొమ్ము, నాకు యింకొక రక్షకుడు లేడు అను ఉపాయములో సర్వభరములను వానిమీద వేసి నిర్భరుడై ఉండుట.

ఆచార్యాభిమానము అనగా—పైనాలుగు ఉపాయములను అనుష్ఠించుటకు శక్తిలేనివాడు ఒకని ఉద్దేశించి వీనియొక్క పోగొట్టుకొనుటకును వీనిపొందినచో యీశ్వరునికి కలుగు ప్రీతిని అనుసంధించి స్తనంధయః ప్రజకు (చంటిబిడ్డకు) ;వ్యాధికలిగినపుడు, అది తనదోషమని తలంచి, ఔషధసేవ తానేచేయు తల్లివలె, వీనికొరకై తాను ఉపాయానుష్ఠానముచేసి రక్షించుటకు సామర్థ్యముగల, పరమదయాళువైన మహాభాగవతుని యొక్క అభిమానములో చేరి, సకలప్రవృత్తి నివృత్తులను, వానియోగ్యముగ చేయుట. ఎంబెరుమాన్ నిత్య సిద్ధ ప్రాప్యుడుగనుండగా సకలదేవతాంతర్యామియై ప్రాప్యుడగునటుల యీ ఆచార్యాభిమానము సహాయములేకయే ఉపాయముగ ఉండినను, సకల ఉపాయములకును సహకారిగను, స్వతంత్రముగను ఉండును.

విరోధివర్గములో స్వరూపవిరోధి అనగా—దేహాత్మాభిమానము, అన్యశేషత్వము, స్వస్వాతంత్ర్యము.

పరత్వవిరోధి అనగా—దేవతాంతర పరత్వ ప్రతిపత్తి, సమత్వప్రతిపత్తి, క్షుద్రదేవతావిషయములో శక్తియోగ ప్రతిపత్తి, అవతార విషయములో మానుష ప్రతిపత్తి, అర్చావతార విషయములో అశక్తియోగ ప్రతిపత్తి.

పురుషార్థవిరోధి అనగా—పురుషార్థాంతరములలో (భగవత్ కైంకర్యములో తప్ప) యిచ్ఛ, తన సంతోషమునకై భగవత్ కైంకర్యములలో యిచ్ఛ.

ఉపాయవిరోధి అనగా—ఉపాయాంతర వైలక్షణ్య ప్రతిపత్తి, ఉపాయలాఘవమును, ఉపేయగౌరవము, విరోధి బాహుళ్యము.

ప్రాప్తివిరోధి అనగా—ప్రారబ్ధశరీరసంబంధమై, అనుతాపశూన్యమై, గురువై, స్థిరమై, ఉండు భగవదపచార, భాగవతాపచార, అసహ్యాపచారములను, వీనినన్నిటిని, విరోధియని చెప్పవలసినదేను.

అన్నదోషము జ్ఞానవిరోధియగును. సహవాసదోషము భోగవిరోధియగును. అభిమానము స్వరూపవిరోధి యగును.

ఇటుల, అర్థపంచకజ్ఞానముకలిగి ముముక్షువై సంసారములో వర్తించుచుండు చేతనునికి మోక్షసిద్ధివరకు సంసారము ఆక్రమించక ఉండుటకు కాలక్షేపముచేయు ప్రకారము యెట్టిదనగా, వర్ణాశ్రమానురూపముగను వైష్ణవత్వానురూపముగను, అశనాచ్ఛాదనములను సంపాదించి, (యదన్నః పురుషో భవతి తదన్నాః తస్య దేవతాః) అనునటుల, సకల పదార్థములను భగవద్విషయములో నివేదించి యథాశక్తి భాగవత కించిత్కారముచేసి, దేహధారణమాత్రము ప్రసాద ప్రతిపత్తితో జీవించుటయు, కష్టపడి

యు తత్వజ్ఞానము గలిగించిన ఆచార్య సన్నిధిలో కించిత్కారముతో అతనికి అభిమత ముగ వర్తించుటయు, ఈశ్వరసన్నిధిలో తనయొక్క నీచత్వమును అనుసంధించుటయు, ఆచార్యసన్నిధిలో తనయొక్క అజ్ఞతను అనుసంధించుటయు, శ్రీవైష్ణవసన్నిధిలో తన యొక్క పారతంత్ర్యమును అనుసంధించుటయు, సంసారులవద్ద తనయొక్క వ్యావృత్తిని అనుసంధించుటయు, ప్రాప్యములో త్వర, ప్రాపకములో అధ్యవసాయము, విరోధిలో భయము, దేహములో అరుచి ఆర్తి, స్వరూపములో జ్ఞాపకము, స్వరక్షణము లో అశక్తి, ఉద్దేశ్యవిషయములో గౌరవము, ఉపకారవిషయములో కృతజ్ఞత, ఉత్తారక ప్రతిపత్తి, అనువర్తించుట కావలయును. ఇటుల, జ్ఞానానుష్ఠానములతో చేరి వర్తించుచుండువాడు సర్వేశ్వరునికి, పిరాట్టిమారులు నిత్యసూరులు వీరికంటె, అత్యంత అభిమత విషయముగ అగును.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

అర్థపంచకము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

ప్రమేయశేఖరమ్.

నిర్హేతుక భగవత్ కటాక్షము కారణముగ అజ్ఞాత సుకృతము కలుగును. దానివలన అద్వేషము కలుగును. దానివలన, భగవత్ భాగవతవిషయములలో అభిముఖ్యముకలుగును. ఇది కలిగినపుడె త్యాజ్యోపాదేయ విభాగజ్ఞానములో కౌతుకము కలుగును. దానిచేత సాత్విక సంభాషణము కలుగును దానిచేత సదాచార్య సమాశ్రయణము కలుగును. అదికలిగినపుడె త్యాజ్యోపాదేయ నిశ్చయము కలుగును. అది కలిగినపుడె ప్రాప్యాంతరములో వైరాగ్యము, పరమప్రాప్యములో అభినివేశము కలుగును. అనంతరము ప్రాప్యాంతర నివృత్తికిని పరమ ప్రాప్యసిద్ధికిని కారణమైన సిద్ధోపాయ స్వీకారము కలుగును. అనంతరము భగవత్ప్రాప్తిలో త్వర కలుగును. అనంతరము అహంస్మరామి అనునటుల ఈశ్వర స్మృతికి విషయభూతుడు అగును. అనంతరము భూతసూక్ష్మ శరీర పరిష్వంగము కలుగును అనంతరము, పరమాత్మ సంసర్గము కలుగును. పిమ్మట, హార్దానుగ్రహముచేత మార్గవిశేషప్రకాశము కలుగును. పిమ్మట, హృదయగుహానిర్గమనము కలుగును. అనంతరము, మూర్ధన్యనాడీ నిష్క్రమణము కలుగును. అనంతరము, అర్చిరాదిమార్గగమనముకలుగును. పిదప, ఆదివాహిక సత్కారము కలుగును. అనంత

రము, ఆవరణాతిక్రమణము కలుగును. అనంతరము ప్రకృత్యతిలంఘనము కలుగును. పిదప, విరజాస్నానము కలుగును. అనంతరము సూక్ష్మశరీర విశ్లేషము కలుగును. పిదప, అపహతపాప్మత్వాది గుణగణప్రాదుర్భావము కలుగును. అనంతరము అమానవకరస్పర్శము కలుగును. పిదప, భగవత్ సంకల్పకల్పితమైన దివ్యదేహప్రాప్తి కలుగును. అనంతరము, అకాలకాల్యదివ్యదేశప్రాప్తి కలుగును. అనంతరము, ఐరంమదతటాకస్నానము కలుగును. పిదప, దివ్యాలంకారము కలుగును. పిదప, దివ్యవిమానారోహణము కలుగును. పిదప, తిల్యకాన్తార ప్రవేశము కలుగును అనంతరము, దివ్యాప్సరససత్కారము కలుగును. అనంతరము తిల్యగంధప్రవేశము కలుగును. పిదప బ్రహ్మగంధప్రవేశము కలుగును. అనంతరము అప్రాకృత గోపురప్రాప్తి కలుగును. పిదప, దివ్యనగరప్రాప్తి కలుగును. పిదపసూరిపరిషత్ ప్రత్యుద్గమనము కలుగును. అనంతరము రాజమార్గగమనము కలుగును. అనంతరము బ్రహ్మతేజఃప్రవేశము కలుగును. పిదప, దివ్యగోపురప్రాప్తి కలుగును. పిదప, బ్రహ్మవేశ్మప్రవేశము కలుగును. అనంతరము దివ్యమంటపప్రాప్తి కలుగును. అనంతరము దివ్యపారిషత్ ప్రాప్తి కలుగును. పిదప, సపత్నీక సర్వేశ్వర దర్శనము కలుగును. అనంతరము, స్తుతి ప్రణామాంజలిప్రముఖసంభ్రమానువర్తనము కలుగును. అనంతరము పరమాత్మసమీపప్రాప్తి కలుగును. పిదప పాదపీఠ పర్యంకారోహణము కలుగును. అనంతరము భగవదుత్సంగ సంగము కలుగును పిదప, ఆలోకనాలాపాద్యనుభవము కలుగును. పిదప, ఆలింగనాద్యనుభవము కలుగును పిదప, స్వరూపరూపగుణవిగ్రహాద్యనుభవము కలుగును. పిదప, అనుభవజనిత ప్రీతిప్రకర్షము కలుగును. పిదప, నానావిధ విగ్రహ పరిగ్రహము కలుగును. అనంతరము, సర్వదేశ సర్వకాల సర్వావస్థోచితమైన సర్వప్రకార కైంకర్యము కలుగును.

పిళ్లైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

ప్రమేయశేఖరము ముగిసినది

శ్రీమతే రామానుజాయ నమః.

ప్రపన్న పరిత్రాణమ్.

ముముక్షువుఅయి మోక్షార్థముగ సర్వేశ్వరుని పొంది ఉండువానికి అనన్యగతిత్వము అకించన్యత్వము కావలసి ఉండును.

అనన్యగతిత్వము అనగా—సర్వేశ్వరుడుతప్ప మరియొక రక్షకుడు లేదు అని

ఉండుట. అన్నదమ్ములు, పుత్రులు, మాతాపితలు, బ్రహ్మరుద్రాదులు మొదలగువారు రక్షకులు అగుటకు కొరత యేమనగా,

౧. అన్నదమ్ములు రక్షకులు కారు అనుట—వాలి, రావణుల విషయములో చూడవచ్చును.

౨. పుత్రులు రక్షకులు కారు అనుట—రుద్రుని కంసుని విషయములో చూడవచ్చును.

౩. మాతాపితలు రక్షకులు కారు అనుట—కైకేయి హిరణ్యకశిపు విషయములోను చూడవచ్చును. తలిదండ్రులు యౌవనవిరోధి అని బిడ్డను ఉపేక్షించుట, క్షామకాలము సంభవించగనే యెవరికిని తెలియక బిడ్డను పొదలలో పారవైచుట, విక్రయించుట, దారిద్ర్యాది ఆపత్తు వచ్చినపుడు ఉపేక్షించుట, అర్థక్షేత్రాదులకొరకై విరోధులై చంపుట, అవసానకాలములో చుట్టుకొని కూర్చుండి సంపాదించిన ధనము యెచట దాచితివి, యెవరికి యిచ్చితివి అని అడుగుచు ఈశ్వరుని స్మరించి కడతేరకుండ కష్టములపాలు చేయుదురు. స్త్రీలకు భర్తలు రక్షకులు కారనుట—ధర్మపుత్రాదులు, నలుని విషయములో చూడవచ్చును.

౪. వీరందరు రక్షకులు కాకపోయినను లోకులకు ప్రకాశము కలిగించుచుండు చంద్రాదిత్యులు రక్షకులగుటకు కొరతయేమనగా—వీరు ఈశ్వరాజ్ఞకు భయపడి తమ యిష్టముప్రకారము సంచరించక గడియలను లెక్కపెట్టుచు ఉదయించుచు అస్తమించుచు పోవుచుండుటచేతను, హిరణ్యరావణాదులచేతులలో చిక్కి వారికి ఊడిగముచేసి సంచరించుచుండువారగుటచేతను రక్షకులుకారనుట. త్రైలోక్యమునకు పాలకుడైన ఇంద్రుడు యెపుడు తనపదవి పోవునో అని భయపడి, శాపోపహతుడై, బ్రహ్మహత్యాభిభూతుడై, ఇంద్రజిత్తుచేతిలో చిక్కి, మహాబలి మొదలగువారిచేత ఐశ్వర్యము అపహరింపబడి, కంటనీరు కార్చుకొనుచు, దీనుడై సంచరించుచుండువాడగుటచేత, ఇతడును రక్షకుడు కానేరడు. బ్రహ్మయు మధుకైటభులచేతిలో చిక్కి వేదములను పోగొట్టుకొని, కన్నులు పోయినవి ధనముపోయినది అనుచు నేలను తడవుకొనుచు, రుద్రునిచేత శిరశ్ఛేదము చేయబడినందునను యితడు రక్షకుడు కానేరడు. రుద్రుడు సకల ప్రాణికోటిని సంహారించుటే పనిగ ఉంచుకొని, తపించుచుండువాని ముఖములో నిప్పులు పోసినటుల, ఉండునట్టి అగ్నిస్వరూపుడై, ఆశ్రయించినవారిని నరుకుకొనుము, కాల్చుకొనుము, అని కఠోరములైన కార్యములు చేయునటుల చేయుట చేతను, ఆశ్రయించిన బాణాసురుని తలలో నుండు పుష్పము వాడనటుల కాపాడునటుల ప్రతిజ్ఞచేసి, తనను సేవించినచేతులు తెగిపోయి పడుటనుచూచి, ఊపిరి ఉండిన ఉష్ణ

అమ్మ బ్రతుకవచ్చును అనుచు నెత్తిలోని కంటిని మూసికొని జరిగిపోయిన వాడగుటచే తను, లోకగురువై తనకు తండ్రియైన బ్రహ్మయొక్క తలను గిల్లివేసి పాతకుడై, అపరాధముచేసి చేతికి సంకెళ్ళువేసికొని తిరుగువారివలె, చేతిలో కపాలమును ఉంచుకొని, తలుపులు తెరచియుండు గృహములన్నిటిలో ప్రవేశించి, తనకేవలస్థితిని నలుగురికి తెలుపుచు సంచరించువాడగుటచేతను రక్షకుడు కాడు.

ఇక, ధనము రక్షకము అగునా అనుకొనినచో, దాని దొంగలు అపహరించుట, కాముము అపహరించుట, రాజులు అపహరించుట, జ్ఞాతులు, వ్యాధి అపహరించుట, శత్రువులతో విరోధముచేసికొని, విషముతిని ఆత్మహత్యచేసికొనుటకు కారణము అగుటచేత అర్థము రక్షకముకాదు.

తల్లిదండ్రులు చెయివిడిచిన అవస్థలోను ఈశ్వరుడు తనరూపమును మరచుకొని వేరొక రూపమెత్తుకొని ముఖముచూపియు, ప్రియమైనమాటలు పలికియు, అన్నదమ్ములు భర్తచేయి విడిచినపుడు తానాభాగమును పైనవేసికొని, మెడలో చీటికట్టుకొని దూతగపోయియు, కనుబొమతో జాడచేదెలిసిన దిక్కుకు రథమునునడిపియు, రొమ్ములో బాణమును వహించియు, చావక ఉండునటుల సంరక్షించియు, చచ్చిపోయినవారిని సజీవులుగ చేసియు, నారాయణత్వ ప్రయుక్తమైన ఉదరసంబంధముచేత, లోపలనే ఉండి, సత్తును జూచుకొనిపోవుటచేతను, వీడే అందరకును రక్షకుడు.

ఆకించన్యత్వము అనగా—కర్మజ్ఞాన భక్తియోగములలోను, వానికి హేతువైన ఆత్మగుణములలోను అన్వయములేక వానికి విపరీతములైనవానిచేత తాను పరిపూర్ణుడుగ నుండుస్థితిని, తనయొక్క స్వరూపము సర్వప్రకారములచేత ఈశ్వరునికి అత్యంత పరతంత్రమై ఉండు స్థితిని అనుసంధించి మనకార్యమును నిర్వహించుటకు మనకు యోగ్యత లేదు అని ఉండుట.

అనన్యగతిత్వము ఆకించన్యత్వము అను యీరెండుగుణములు గలిగినవాడై ఈశ్వరునే ఉపాయముగ పొందుటచేత నిర్భరుడుగ నుండువానికి శరీరావసాన కాలములో ప్రాప్తి సమీపించినపుడె నయామి అని సాధించిన ప్రకారము ఈశ్వరుడు తానే సాత్తుకు స్వామిగవచ్చి అర్చిరాది మార్గముద్వారా పరమపదమునకు దీసికొనిపోయి నిత్యముక్తులతో నొక గోష్ఠిగచేర్చి నిత్యకైంకర్యము ప్రసాదించి అనుగ్రహించును.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

ప్రపన్నపరిత్రాణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

సారసంగ్రహమ్.

అఖిలజగద్ధితానుశాసనపరమైన వేదములోను, వేదోపబ్రహ్మణార్థముగ ప్రవర్తములైన స్మృతీతిహాసపురాణాది సమస్తశాస్త్రములలోను చెప్పబడినదై ప్రసిద్ధమై, సర్వేశ్వరునియొక్క సర్వస్వము అయి, మన ఆచార్యులకు అపద్ధనమై ఉండు అర్థద్వయమును ప్రతిపాదించుటచేత ద్వయమని తిరునామము కలిగియుండు వాక్యద్వయము పది అర్థములను ప్రతిపాదించుచున్నది. అదేమనగా, (శ్రీమత్) శబ్దముచేత శ్రియఃపతిత్వము, (నారాయణ) పదముచేత నారాయణత్వము, (చరణౌ) అనుపదముచేత నారాయణుని యొక్క సర్వలోక శరణ్యమైన చరణారవింద యుగళము, (శరణం) అనుపదముచేత ఆచరణారవిందముయొక్క ప్రాపకత్వము, (ప్రపద్యే) అను పదముచేత తద్గోచరమై తత్ ప్రాపకవిషయమై చేతనగతమైయుండు ప్రార్థనాగర్భ విస్రంభము, (శ్రీమతే) అను పదముచేత లక్ష్మీ తత్ వల్లభులయొక్క నిఖిల ఆత్మ కైంకర్యప్రధానార్థమైన నిత్య సంబంధము, కైంకర్య ప్రతిసంధియైన ఈశ్వరునియొక్క నిరతిశయభోగ్యత, (నారాయణపదముచేత) సర్వస్వామిత్వము, (ఆయ) అను చతుర్థిచేత నిత్యకైంకర్యము, (నమః) అను పదముచేత కైంకర్యప్రతిబంధక నిశ్శేష నిబర్హణము (పోగొట్టుట), అను అర్థవిశేషములు. ఇట్టి అర్థవిశేష ప్రకాశకమైన మంత్ర విశేషముయొక్క వివరణరూపమై, అపౌరుషేయమై ఉపనిషత్తై ఉండు తిరువాయిమొళిలో పదిపత్తులచేత యీపైన తెలిపిన పదిఅర్థములు పూర్వాచార్యులు క్రమముగ చేర్చి అనుసంధించుచుందురు. ఇటుల శ్రియఃపతిత్వ ప్రముఖములై కైంకర్య ప్రతిబంధక నిశ్శేష నిబర్హణ పర్యంతములై ఉండు ఉపాదేయ అర్థములను ప్రతిపాదించుచుండు వాక్యద్వయము తిరువాయిమొళియు ఈరెండును భగవచ్చరణార్థులై అనన్యోపాయులుగ నుండు అధికారులకు కాలక్షేప హేతువుగను, భోగహేతువుగను ఈశ్వరప్రీతిహేతువుగను యావత్ శరీరపాతము అనుసంధేయము.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

సారసంగ్రహము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

సంసారసామ్రాజ్యమ్.

దుఃఖసాగరమై, అజ్ఞానప్రదమై, విస్తారముగనుండు యీ ప్రపంచమైన సంసారమునకు లోపల పంచభూతములచేత చేర్చబడి (నవద్వారపురే) అనునటుల తొమ్మిది ద్వారములుగలిగియుండు ప్రధానరాజధానికి లోపల, కఠోరమైన పాపముపాదగను, లోపలపోవుటకు మాత్రము త్రోవతెలియునేకాని, వెలుపలికి వచ్చుటకు మార్గము తెలియక ఉండు అడవిలో, అనంతక్లేశభాజనమైన వృక్షముచేత, అవిద్యఅను రథమును యేర్పరచి, అవస్థాసప్తకములైన యిరుసుకు, రాగద్వేషాదులైన గుఱ్ఱములను కట్టి గుణత్రయములైన మంచముమీద, కర్మమైన సింహాసనము ఉంచి దానిమీద రుచి అను చిత్రాసనమునుపరచి, (అవశ్యంఅనుభోక్తవ్యం) అనునటుల అనుభవించక విడువనట్టి, మిగుల వ్యాధిరూపమైన భార్యావర్గము ప్రక్కలో ఉండగా, అంధకారమైన దీపమును పెట్టి, అవస్తువులైన దాసవర్గము పరదోషము పరహింస పరానువర్తనము మొదలైన భోగములను భుజింపచేయగా భుజించి అప్రకాశితస్వరూప స్వభావుడైన తన్ను వాసన అను వీరమును జూచి, తాపత్రయములైన మిగుల తాపమునుగలిగించు ఛత్రముక్రింద, పంచవృత్తి ప్రాణములైన పురోహితులు సంసారమునకు మూర్ధాభిషిక్తునిగచేసి ఖ్యాతిలాభపూజలు కొనియాడుచుండగా, పుణ్యపాపములైన చామరములు వేయబడుచుండగా, అనేకదుఃఖపరంపరలు అప్పుడపుడు స్తోత్రముచేయుచుండగా, అహంకారమమకారములైన ఆలవట్టము వేయబడుచుండగా, సదా దుఃఖవర్షిణి చుట్టు తిరిగి సేవించుచుండగా, అస్మృతి తమ్మపడిగ పట్టుచుండగా, అభినివేశము ఆకుమడుపులు అందిచ్చుచుండగా, విషయాంతరరుచి తాంబూలాదులందిచ్చు కార్యాదులు చేయుచుండగా, పూర్వోత్తరాఘములైన ఏనుగు గుఱ్ఱములతో, వాతపిత్తశ్లేష్మములైన మంత్రులు సేవించగా, కామక్రోధలోభమోహమద మాత్సర్యాదులగు ప్రభువులు చుట్టుకొని బరాబరులు చెప్పుచుండగా, భగవదపచార, భాగవతాపచార, అసహ్యాపచార, నానావిధాపచారములైన దాసదాసీజనులు పరివేష్టించియుండగా, నిద్రాదేవి జ్యేష్ఠాదేవి మొదలగు స్త్రీలు కొలుచుచుండగా, ఆశ యనుపాశముచేతకట్టి ఇంద్రియములను మదపుటేనుగు ఈడ్వగా, కాలమను సారథినడుపగా, దేహాత్మాభిమాని వచ్చుచున్నాడు, అన్యశేషభూతుడు వచ్చుచున్నాడు, అను కాళచిహ్నములు మారిమారి ఘోషించుచుండగా, తాను తన పరికరభూతులు అయి సుఖానుభవముచేసి, ప్రవేశించి, ప్రవేశించిన శరీరములలో అహంకార మమకారములుచేసి, సత్తాధారకుడైన సర్వేశ్వరుని మరచి, ఆక్రమించియుండు

బలీయములైన పాపములనడుమ నిలిచి, త్రికరణములచేత పాతకము, అతిపాతకము, మహాపాతకము మొదలగువానిచేత పొద్దుపుచ్చుచుండు సమయములో, ఈశ్వరునియొక్క నిర్హేతుక విషయీకారముచేత, వీనికి అద్వేషము కలిగి దానిచేత రక్షణమునకు మార్గము కనిపెట్టి కలుపు తీయుటకు యిచ్చిన గసికతో కన్నులు పొడుచుకొనువారివలె మనతోవచ్చి చేరుటకై యిచ్చిన కరణ కళేబరములచేత చేరుటకు యోగ్యత లేకపోయెను కదా, ఒకజన్మములోనే అనేక జన్మము లెత్తుటకు కావలసిన పాపములను సంపాదించుకొనుచున్న వీని మన సమీపమునకు చేర్చుకొనుటకు ఉపాయమేమి అని ఆలోచించి, కుడిప్రక్కలో తన నేత్రముతో కటాక్షించగా, చక్రత్తాళ్వారును, తలచినటుల చేయువాడగుటచేత, తన పరివారభూతులను ప్రేరేపించగా, వారు యీలోకమునకు వచ్చి కృపయను ప్రకాశము కలిగియుండు కత్తితో వీని విరోధివర్గముల నన్నిటిని భేదించి, జ్ఞానమును ప్రసాదించగా, వీడు చైతన్యము పొంది, జ్ఞానహీనుడనై మహాపాపము చేసిన నేను, ఆశ్రితులను రక్షించుకొరకై, క్షీరసముద్రములో మృదువైన పడకను విడిచి కఠోరమైన అడవిలో మాయామృగమైన మారీచునివెంట తగిలిపోయిన చక్రాయుధుడగు నాస్వామియగు ఆ సర్వేశ్వరుని స్తోత్రముచేయక వ్యర్థుడనైతిని అని పోయిన కాలమునకు అనుతపించి, ప్రాప్యమును యదార్థముగ తెలిపిన ఆచార్యుని విషయములో కృతజ్ఞుడై విరోధివర్గములో ఉపేక్షకలిగి, శ్రియఃపతిని ఆశ్రయించక పోయినచో స్థిరముగ నిలుచుటకు యోగ్యము లేదు అను ప్రేమకలిగి, అపుడే కృపచేయవలయునని పిరాట్టి పురుషకారముచేయగా, కొంతయైనను తామసించుటకు సరిపడని, వాత్సల్యాది గుణ విశిష్టవస్తువగుటచేత, యిదివరకు యికమీదు చేయవలసిన అంశములను ఆలోచించి, ప్రాప్యపర్యంతముగ నెరవేర్చి యిచ్చి కృపచేయును.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

సంసారసామ్రాజ్యము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

నవరత్నమాల.

శరణాగతుడైనవాడు (౧) తనను (౨) తనకువిరోధి అయిన దేహమును (౩) దేహమునుపట్టి వచ్చిన బంధువులను (౪) సంసారులను (౫) దేవతాంతరములను(౬) శ్రీవైష్ణవులను, (౭) ఆచార్యుని (౮) పిరాట్టిని (౯) ఈశ్వరుని, ఎటుల భావించి యుండవలయును అనగా—

1. శరీరమునకంటె వేఱొకటియై నిత్యుడై ఒకప్రకారముగ ఉండి అణువై జ్ఞానమును ఆనందమును స్వరూపముగ గలవాడై, జ్ఞానమునకును ఆనందమునకును ఆశ్రయమై ఎంబెరుమానునుతప్ప మరియొకటిని తలంచుటకు చెప్పుటకు చేయుటకు శక్తిలేనివాఁడై, ఎంబెరుమానుకే యోగ్యుడై తనకార్యమునకు తాను యోగ్యుడుకాక వానినే ఫలముగ కలిగినవాడై ఉండును అని (తనను) తలంచి ఉండవలయును.

2. తనను యథార్థముగ తెలిసికొనునటుల చేయక విపరీతజ్ఞానమును కలిగించి, ఇరువదినాలుగు తత్వములయొక్క సంఘాతమై అనిత్యమై ఎప్పుడును పరిణమించుటకు యోగ్యమై, ఒకనాడును జ్ఞానమునకు ఆశ్రయముకాక, అనంతదుఃఖములను కలిగించుటకు శక్తికలదై, శబ్దాదివిషయములలో ప్రవేశింపచేసి, నశించునటుల చేయును అని (తనదేహమును) తలంచి ఉండవలయును.

3. ఆత్మజ్ఞానమును, భగవత్ జ్ఞానమును, భగవద్విషయములో రుచిని త్వరను పోగొట్టి, దేహాత్మాభిమానమును అహంకార మమకారములను, కామక్రోధాదులను, కలిగించి, పాపము కారణముగవచ్చి అనర్థము చేయువారు అని (దేహమును పట్టివచ్చిన బంధువులను) తలంచి యుండవలయును.

4. భగవదనుభవమునకును భగవత్కైంకర్యమునకును విరోధులై, సంసారవర్ధకు అని (సంసారులను) తలంచి ఉండవలయును.

5. అజ్ఞులై, అశక్తులై, ఎంబెరుమాన్ ప్రక్కలో పుట్టి వాడుయిచ్చిన స్థానములు కలవారై, సర్వేశ్వరునితో ఎదిరించి దుర్మానులై తమను మిక్కిలి గౌరవము గలవారని తలంచి, లోకులను భ్రమింపచేసి, అనర్థములు గలిగించువారు కొందరు అని (దేవతాంతరములను) తలంచి ఉండవలయును.

6. భగవత్ జ్ఞానమునకును, ఇతర విషయవైరాగ్యమునకును, భగవద్భక్తికిని, వర్ధకులై, స్వాములై, సహాయభూతులై, ప్రాప్యమునకు సీమాభూమిగ ఉండువారు అని (శ్రీవైష్ణవులను) తలంచి ఉండవలయును.

7. తనకటాక్షముచేత నన్నుదిద్ది, సర్వేశ్వరుడు స్వీకరించుటకు తగినవానిగచేసి, వాని తిరువడిలోచేర్చి, తెలియని విషయములను తెలిపి, స్వామియై, ఎప్పుడును అడిమకైంకర్యము అంగీకరించునట్టి మహోపకారకుడు అని (ఆచార్యుని) తలంచి ఉండవలయును.

8. మన అపరాధములను ఈశ్వరస్వాతంత్ర్యమును పోగొట్టి, వానియొక్క కారుణ్యావాత్సల్యాదిగుణములను రేపి మనకు పురుషకారభూతయై తల్లియై స్వామినియై ప్రాప్యమై ఉండును అని (పిరాట్టిని) తలంచి ఉండవలయును.

9. సృష్టికాలములో యింద్రియములను యిచ్చి అంతర్యామియై నిలిచి, సత్తును కటాక్షించి అద్వేషము అభిముఖ్యము సత్సంగతి మొదలైన ఆత్మగుణములను కలిగించి, సదాచార్యునితో చేర్చి మనసర్వాపరాధములను క్షమించి సంసారసంబంధమును పోగొట్టి అర్చిరాది మార్గమును పరమపదమును గుణానుభవమును యిప్పించి యావదాత్మభావి నిత్యకైంకర్యమును స్వీకరించునట్టి స్వామి యని (సర్వేశ్వరుని) తలంచి ఉండవలయును.

పిళ్లైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

నవరత్నమాల ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

నవవిధసంబంధము.

శ్లో॥ పితాచ రక్షక శ్శేషీ భర్తా జ్ఞేయో రమాపతిః ।
స్వామ్యాధారో మమాత్మాచ భోక్తా చాద్య మనూదితః॥

అర్థము—తండ్రి రక్షకుడు శేషి భర్త జ్ఞేయుడు స్వామి ఆధారము నాకు ఆత్మభోక్త వీరందరు శ్రియఃపతి యని మంత్రములో చెప్పబడినది.

అనునటుల,(అకారము) చేత పితాపుత్రసంబంధము, (అవరక్షణే అను ధాతువు) చేత రక్ష్యరక్షకసంబంధము, (లుప్తచతుర్థి) చేత శేషశేషిసంబంధము, (ఉకారము) చేత భర్తృభార్యాసంబంధము, (మకారము) చేత జ్ఞాతృజ్ఞేయసంబంధము, (నమస్సు) చేత స్వస్వామిసంబంధము, (నారపదము) చేత శరీరశరీరిసంబంధము, (అయ) పదము చేతఆధారాధేయసంబంధము, (ఆయ) అనువ్యక్తచతుర్థిచేత భోక్తృభోగ్యసంబంధము, అని తిరుమంత్రముచేత నవవిధసంబంధము చెప్పబడినది.

పూర్వాచార్యులు ప్రథమరహస్య తాత్పర్యమైన నవవిధసంబంధము స్వరూపమును తెలిసికొనినవానికి నిత్యానుసంధేయమని అనుసంధించియు ఉపదేశించియు కృపచేయుదురు. అవి యేవి యనగా, ౧ విశేషణవిశేష్యసంబంధము, ౨ రక్ష్యరక్షకసంబంధము, ౩ శేషశేషిసంబంధము, ౪ భర్తృభార్యాసంబంధము, ౫ జ్ఞాతృజ్ఞేయసంబంధము, ౬ స్వస్వామిసంబంధము, ౭ శరీరశరీరిసంబంధము, ౮ ధార్యధారకసంబంధము, ౯ భోక్తృభోగ్యసంబంధము అని. వీనిలో—

౧. విశేషణ విశేష్యసంబంధము అనగా—ప్రకృత్యర్థశంకానివర్తకమై, ఆశ్రియాశ్రయియై, వ్యావర్త్యవ్యావర్తకమై, ఉండుట. ప్రకృత్యర్థ శంకానివర్తకమనగా, సమస్తశబ్దకారణమైన అకార స్వభావముచేత తత్ వాచ్యుడును, సమస్తశబ్దవాచ్యమైన చిత్ అచిత్‌కు కారణముగునపుడు నిత్యములైనవై కార్యము లగునపుడు ,అనిత్యములుగ అగునే అను శంక కలుగగా అవి నిత్యబ్రహ్మ విశేషణమగుటచేత అనిత్యత్వము శంకనీయముకాదు అని పరిహరించుట. ఆశ్రయ ఆశ్రయి అనగా శౌక్ల్యం (తెలుపు) ఒక వస్తును ఆశ్రయించక ఉండలేనటుల, చిదచిత్తులు భగవత్‌స్వరూపమును ఆశ్రయించక ఉండనేరవనుట. వ్యావర్త్యవ్యావర్తకమనగా, ఇవి భగవత్‌స్వరూపమునకు ఉండు యితరవ్యావృత్తికి ప్రకాశకమై వ్యావర్త్యమైన భగవత్‌స్వరూపము వ్యావర్తకమైన చిదచిత్తులను విడిచి ప్రకాశించలేక ఉండుట అనుట. అనగా నిత్యకార్య అనాదిత్వసూచకము యీ సంబంధము.

౨. రక్ష్యరక్షకసంబంధము అనగా—ధాతుసిద్ధమై ప్రకృత్యర్థానంతర భావియై ఉభయస్వరూపోచితమై ఉండుట. ధాతుసిద్ధమగుట అనగా—అవ రక్షణే యను ధాత్వర్థమైన రక్షణము నిర్విషయముగను నిరాశ్రయముగను ఉండనందున (ఏనజాతాని జీవన్తి) ఇత్యాది ప్రసిద్ధమైన రక్ష్యరక్షక స్వరూపదర్శనమగుట. ప్రకృత్యర్థానంతర భావిత్వమగుట అనగా—ప్రకృత్యర్థమైన కారణత్వమునకు అనంతరము కావలసినదిగ ఉండుట. ఉభయస్వరూపోచితమగుట అనగా—రక్ష్యరక్షక స్వరూపమైన పారతంత్ర్య స్వాతంత్ర్యములకు చేరుట. పరతంత్రునికి స్వరక్షణాన్వయము తగదనుట యీ సంబంధము తెలుపును.

౩. శేషశేషిసంబంధము అనగా—విభక్తిసిద్ధమై ధాత్వర్థపరార్థతాప్రకాశకమై భోగానురూపతా దర్శకమై ఉండుట. విభక్తిసిద్ధమగుట అనగా అకారములో వచ్చిపోయిన చతుర్థిలో కలిగిన శేషత్వము యస్యాస్మి యిత్యాది ప్రసిద్ధమైన శేషిశేషులను జూపుట. ధాత్వర్థ పరార్థతా ప్రకాశకమగుట అనగా— ధాత్వర్థమైన రక్షణము శరీరియైన శేషిప్రయోజన మగును అని చూపుట. భోగానురూపతాదర్శనమగుట అనగా శేషవస్తుస్వరూపము శేషివినియోగానుగుణమై ఉండుట. స్థిరమైన స్వరూపము అని చూపుట అనగా, శేషి శేషత్వమును పోగొట్టి స్వీకరించునపుడు పారిపోక ఉండునటుల తెలిపించి స్వగతస్వరూపగుణమును సహించక ఉండు ఒక సంబంధము.

౪. భర్తృభార్యాసంబంధము అనగా—ఉకారసిద్ధమై, విభక్త్యర్థశోధకమైన స్వరూపప్రాప్తమై ఉండుట. ఉకారసిద్ధమగుట అనగా—ఉకారార్థమైన అవధారణార్థమై పుట్టుట. అనగా, రక్షకుడైన పురుషోత్తమునికే రక్ష్యమైన ఆత్మ స్వరూపము

అని తోచుట. విభక్త్యర్థశోధకమగుట అనగా—పతివ్రతయొక్క శేషత్వము అనన్యార్హమై ఉండునటుల లుప్తచతుర్థి అర్థమైన భగవత్ శేషత్వము అనన్యార్హము అని దోషమును పోగొట్టుట. స్వరూపప్రాప్తమగుట అనగా—భర్తృత్వభార్యాత్వములు పుంస్త్రీత్వములకు సమానమగునటుల భర్తృభార్యాసంబంధము స్వాతంత్ర్యపారతంత్ర్యములకు సమాన మనుట. అన్యార్హ ప్రసంగ అసహనము ఈ సంబంధము.

౫. జ్ఞాతృజ్ఞేయసంబంధమగుటఅనగా—మకారదృశ్యమై ఉకార అర్థానుసంధానఅపేక్షితమై, అచిద్వ్యావృత్తివేషమై ఉండుట. మకారదృశ్యమగుట అనగా—మనజ్ఞానే అనుజ్ఞానవాచియైన మకారము చూపునట్టి జ్ఞాతృత్వమునకు జ్ఞేయము భగవత్ స్వరూపాదులై తోచుట. ఉకారార్థానుసంధానాపేక్షిత మగుట అనగా-ఉకారార్థమైన భర్తృభార్యాసంబంధ అనుసంధానమునకు జ్ఞాతృత్వము అపేక్షిత మగుట. అచిద్వ్యావృత్తివేషమగుట అనగా—ఈసంబంధములను తెలిసికొనుటయు, జ్ఞేయ జ్ఞాతా అగుటయు, జ్ఞేయాధీనము అయి, తత్ ప్రయోజనము అయి, ఉండును యీజ్ఞాతృత్వము అని చూపును యీసంబంధము.

౬. స్వస్వామిసంబంధముఅనగా—నమః శబ్దతాత్పర్యమై మకారార్థ నిబంధన భ్రమనాశకమైస్వాభావికమైఉండుట. నమశ్శబ్ద తాత్పర్యమగుట అనగా—నమశ్శబ్దార్థమైన అహం మమతానివృత్తి, ఫలిత్వ అభిమానిత్వములను స్వగతముకాదు, పరగతము అని తెలిపి, ఫలము కలిగినవాడునునై అభిమానియునైన, ఎంబెరుమానుయొక్క సొత్తు అయి ఉండుట. మకారార్థ నిబంధన భ్రమనాశకమగుట అనగా— మకారార్థమైన జ్ఞాతృత్వ నిబంధనమైవచ్చిన కర్తృత్వభ్రమను పోగొట్టుట. అనగా-పరాధీనమైన స్వరూపముయొక్క గుణవిశేషములను పరాధీనమని స్వాధీరతా ప్రతిపత్తినిపోగొట్టుట. స్వాభావికమగుట అనగా—అహంకారాదులవలె వచ్చినది కాక (స్వత్వమాత్మనిసంజాతమ్ స్వామిత్వం బ్రహ్మణిస్థితమ్) అనునటుల జీవపరులయొక్క స్వస్వామిసంబంధము స్వతఃసిద్ధమై ఉండుట. సొత్తుకు స్వరక్షణకర్తృత్వములేదు అనియు స్వామికి ఇది పని యనియు చూపించుచున్నది యీ సంబంధము.

౭. శరీరశరీరిసంబంధము అనగా— నారాయణ పదములో సమాసవిశేషసిద్ధమై, నమశ్శబ్దార్థ స్వరూప ప్రకాశకమై, సామానాధికరణ్య యోగ్యమై ఉండుట. సమాస విశేష సిద్ధమగుట అనగా—నారాయణపదములో బహువ్రీహి సమాసములో వ్యాప్యమైన నారములు శరీరమై అంతర్వ్యాప్తిచేత వ్యాపకస్వరూపము శరీరిగ తోచుట. నమశ్శబ్దార్థ స్వరూపప్రకాశకమగుట అనగా—నమశ్శబ్దార్థమైన స్వస్వామిసంబంధము గృహక్షేత్రాదిసంబంధమువలెకాక అపృథక్‌సిద్ధమై ఉండును అని చూపుట.

సామానాధికరణ్య యోగ్యమగుట అనగా—స్వరూపభేదముచేత భిన్నప్రవృత్తి నిమిత్తమైన జీవపరస్వరూపము శరీర శరీరియైన ఐక్యముచేత అని చెప్పుట. విశిష్టాద్వైత ప్రకాశకము ఈసంబంధము.

౮. ధార్యధారకసంబంధము అనగా—సమాసాంతరసిద్ధమై, శరీరశరీరిసంబంధైకలక్షణమై, అచిదవిశేష స్థితిహేతువై ఉండుట. సమాసాంతర సిద్ధమగుట అనగా—నారాయణపదములో తత్ పురుష సమాససిద్ధమైన బహిర్ వ్యాప్తిచేత నారపదవాచ్యములు ధార్యములై, అయన పదవాచ్యుడు ధారకుడై తోచుట. శరీరశరీరి సంబంధైక లక్షణ మగుట అనగా—ఆధేయత్వ విధేయత్వ శేషత్వరూపమైన శరీరలక్షణములలోను, ఆధారత్వ విధాయకత్వ శేషిత్వ స్వరూపమైన శరీరిలక్షణములలోను ప్రధానమైన ఆధేయత్వ ధారకత్వ రూపలక్షణము ఒకటైతోచుట. అచిదవిశేషత్వస్థితి హేతువగుట అనగా—(అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి) అని అంతర్వ్యాప్తివలె చేతనస్థితి ప్రధాన మగుటకాక బహిర్వ్యాప్తిచేత చేతనాచేతనములు రెంటియొక్కయు, వ్యవస్థిత స్వరూపస్థితి వ్యాపారములకు కారణమై తోచుట. చిదచిత్ నిత్యస్థితి కారణము యీసంబంధము.

౯. భోక్తృభోగ్యసంబంధము అనగా—చరమ విభక్తిసిద్ధమై పూర్వసంబంధ ప్రయోజనప్రదర్శకమై ప్రతిసంబంధి భోగానురూపమైఉండుట. చరమవిభక్తి సిద్ధమగుట అనగా—ఆయ అను చతుర్థి విభక్తిలో అనన్యార్ హ శేషభూతుడైన మకారవాచ్యునియొక్క సహజశేషవృత్తి తోచుటకు దానిలో కర్తృత్వ భోక్తృత్వములుశరీరియైన పరమశేషికే అయి, శరీరమైన శేషభూతునికి కాదు అని ఉండుట. పూర్వసంబంధ ప్రయోజన ప్రదర్శకమగుట అనగా—సర్పవిషమువలె ధార్యధారకత్వములు నిష్ప్రయోజనము కాకుండ, రసహారసవస్తువవలె ధార్యధారకములకు అనుకూల గ్రాహ్యగ్రాహక రూప ప్రయోజనమును చూపునదిగ ఉండుట. ప్రతిసంబంధి భోగానురూపమగుట అనగా—కైంకర్య ప్రతిసంబంధమైన శేషియొక్క కైంకర్య రసానుభవమునకును కైంకర్యాశ్రియమైన శేషభూతునియొక్క శేషిభోగవిరుద్ధ రసత్వ రాహిత్యత్వమునకు స్థానముగ ఉండుట. శేషిత్వములోను శేషత్వములోను దోషము పోగొట్టుసంబంధము యిది.

రక్ష్యరక్షకసంబంధ జ్ఞానము కలిగినపుడే రక్షకాంతరశంక పోవును. శేషిశేష సంబంధ జ్ఞానము కలిగినపుడే శేష్యంతర శంక పోవును. భర్తృభార్యా సంబంధజ్ఞానము కలిగినపుడే అనన్యార్ హశంక పోవును. జ్ఞాతృజ్ఞేయ సంబంధము కలిగినపుడే జ్ఞేయాంతరశంక వీడును. స్వస్వామిసంబంధజ్ఞానము యేర్పడినపుడే స్వాతంత్ర్యశంక తొలగును. శరీరశరీరి సంబంధ జ్ఞానము కలిగినపుడే స్వరూపైక్యశంక తొలగును. ధార్యధా

రక సంబంధజ్ఞానము కలిగినపుడె ధారకాంతరశంక విడుచును. భోక్తృభోగ్యసంబంధజ్ఞానము కలిగినపుడె భోక్తృత్వశంక పోవును. ఏతావతా ప్రబంధేన—నవవిధ సంబంధమును తెలిసికొని ఆనందించి ఉండవలయును.

పిళ్లైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

నవవిధసంబంధము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

పిళ్లైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

తత్వశేఖరమ్—ప్రథమ ప్రకరణమ్.

అపౌరుషేయమై ప్రత్యక్షాది ప్రమాణములకంటె విలక్షణముగ ఉండు నిఖిలవేద సమూహములకును వేదోపబృంహణములైన స్మృతీతిహాస పురాణములకును వ్యాపారము సకలసంసారిచేతనులకును తత్వజ్ఞానము కలిగించుట.

తత్వజ్ఞాన మనగా, సర్వస్మాత్ పరుడైన నారాయణునికి సర్వప్రకార పరతంత్రులైన సర్వఆత్మలయొక్కయు స్వరూపమునకు అనురూప పురుషార్థమైన కైంకర్యమును ఆటంకపరచుచుండు కర్మసంబంధమును పోగొట్టునట్టి ఉపాయము, తచ్చరణారవింద శరణాగతి అను జ్ఞానవిశేషము.

నారాయణుడు సర్వస్మాత్ పరుడు అగుట యెటు లనగా—పరత్వచిహ్నములయిన జగత్ కారణత్వ ముముక్షూపాస్యత్వ మోక్షప్రదత్వములు యీనారాయణునికే అగుటచేత యితడే సర్వస్మాత్ పరుడు. 'మహోపనిషత్తు, సుబాలోపనిషత్తు, నారాయణోపనిషత్తు, స్మృతీతిహాసపురాణములును (ఏకోహవై నారాయణ ఆసీత్, దివ్యోదేవ ఏకో నారాయణః, అథ పురుషోహవై నారాయణో కామయత, అపఏవ ససర్జాదౌ, నారాయణో జగన్మూర్తిః, విష్ణో స్సకాశా దుద్భూతమ్) అని నారాయణాది దివ్యశబ్దములచేత చెప్పుటచేత యితడె కారణభూతుడు. ఛాందోగ్య, వాజసనేయ, కాషీతకిలలో (సదే్బ్రహ్మ,) యిత్యాది శబ్దములచేత కొన్నివస్తువులను కారణముగ చెప్పినవే అనగా, పశ్వధికరణన్యాయముచేత సామాన్యశబ్దము విశేషపర్యవసాయి అగుటచేత సదాశిశబ్దములును అతనినే ప్రతిపాదించుచున్నవి.

(హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే, ధాతా యథాపూర్వ మకల్పయత్, ప్రజాపతిః ప్రజా అసృజత) అని హిరణ్యగర్భాది విశేషశబ్దములచేత చెప్పుటచేత బ్రహ్మను కారణమని చెప్పుటను కొదువ యేమనగా, అటుల చెప్పకూడదు (యోబ్రహ్మాణం విదధాతి పూర్వం, తత్ర బ్రహ్మా చతుర్ముఖోఽజాయత, నారాయణాత్ బ్రహ్మాజాయతే, ప్రజాపతి రేకపుష్కరపర్ణేసమభవత్, విరాజో అధిపురుషః, యస్నాభిపద్మాదభవన్ మహాత్మా ప్రజాపతిః, బ్రహ్మావై బ్రహ్మాణం పుష్కరేససర్జ, హిరణ్యగర్భం పశ్యతి జాయమానమ్) అని సృజింపబడినవాడు అనియు, (నబ్రహ్మా, బ్రహ్మాదిషు ప్రలీనేషు) అనిసంహరింపబడువాడనియు, (యుగకోటిసహస్రాణి విష్ణుమారాధ్యపద్మభూః, పునః త్రైలోక్య ధాతృత్వం ప్రాప్తవానితి శుశ్రుమ, ప్రజాపత్యం తథాకర్మ పూర్వం మయి నివేశితం, తతో వేదాహృతా స్సర్వే దానవాఖ్యాబలాధికైః, యస్మాదనపరాధస్య శిరశ్ఛిన్నం త్వయామమ) అని సర్వేశ్వరసమారాధనముచేత తనయొక్క పదవి పొందెననియు, అసురుల చేతిలో వేదములను పోగొట్టుకొనెననియు, రుద్రునిచేత పరిభూతుడాయెను అనియు, యితని కర్మవశ్యునిగ చెప్పుటచేత, హిరణ్యగర్భ, ధాతృ, ప్రజాపతి, శబ్దములు అపర్యవసానవృత్తిచేత అయినను, అవయవశక్తిచేత అయినను, నారాయణప్రవృత్తిచేత అయినను నారాయణ వాచకములు.

(నసన్నచాసత్ శివఏవకేవలః, కారణంతుధ్యేయః, సర్వైశ్వర్యసంపన్న స్సర్వేశ్వర శ్శంభు రాకాశమధ్యే ధ్యేయః, అజస్యనాభావధ్యేక మర్పితం, యస్మిన్ విశ్వా భువనాని తస్థుః.) అని శ్వేతాశ్వతర అథర్వశిఖాదులలో రుద్రుని కారణభూతునిగ చెప్పబడెనే అనగా, అదియు అనుపపన్నము.

(బుద్బుదాత్త్ర్యక్షః శూలపాణిః పురుషోజాయత, నారాయణాద్రుద్రోజాయతే, లలాటాత్క్రోధజో రుద్రోజాయత, త్ర్యక్షః ఖండపరశు మజీజనత్, సంవత్సరే కుమారోజాయత, తం ప్రజాపతి రబ్రవీత్, కుమార కిం రోదిషి, యచ్ఛ్రమాత్ తపసోధిజాతోసీతి, సోబ్రవీత్, అనపహతపాప్మాహ మస్మి) యిత్యాదులలో రుద్రుడు పుట్టినపుడె రోదనముచేయగా అతని జూచి బ్రహ్మ నీవెందుకు యేడ్చుచున్నావు అని అడుగగా నేనుపాపిని, నాపాపములు పోవునటుల నాకు నామకరణము చేయవలయును అని అడుగగా నీవు రోదనము చేయుచుండుటచేత నీకు రుద్రుడు అని పేరు ఉండుగాక అని చెప్పగా, నాకు యింకను కొన్ని పేర్లు కావలయునని అడుగగా(భవ,శర్వ, ఈశాన, పశుపతి, భీమ, ఉగ్ర, మహాదేవ.) రూపమైన నామసప్తకమును అష్టమూర్తిత్వమును యిచ్చెనని చెప్పబడినది. ఇదే స్కాంధపురాణములో (ఉన్మత్తవదనుమత్తః ప్రభుః ప్రభవతామపి,రాత్రౌ శ్మశానే పర్యటసీ తత్ కిమేతత్ తవేశ్వర) యిత్యాదుల

చేత శ్మశాన పర్యటనము మొదలైన హీనవృత్తులను నీవనుభవించుటకు కారణమేమని అడుగగా, (అహం శోణిత పంకాల కరాళవదనోంబికే, రౌద్రే ముహూర్తే సంభూతో హరే రోదిమి విస్వరం) యిత్యాదులచేత తన ఉత్పత్తిని రోదనమును నామసప్తక మూర్తిఅష్టకములను పొందిన ప్రకారమును చెప్పి (రౌద్రే ముహూర్తే జాతోహం రౌద్రికర్మా తతో హ్యహం, య ద్భవ త్యుచితం కర్మ పురుషస్య గిరే స్సుతే, తత్తే నావశ్య కర్తవ్యం మృదునా యదివేతరత్, ప్రజాపతేశ్చ కశ్మక్త ఆదేశం కర్తుమన్యథా) యిత్యాదులచేత తనయొక్క నిహీనాచరణహేతువు కర్మమని చెప్పినాడు అని వ్యాఖ్యాతమైనది. ఈస్థలములలో (హరే రోదిమి విస్వరం, తతో మాం పాణినా స్పృష్ట్వా లోకేశః ప్రాహ కేశవః) అని హరికేశవ శబ్దములచేత ఉపక్రమించి ప్రజాపతి శబ్దముచేత ఉపసంహరించుటచేత యీశ్రుతిలో ప్రజాపతి శబ్దము నారాయణ పర్యవసాయిగా కావలసినదేను. మార్కండేయ వైష్ణవ పురాణాదులలో (రుద్ర సర్గం ప్రవక్ష్యామి తన్మే నిగదిత శ్శృణు) అని యీ యర్థము చెప్పబడినది. (అస్యదేవస్య మీఢుషః, మహాదేవ స్సర్వ మేధే మహాత్మా, హుత్వాత్మానం దేవదేవో బభూవ) అని వీనియొక్క స్థానము కర్మాధీనమని చెప్పబడినది. శ్రీవరాహపురాణములో(తవ విష్ణోః ప్రసాదేన మయాత త్రి పురం హతం, తస్య పాపస్య దోషేణ నశక్నోమి విచేష్టితుం) అని త్రిపురదహనముచే గలిగిన పాపము కారణముగ యోగమాయా ఐశ్వర్యనాశము హృదయసంతాపము నిశ్చేష్టత్వములు వీనికి కలిగినవి అనియు చెప్పబడినది. (తతో వాక్యై స్సునిందరిస్య దేవో బాలేందుశేఖరః, శంకర చ్ఛిన్నలింగస్తు కాననేవిచచారహ, ఏవం శాపో యదాస్మాకం తాభ్యాం సక్త స్సుదారుణః, అవశ్య కరణీయం మే తథా కాష్ఠమయం వపుః) అని భృగు తత్పత్నిశాపములచేత ఛిన్నలింగత్వ కాష్ఠరూపము కలిగినదని బ్రాహ్మపురాణములో చెప్పబడినది. వాయవ్యములో (తతోభివ్యాహృతో దక్షో రుద్రిం సోభ్యశపత్పునః, యస్మాత్వం మత్కృతే క్రూరం ఋషీన్ వ్యాహృతవా నసి, తస్మాత్ సార్థం సురైర్యజ్ఞై ర్నత్వా యక్ష్యంతి వై ద్విజాః, హుత్వాహుతిం తవ క్రూరా మపస్పృశ్యంతు కర్మను) అని దక్షశాపముచేత (అపఉపస్పృశతిమేధ్యత్వాయ, నాన్వీక్షేత, యదన్వీక్షేత, చక్షు రస్య ప్రమాయుకం స్యాత్, తస్మా న్నాన్వీక్ష్యః) అని శ్రుతిలోవలె, దక్షశాపముచేత ఇజ్యత్వాది నివృత్తిని చెప్పబడినద. మాత్స్యపురాణములో (యస్మా దనపరాధస్య శిరచ్ఛిన్నం త్వయా మమ, తస్మాచ్ఛాపసమాయుక్తః కపాలీత్వం భవిష్యసి, విష్ణు ప్రసాదాత్సుశ్రోణి కపాలం తత్సహస్రధా, స్ఫుటితం బహుధాయాతం స్వప్నలబ్ధం ధనం యథా) అని బ్రహ్మచేత యితనికి వచ్చిన శాపమును సర్వేశ్వరుడు వీని శాపమును పోగొట్టిన ప్రకారమును చెప్పబడినది. శ్రీవిష్ణుపురాణములో కృష్ణవైభవము తెలియక, తనను ఆశ్రయించిన బాణాసురుని రక్షించుటకై సపరికరుడై

వచ్చి కృష్ణునితో యెదిరించి (జృంభాభిభూతస్తు హరో రథోపస్థ ఉపావిశత్, నశశాక తదా యోద్ధుం కృష్ణే నాక్లిష్టకర్మణా) అని తాను తనపరికరమును జయింపబడి కృష్ణుని రథముక్రింద పడ (కృష్ణకృష్ణ మహాబాహో జానేత్వాం పురుషోత్తమం) అని పిమ్మట కృష్ణవైభవము తెలిసికొని బాణాసురునియొక్క ప్రాణప్రదానార్థముగ కృష్ణుని ప్రార్థించెననియు శ్రీవిష్ణుధర్మోత్తర శ్రీరామాయణములలో (విష్ణోరాధిక్య మన్విచ్ఛన్ స్తస్యమాయా విమోహితః, కృతవానస్మి దేవేశ దేవవాక్యేన విగ్రహం)అని భగవన్మాయా విమోహితుడై కృష్ణునితో యెదిరించి (ఆరోపితుం నమేశక్తిః సర్వయత్నేన చాభవత్) అని వానిచేతిలో ధనుస్సును వంచి అల్లెత్రాడు సంధించుటకు వలనుపడక (తదాతు జృంభితం శైవం ధను ర్భీమపరాక్రమం, హుంకారేణ మహాదేవ స్తంభితోఽథ త్రిలోచనః) అని విల్లు విరిగిపోయి తాను హుంకారాభిభూతుడై (తతశ్చగతమోహేన మయా జ్ఞాతో హరిః పరః, జ్ఞాత్వా విసృష్టచాపేనస్తుతిశ్చ భగవాన్ స్తదా) అని పిమ్మట తెలివి వచ్చి స్తోత్రముచేసె ననియు, వీనియొక్క అజ్ఞాన అశక్తులు చెప్పబడినవి. వృకాసురుడు రుద్రుని ఆరాధించి నేను యెవనితలమీద చేయిపెట్టిన వానితల శతధా పగిలిపోవలయునని కోరగా, యితడు అటులనే వరమీయగా, అనంతరము (స తద్వర పరీక్షార్థం, శంభోర్మూర్ధ్ని కలాసురః, స్వహస్తం ధాతుమారేభే సోఽబిభ్యత్ స్వకృతాచ్ఛివః, తేనోపసృష్ట స్సంత్రిస్త ఉపధావన్ సవేపథుః, యావదన్తం దివో భూమేః కాష్ఠానాం అధరాభువః) అనునటుల అతడు దాని పరీక్షించుటకై యితని తలను ముట్టుటకు యత్నించగా శోకభీతుడై యితడు పరుగెత్తగా వాడు వెంటతగిలితరుమగా, పరుగెత్తి గతిలేక శ్రీవైకుంఠము చేరగా, సర్వేశ్వరుడు యితని దుఃఖమును జూచి వీరిద్దరిమధ్య ఆవిర్భవించి వృకాసురునిజూచి యితడు భ్రాంతుడు అబద్ధముతప్ప సత్యము పలుకడు, నీతలనె నీవుముట్టుకొని నిజానిజమును పరీక్షించరాదా అనగా ఆరాక్షసుడు తనతలనే స్పర్శించి చచ్చిక్రిందపడెను అని శ్రీభారతములో (వృకాసురాయ గిరిశో వరం దత్వాథ సంకటం) అన ప్రారంభించి యితడు ఆపన్నుడైన ప్రకారమును యితని అజ్ఞాన అశక్తులు చెప్పబడినవి. అంధకాసురుని నిరసించుటకొరకై మాతృగణములను సృష్టించగా (త్రైలోక్యే భక్ష్యమాణేతు తథా మాతృగణేనవై, నృసింహమూర్తిం దేవేశం ప్రదధ్యౌ భగవాన్ శివః) అనిఆమాతృగణములచేత హింసింపబడి తనచేత వాని శాంతపరచుటకు శక్తిలేనందున సర్వేశ్వరుని ధ్యానముచేయగా అతడు శమింపచేసెనని మాత్స్యపురాణములో యితనియొక్క అజ్ఞాన అశక్తులు చెప్పబడినవి. ఏతావతా ప్రబంధేన యిటుల సృజ్యత్వ సంహార్యత్వ కర్మవశ్యత్వములను చెప్పుటచేత యితనికి కారణత్వము అన్వయించదు. అందుచేత హిరణ్యగర్భాది శబ్దములవలె శివ శంభు ఆది శబ్దములు నారాయణపరములు. శివుడు అనుట సర్వప్రకారశుద్ధుడు అనుట. శివశబ్దము (శివమస్తు సర్వ జగతాం, శివాస్తే సంతు పంథానః, శివం కర్మాస్తు) అని శుద్ధిమాం

గల్య గుణవిశిష్టవస్తువులలోను ప్రయుక్తము. శంభు అని ద్రుహిణుని సహా చెప్పును.
(సర్వ శ్శర్వ శ్శివ స్థాణుః స్వయంభూ శ్శంభురాదిత్యః) అని గుణ వివక్షతచేత యివి
నారాయణుని విషయములో ప్రయుక్తములు (యాని నామాని గౌణాని) అనుటచేత
యివి యౌగికములు. నారాయణశబ్దము రుద్రుని చెప్పదు. ఇది అనేక ఉపనిషత్తులలోను
అనేకతడవలు చెప్పబడినది శివశబ్దమునకు అటుల లేదు. (అజస్యనాభావధ్యేక మర్పితం)
అనుచోట అర్పితం అనుట ఆవిర్భూతం అనుట. ఏకమ్ అనుట పుష్కరమును. (అజస్య
నాభావధ్యేకం యస్మిన్ విశ్వం ప్రతిష్ఠితమ్, పుష్కరం పుష్కరాక్షస్య తస్మై పద్మా
త్మనే నమః) అని మహాభారతములో వ్యాఖ్యానమైనది. (బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాస్తే
సర్వే సంప్రసూయన్తే) అని వీరితోడ నారాయణుడు జన్మించినాడనియు శ్రీరామాయ
ణములోను లైంగాద పురాణములలోను భృగుశాపముచేత యితనికి దుఃఖానుభవముకలి
గినదని చెప్పుటచేత యితనికి కర్మవశ్యత్వము కలదే యనగా, అటుల చెప్పకూడదు.
(బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాస్తే) అనుచోట యితడు వారివలె పుట్టినాడు అనుటకాదు.
(రక్షార్థం సర్వభూతానాం విష్ణుత్వ ముపజీజివాన్) అనునటుల రాఘవ యాదవ సజా
తీయుడైనటుల బ్రహ్మరుద్ర సజాతీయుడై విష్ణువై వచ్చి అవతరించిన ప్రకారమును
చెప్పినది. (అజాయమానో బహుధా విజాయతే) అని శ్రుతియే కర్మనిబంధనమైన జన్మ
మును నిషేధించి ఐచ్ఛికమైన జన్మమును విధించినది. (ఏష సర్వభూతాంతరాత్మా అప
హత పాప్మా, సఏషసర్వేభ్యః పాపేభ్యః ఉదితః, అస్యదేవస్య మాహాత్మ్యం మహి
మానం చనారద, శుభాశుభైః కర్మభిర్యోనలిప్యేత కదాచన, ససర్వభూతప్రకృతిం, శు
భాశుభై ర్వినిర్ముక్తం ఊర్మిషట్కాత్ పరః ప్రభుః, తం వైద్య మమలం విష్ణుం సదా
ధ్యాయన్ విముచ్యతే) అని యితని అకర్మవశ్యునిగ చెప్పబడినది. (సర్వావస్థాసువైవి
ష్ణోఃజననం స్వేచ్ఛయైవతు, జనకౌస్త్రచ్ఛలేనైవ మవతీర్ణోపి లీలయా)ఇత్యాదులచేత లైం
గాదులలో భగవదవతారము ఐచ్ఛికం అని చెప్పబడినది. శ్రీవిష్ణుపురాణములో (దేవతిర్య
జ్మనుష్యేషు శరీరగ్రహణాత్మికా-లీలేయం సర్వభూతస్య తవచేష్టోపలక్షణా, నాకార
ణాత్ కారణాద్వా కారణాకారణాన్నచ, శరీరగ్రహణంవ్యాపినధర్మత్రాణాయ కేవల
మ్, ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః, సమస్తశక్తిరూపాణితత్ కరోతి జనేశ్వర, దేవ
తిర్యఙ్మనుష్యాఖ్యా చేష్టావంతి స్వలీలయా, జగతా ముపకారాయ న సాకర్మనిమిత్తజా)
అని జగద్రక్షణార్థమై యిచ్ఛచేత అవతరించినాడు, ఋషిశాపమును సర్వమర్యాద స్థా
పనార్థముగ తాను అనువర్తించుట మాత్రమేగాని ఆదికారణము కాదు అని చెప్పబడి
నది (అజోపి సన్ అవ్యయాత్మా భూతానా మీశ్వరోపి సన్, ప్రకృతిం స్వా మధి
ష్ఠాయ సంభవామ్యాత్మమాయయా, యదాయదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత, అ
భ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజా మ్యహం, పరిత్రాణాయ సాధూనాం వినా
శాయచ దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే, జన్మకర్మ

చ మే దివ్యం) అని అతడు అనతిచ్చినాడు కదా. లైంగాది పురాణములలో క్షేత్ర ప్రకృతి యోని శక్తి మాయా శబ్దములచేత రుద్రునికంటె నారాయణునికి చెప్పిన గుణభావము, రుద్రాదుత్పత్తి, మూర్తిత్రయాతీత సదాశివ పారమ్యము మొదలైనవి ప్రత్యక్ష శ్రుతివిరోధముచేతను సర్వగ్రంథములలో పరస్పర విరోధముచేతను భ్రాంతిపరికల్పితములు. బ్రహ్మరుద్రులయొక్క జన్మములు స్వేచ్ఛచేత కాకూడదా అనగా అటుల చెప్పుటకు వీలుపడదు. (ఆబ్రహ్మస్తంబపర్యంత జగదంతర్వ్యవస్థితాః, ప్రాణినః కర్మజనితసంసారవశవర్తినః, విష్ణోర్మాయా మహావర్త మోహాంధతమసావృతాః) అని వీరిని కర్మపరతంత్రులుగ చెప్పుటచేత. ఇటుల నారాయణుడే కారణభూతుడు అని యీ యర్థమునకు న్యాయము అనవసరముగునటుల, అనంతశాఖ నిఖిలవేద నిగమనమై, ఉపాసుర విధి విధురమై, సమస్త పరపదోపాస్య విశేషనిర్ణాయకమై, నిఖిలవేదాంత నిర్వాహకమై ఉండు నారాయణానువాకము సర్వవేదాంతములలోను పరంబ్రహ్మ పరంతత్వ పరమాత్మ పరంజ్యోతిః పరాయణ పురుషాక్షరాచ్యుత విశ్వాత్మ శివశంభు ప్రముఖ శబ్దములచేత నిర్దిష్టమైన వస్తువును ఆశబ్దములచేత అనువదించి నారాయణుడు అని విశేషించి (స బ్రహ్మ సశివః) అని కార్యత్వేన సంప్రతిపన్నుడైన ఇంద్రునితోడ బ్రహ్మరుద్రులను సహపఠించి యితనికి కార్యభూతుడు అగుననియు చెప్పబడినది. కాగా యిటుల న్యాయస్వభావముచేతను, న్యాయనిరపేక్షముగ శ్రుతియే విశేషించుటచేతను, (సనో హరిః) అని హరిశబ్దముచేత ఉపసంహరించుటచేతను, బ్రహ్మరుద్రాదులకు సృజ్యత్వ సంహార్యత్వ కర్మవశ్యత్వములను చెప్పుటచేతను, నారాయణుడే కారణభూతుడు. (ఏన జాతాని జీవంతి, ఏష భూతపాలః, పరిత్రాణాయ సాధూనాం, నహి పాలన సామర్థ్యమృతే సర్వేశ్వరం హరిం, సఏవ పాతి) అనునటుల స్థాపకుడును యితడే. (యత్ప్రయంత్యభిసంవిశన్తి-యేనేదం విశ్వం పరిభూతం యదస్తి, యస్య బ్రహ్మచ క్షత్రంచ ఉభేభవత ఓదనం-మృత్యుర్యస్యోపసేచనమ్, గృహే సంహార సమయే జగదౌదుంబరాండవత్, లీలయా యస్తు భగవాన్ తంగచ్ఛ శరణం హరిం, సంభక్షయిత్వా) అనునటుల సంహర్తయు యితడే రుద్రుడు సంహర్త అనుట ఉభయవాది సిద్ధమై యుండగా, యితడే సంహర్త యనుటకు కారణ మేమనగా (కల్పాంతే రుద్రరూపీ యో గ్రసతే త్వఖిలం జగత్, తదంతం పురుషం విష్ణుం ప్రణతోస్మి జనార్దనమ్, సృష్టి స్థిత్యంతకరణీం బ్రహ్మ విష్ణు శివాత్మికాం, సఏవ సృజ్యస్సచ సర్గకర్తా, సఏవ పాత్యత్తిచ పాల్యతేచ) అనునటుల రుద్రాంతర్యామియై నిలిచి యితడే సంహరించుచున్నాడు. కనుక యితడే జగజ్జన్మాది కారణభూతుడు.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్వశేఖరము—ప్రథమ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

తత్వశేఖరమ్—ద్వితీయ ప్రకరణమ్.

(యతో వా ఇమాని భూతాని జాయంతే-తద్విజిజ్ఞాసస్వ, అసద్వా ఇదమగ్ర ఆసీత్, రసహ్యేవాయం లబ్ధ్వానందీ భవతి - తమేవమ్ విద్వానమృత ఇహ భవతి, భిద్యతే హృదయ గ్రంధిః, త్వామారాధ్య పరంబ్రహ్మ యాతా ముక్తిం ముముక్షవః, వాసుదేవ మనారాధ్య కో మోక్షం సమవాప్నుయాత్, సంసారార్ణవ మగ్నానాం విషయాక్రాంతచేతసాం, విష్ణుపోతం వినా నాన్యత్ కించిదస్తిపరాయణమ్, సంసారసాగరం ఘోరం, సమస్తజగతో మూలే యస్యభక్తి స్థిరాత్వయి, ధర్మార్థకామైః కింతస్య ముక్తిస్తస్య కరో స్థితా)

ఇత్యాదులచేత కారణవస్తువే ఉపాస్యము మోక్షప్రదము ముక్తప్రాప్యము అనుటచేత ముముక్షూపాస్యుడును మోక్షప్రదుడును ముక్తప్రాప్యుడునుయితడే. అయితే ఛాందోగ్యదహరవిద్యలోను, తైత్తిరీయ దహరవిద్యలోను, బృహదారణ్యములోను, అధర్వశిఖలోను, (దహ్రోస్మిన్నంతర ఆకాశః, తస్మిన్ యదంతస్తదన్వేష్టవ్యం) అనియు (గగనం విశోకస్తస్మిన్యదంతస్తదుపాసితవ్యం) అనియు (య ఏషోంతర్హృదయ ఆకాశః, తస్మిన్ శేతే, సర్వస్యవశీ, సర్వస్యేశానః) అనియు (శంభురాకాశమధ్యే ధ్యేయః) అనియు, ఆకాశశబ్దముచేత నారాయణుని చెప్పి, దానికి పిదప శంభు శివ ఈశానమహేశ్వర శబ్దములచేత రుద్రుని ఉపాస్యముగ చెప్పినది. (సర్వాణి రూపాణి విచిత్య ధీరః, నామాని కృత్వా) అని నారాయణునికి అసాధారణమైన నామ రూప కర్తృత్వమును (ఆకాశో హవై నామరూపయోః నిర్వహితా) అని చెప్పుటచేత ఛాందోగ్య దహర విద్యలో ఆకాశశబ్దము నారాయణపరము. దానితో యేకార్థముగ కావలసి ఉండుటచేత అటుల లేనపుడు ఆకాశ గగన శబ్దములు నారాయణ పరములు. అధర్వశిరస్సులో నాలుగు ఖండములచేత రుద్రునియొక్క సర్వైశ్వర్యములుచెప్పి, అయిదవ ఖండముచేత (తమాత్మస్థం యేనుపశ్యంతి ధీరా స్తేషాం శాంతి శ్శాశ్వతీ) అని హృదయాంతర్వర్తియైన రుద్రోపాసనమును దానికి ఫలము మోక్షమనుటయు, (తస్య భస్మ గృహీత్వావిమృజ్యాంగాని సంస్పృశేత్, తస్మాత్తమేతత్పాశుపత పాశవ్యమోక్షాయ) అని పాశుపతవ్రతమును చెప్పుటచేత ఉపాస్యత్వ మోక్షప్రదత్వములు కంఠోక్తము. శ్వేతాశ్వతరోపనిషత్తులో (తతోయదుత్తరతరం) అని నారాయణునికంటె పరత్వమున్ను (ఏనం విదురమృతాస్తే భవంతి) అని మోక్షప్రదత్వమున్ను చెప్పబడినది. (తస్మాత్సర్వగత శ్శివః) అనుటచేత యిదే రుద్రపరమనుట సిద్ధము. (రుద్రస్తారకం

బ్రహ్మవ్యాచష్టే, తేనాసావమృతీ భూత్వా మోక్షీ భవతి) అను జాబాలి శ్రుతిచేతను మోక్షప్రదత్వము కంఠోక్తమ్. శ్రీరుద్రత్వరిత పంచరుద్ర పంచబ్రహ్మ తంత్రములచేతను రుద్రవైభవము చెప్పబడినది. అందుచేత రుద్రుడే ఉపాస్యుడుగను మోక్షప్రదుడుగను కాడో అనగా అది అనుపపన్నము. చాందోగ్యదహర విద్యలో (కింతత్ర విద్యతే, యదన్వేష్టవ్యం) అని శ్రుతియే చోద్యముచేసి (తస్మిన్ కామా స్సమాహితాః, ఏష ఆత్మా అపహతపాప్మా) ఇత్యాదులచేత దహరాకాశములో ఉపాస్యముగా చెప్పుటకు అపహతపాప్మత్వాది గుణములు అని సమాధానము చెప్పబడినది. తైత్తిరీయ విద్యావాక్యము దీనితో యేకార్థము. (యః) అని అకారవాచ్యుని చెప్పుటచేత మహేశ్వర శబ్దము అవయవశక్త్యా సర్వనియంతా అయిన నారాయణుని చెప్పుచున్నది. (అకారో విష్ణు వాచకః) అనుటచేత అకారవాచ్యుడు నారాయణుడు. బృహదారణ్యకములోను అథర్వశిఖలోను చెప్పబడిన ఆకాశశబ్దము పరమపురుష పరముకాదు. సర్వప్రసిద్ధ ఆకాశ పరము. దహరాకాశాదులవలె పురుషోత్తమునికి అసాధారణమైన ధర్మము లేనందున. ఇచట యీశాన శంభు శివశబ్దములు వశిత్వ జగత్కారణత్వాది పరమాత్మసాధారణ ధర్మసంబంధముచేత (ఈశానః ప్రాణదః, స్వయంభూ శ్శంభుః, సర్వ శ్శర్వ శ్శివః) అను శబ్దములతో పర్యాయములు. (కారణంతు ధ్యేయః) అనువాక్యము కారణత్వ ధ్యేయత్వములు రెంటిని విధించుచున్నది. ఈరెంటిని విధించునపుడు వాక్యభేద ప్రసంగము వచ్చును. అనువదించునపుడు అన్యతః ప్రసిద్ధమును అనువదించవలసి యుండుటచేత కారణవాక్యములలో కారణభూతుడుగ చెప్పిన నారాయణుని అనువదించి తద్ధ్యానమును విధించుచున్నది.

అథర్వశిరసు ప్రథమఖండములో (అహమేకః ప్రథమ మాసమ్ వర్తామిచ భవిష్యామిచ, నాన్యః కించిన్ మత్తో వ్యతిరిక్తః) ఇత్యాదులచేత రుద్రునికి విశ్వైశ్వర్యము చెప్పబడినది. (మత్త స్సర్వ మహం సర్వ మహం మనురభవం సూర్యశ్చ ప్రాణోస్మిప్రజాత్మాతః మామాయు రమృత మిత్యుపాస్యః) అని ప్రహ్లాద వామదేవేంద్రాదులవలె పరమాత్మ భావనా ప్రకర్ష బలముచేత అని అనుటలో (సోంతరాదంతరం ప్రావిశత్) అని శ్రుతి తానే చెప్పినది. ద్వితీయ ఖండములో చెప్పిన దేవవాక్యము రుద్రవాక్యానువాదమగుటచేత తద్వాక్యతుల్యము. తృతీయ చతుర్థ ఖండములు ఓంకారాది ప్రణవనామములను, తన్నిర్వచనములను చెప్పుచున్నవి. కనుక, ఆశబ్దములు రుద్రపరములు కావు. ప్రణవవాచ్య నారాయణ పరములు పంచమ ఖండములో రుద్రోపాసనము మధువిద్యలో చెప్పిన ఆదిత్యోపాసనమువలె పరమాత్మోపాసనము. దీనిలో చెప్పిన భస్మ స్పర్శనము, సౌత్రామణిలో చెప్పిన సురాగ్రహణము, సర్వక్రతుసాధారణముకానట్టుల సర్వోపాసన సాధారణముకాదు. ఛాందోగ్యాదులలో (అసద్వా ఇద మగ్రఆసీత్) యిత్యా

దులలో పరమతోపన్యాసము చేసినటుల యిచటను పరమతోపన్యాసము చేయుచున్న
ది లైంగములో నగ్నాది ధర్మాంగముగ చెప్పుటచేతను, అథర్వశిరస్సులో చెప్పిన మం
త్రములు భస్మధూళనములో వినియోగించుటచేతను, అథర్వశిరస్సులోను లైంగములో
ను చెప్పిన పాశుపతవ్రతము యేకమగుటచేతను (అద్వైదశార్థసంయుక్తం గూఢం ప్రాజ్ఞ
వినిందితం, వర్ణాశ్రమకృతై ర్ధర్మైః విపరీతం క్వచిత్సమమ్) అని లైంగములో అవై
దికముగ చెప్పుటచేతను, అథర్వశిరస్సులో అధికార శ్రవణముచేత అవిశేషేణ సర్వాధి
కారత్వము ప్రాప్తముగ శ్రీవరాహ,ఆదిత్యపురాణములలో వేదబాహ్యాధికారమని సంకో
చించుటచేతను (భస్మచ్ఛన్నో భస్మశయ్యాశయానః) అని కొందరుచెప్పిరి. తాతపములో
ధర్మశాస్త్రములోను మహాపాతక నివర్తకముగ చెప్పిన భస్మోధూళనం ప్రాయశ్చిత్తవిష
యమగుటచేతను లోక ప్రసిద్ధిచేతను యిదిఅవైదికమని కొందరనిరి. శ్వేతాశ్వతరములో
నారాయణాత్పరత్వమును మోక్షప్రదత్వమును చెప్పుచున్నదనుటఅనుపపన్నము.(వేదాహ
మేతం) అని ప్రారంభించి (నాన్యః పంథా)అని మహాపురుష వేదనము మోక్షసాధనమని
యు తదతిరిక్త ఉపాయము లేదనియు (యస్మాత్పరం నాపరం) ఇత్యాదులచేత ప్రస్తు
తపురుషుడే పరతత్త్వము, తద్వ్యతిరిక్తులందరు తగ్గినవారు అనిచెప్పి అనంతరము వేఱొక
వస్తువును పరమనియు, మోక్షప్రదమనియు చెప్పుట ప్రతిజ్ఞా హేతువిరోధముచేత అసం
గతమగుటచేత (మహాన్ ప్రభుర్వై పురుష స్సత్త్వ స్యైష ప్రవర్తకః)అని ప్రస్తుతుడైన
మహాపురుషుని సత్త్వప్రవర్తకుడు అని చెప్పుటచేతను సత్త్వప్రవర్తకుడు విష్ణువు అనుట
(అథయోహవై ఖలు ఏషవాస్యసాత్త్వికాంశః సోసౌ బ్రహ్మచారిణో యోయం విష్ణుః)
అను మైత్రావరుణోపనిష త్సిద్ధమగుటచేతను. శ్రీపురుషసూక్త నారాయణానువాక ప్ర
భృతులలో చెప్పిన సర్వాననత్వాదులను (సర్వానన శిరోగ్రీవః) యిత్యాదులలో చెప్పు
టచేతను యీప్రకరణము నారాయణపరము. (తతో యదుత్తరతరం) అనుటలో తత్
శబ్దము హేతుపరము. ఇత్యాదులలో చెప్పుట మోక్షప్రదత్వమును కాదు, జ్ఞానోపదే
ష్టృత్వము నే. (సనో దేవ శ్శుభయా స్మృత్యా సంయునక్తు) అనుటలో చెప్పుటయు
జ్ఞానప్రదత్వము నే. (ఉపాయోస్తి హరే స్మృతౌ, ఈశ్వరాత్ జ్ఞానమన్విచ్ఛేత్) ఇత్యా
దులచేత రుద్రునియొక్క జ్ఞానోపదేష్టృత్వము, నారాయణునియొక్క మోక్షప్రదత్వ
ము సిద్ధము. (తస్యైవతు ప్రసాదేన విష్ణుభక్తిః ప్రజాయతే) అని రుద్రుడు భగవత్భక్తిని
కలుగచేయును. అందుచేతనేకదా, రుద్రభక్తుడైన బాణాసురుడు (నిర్వైరితాచవిబుధైః
విష్ణుభక్తి రనుత్తమా, వాసుదేవాత్తు మరణం కల్పాంతే కుపితాత్పునః) అని రుద్రునివ
ద్దనే భగవద్భక్తిని అపేక్షించి, రుద్రాదులను పరత్వచిహ్నమైన జగత్ కారణత్వ, ము
ముక్షూపాస్యత్వ, మోక్షప్రదత్వములు లేనందున ప్రబల శ్రుత్యంతర విరోధముచేతను
అగ్నిశయనాదులలో వినియుక్తములగుటచేతను రుద్రపరత్వమును చెప్పవు. అందుచేత

రుద్రునికి ఉపాస్యత్వ మోక్షప్రదత్వములు అన్వయించవు. మరియు, (యే స్వధర్మస్థితా వర్ణావిప్రాద్యాః కురునందన, వికర్మనివర్తంతే ప్రీతిమాం స్తేషు కేశవః, బ్రహ్మచారీ గృహస్థాద్యాః తస్మాత్ ప్రియత్వం కృష్ణస్య యేషాం నివృత్తిః పారిక్యేనేదాప్రమాం స్మృతాః పరద్రవ్యేషు జాత్యంధాః పరదారే ష్వపుంసకాః, పరవాదేషు యే మూకాః తేసర్వే దయితా మమ, శ్రుతిస్మృత్యుదితంకర్మ, ద్వివిధో భూతసర్గోయం, దేవ ఆసుర ఏవచ. విష్ణుభక్తిపరో దేవో విపరీత స్తథాసురః, శ్రుతిస్మృతిః మమైవాజ్ఞా) అనునటుల శ్రీవిష్ణుధర్మవచనములచేతను (దైత్యానాం బహుమానిత్యం మాత్సర్య మమ సత్క్రియా, నిందానిందంతి శాస్త్రిణాం హరిభక్తిరనూపమా) అను శ్రీవామన పురాణ వచనములచేతను (సురపతి రసురై స్సదాభియుక్తః, పశుపతి రప్యవనీత భృత్యవర్గః, సురగురురదృఢప్రసాదకర్తా హరిచరణౌ స్మరణాపవర్గహేతుః) అను శ్రీనారసింహ పురాణ వచనముచేతను, (విష్ణుభక్తిసమాయుక్తాన్ శ్రౌతస్మార్తప్రవర్తకాన్, ప్రియోభవతియో దృష్ట్వా వైష్ణవో సౌ ప్రకీర్తితః) అను లైంగవచనముచేతను, (యేచ వేదవిదో విప్రాః, మహాత్మానస్తుమాం పార్థ) అను మహాభారతవచనముచేతను, భగవద్ భక్తులు సత్వప్రకృతులై వైదికులై ఉండువారు అనుట సిద్ధము. రుద్రభక్తులు తమఃప్రకృతులై అవైదికులై ఉందురు అనుట సిద్ధము. (వాసుదేవపరా యత్ర వేదమార్గానుసారిణః, రుద్రభక్తాస్త్రియీ బాహ్యాః భస్మోద్ధూళనవిగ్రహాః) అను లైంగవచనముచేతను రుద్రభక్తులకు లక్షణము భస్మోద్ధూళనము అనుట సిద్ధమైనది. భస్మోద్ధూళనమే (తస్మాత్సర్వప్రయత్నేన భస్మోద్ధూళనవిగ్రహాః, జటినో ముండినశ్చైవ నగ్నానానాప్రహారిణః, జటిలా ముండితావాపి) అని లైంగములోను మహాభారతములోను రక్తత్వాది ధర్మసహచరితముగ చెప్పుటచేతను, (నభశ్మకేశతుషక పాలమేధ్యాన్యధితిష్ఠేత్)అని నిషేధ ద్రవ్యములతో చేర్చియుండుటచేతను భస్మము అశుద్ధద్రవ్యమగుటచేతను, (నగ్నంవా అనుపనీతంవావిప్రం దృష్ట్వా ప్రమాదతః మృద్భిః ద్వాదశభిః స్నాత్వావాసోభి స్సహశుధ్యతి, తస్మాదేతాన్ నరోనగ్నాన్ త్రయీ సంత్యాగదూషితాన్, సర్వదా వర్జయేత్ప్రాజ్ఞ ఆలాప స్పర్శనాదిషు) అని నగ్నత్వములు వేదబాహ్యము లగుటచేతను (త్రిపుండ్రధారిణో నిత్యం భస్మోద్ధూళనతత్పరాః భవిష్యథ్వం త్రియీబాహ్యాః మిథ్యాజ్ఞానప్రలాపినః, ఋషీణాం మాయయా సర్వంఇతి సంచింత్య మత్రివై శశాపతాం జటామృత్యా దుష్టవ్రితపరాం స్తదా) అను ఆదిత్యపురాణ శ్రీవరాహపురాణము వచనములచేతను వేదబాహ్య లక్షణమని చెప్పబడినది. ఇటుల వేదబాహ్య లక్షణములుగల తామస పురుషులచేత సేవింపతగిన వాడైనందునను, అజ్ఞానాదికార్యములచేతను దేవత్వముచేతను రుద్రునికి సకృత్ గుణము ఉండినను [నతదస్మి పృసిద్ధంవా) అని గుణత్రయ వశ్యుడగుటచేతను, తమోగుణము కలిగి ఉండుటచేతను, అదే బ్రహ్మములకును ఉండినను,

వారికంటె యితనికి అధికముగ ఉండుటచేతను, అపేక్షితమైన తామసత్వవ్యపదేశము యుక్తమగుటచేతను, తానును తామసపురుషు డగుటచేతను, సాపేక్షత్వసూచకములైన జటాచర్మవసనాది సాధక కర్మములతో కూడి ఉండుటచేతను, రుద్రునికి ఉపాస్యత్వాదులు అన్వయించవు. శ్రీపురుషసూక్త ప్రక్రియచేతను నారాయణునియొక్క కారణచిహ్న ముముక్షూపాస్యత్వ మోక్షప్రదత్వాదులు సిద్ధము. ఇతనికి అసాధారణములైన వాహనాయుధ నామస్మృతులతో అన్యతిమ సంకీర్తన లేనందునను, యీశాన పదము లభించుటచేతను నారాయణ పరము కాదనినచో అది అనుపపన్నము.(సహస్రశీర్షా)యిత్యాదులను చెప్పుటచేతను. అవి అతనికి అసాధారణమనుట నారాయణానువాక సిద్ధములగుటచేతను లక్ష్మీపతిత్వ చిహ్నముచేతను, నారాయణప్రతిపాదకసుబాలోపనిషత్తులో (పురుష ఏ వేదం) అని పురుషసూక్తవాక్యముచేత ముగించినందునను, అథర్వణములో (వైష్ణవయాం పురుషసూక్తం)అని వైష్ణవమహాశాన్తి మంత్రముగ వినియోగించుటచేతను, ఛాందోగ్యములో (ఏషావై వైష్ణవీనామసాహితా) అనుటచేతను, భగవత్ సమారాధన రూపకర్మములలో బోధాయన ప్రభృతి పరమఋషులచేత వినియుక్తములగుటచేతను, (పురుషస్య హరేః సూక్తం స్వర్గ్యం ధన్యం యశస్కరం) అను శౌనక వాక్యముచేతను, అనేకచోటులలో యీశానశబ్దము నారాయణశబ్దమువలె సంజ్ఞ కాదు. (అమృతత్వస్యేశానః) అనుటచేత పురుషశబ్దము నారాయణునకే రూఢి. చేతనసామాన్యవాచి మాత్రముగ ప్రయోగింపబడినవి కావు. సాల పాదపాది శబ్దములవలె సామాన్య విశేషవాచిగా ఉండును. ముండోపనిషత్తు మొదలైన అనేక ఉపనిషత్తులచేతను (పురుషః పుండరీకాక్షః ద్విర్ ద్వాదీశేభ్యః తత్త్వేభ్యః ఖ్యాతోయం పంచవింశకః—పురుషో వాసుదేవశ్చ పరమాత్మేతి చోచ్యతే, విద్యాత్తు పురుషంపరం) ఇత్యాది ఉపబృహ్మణములచేతను (అథాతో మహాపురుషస్య అహరహః పరిచర్యా విధిం వ్యాఖ్యాస్యామ) అను బోధాయన వచనముచేతను, (పరమ పుమానివ పదం పతతాం) అను అర్వాచీన ప్రసిద్ధిచేతను, పురుషశబ్దము నారాయణ పరమనుట సిద్ధము. (తత్ పురుషాయ విద్మహే, మహాదేవాయ ధీమహి, పురుషోవై రుద్రః) ఇత్యాదులచేత రుద్రుని పురుషశబ్దముచే చెప్పబడలేదా అనగా, ఆయాస్థానములలో సామతయా ప్రయుక్తమగుటకాదు. సంస్కార్యత్వ హేతువైన పరమాత్మ ప్రకారత్వమునుపట్టి త్రిపురదహన పరాక్రమాది గుణయోగాదులచేత ప్రయుక్తమైనది. ఏతావతా ప్రబంధేన—ఇటుల, పరత్వచిహ్నములైన కారణత్వ ముముక్షూపాస్యత్వమోక్షప్రదత్వములు ఉండుట నారాయణునికే అగుటచేత (సర్వేవేదా యత్పద మామనంతి, సర్వేవేదా యత్రైకం భవంతి,వచసాం వాచ్యముత్తమమ్, యచ్ఛందసాం ఋషభో విశ్వరూపః) అని వేదమే తనకు ప్రతిపాద్యుడు నారాయణుడు అనుటచేతను, (వేదైశ్చసర్వై రహమేవ వేద్యః) అని నేనే

వేదప్రతిపాద్యుడు అని అతడే చెప్పుటచేతను, (నారాయణపరా వేదాః, వేదే రామాయణే పుణ్యే భారతే భరతర్షభ - ఆదౌ మధ్యే తథాంతేచ విష్ణు స్సర్వత్ర గీయతే, ఏవమేకే వదంత్యగ్ని మరుతోన్యే ప్రజాపతిం-ఇంద్రమేకే పరే ప్రాణం పరంబ్రహ్మచ శాశ్వతం) అని యిటుల ఋషులు చెప్పుటచేతను, (ఆలోడ్యసర్వశాస్త్రాణి విచార్యచ పునఃపునః, ఇదమేకంసునిష్పన్నం ధ్యేయో నారాయణస్సదా, తత్వజిజ్ఞాసమానానాం హేతుభి స్సర్వతోముఖైః, తత్వ మేకో మహాయోగీ హరిర్నారాయణః పరః, శ్రూయతాంతు నరవ్యాఘ్ర వేదవేదాంతనిశ్చయం, యజ్ఞేశో యజ్ఞపురుషః పుండరీకాక్ష సంజ్ఞితః, యస్స విష్ణు పరంబ్రహ్మ యతో నావర్తతే పునః విష్ణురేవ పరంబ్రహ్మ త్రివేదమిహ పఠ్యతే, సదేవ పుండరీకాక్ష స్స్వయం నారాయణః పరః) అని ప్రమాణ తర్కములనుపట్టి ఆలోచించినవారు యితడే పరత్వమని నిర్వహించుటచేతను, యిది తప్ప బ్రహ్మవిష్ణుశివులు యీముగ్గురిలోను అధికుడు యెవడనివిచారించుటకు పంపబడిన భృగుమహర్షి వారిని పరీక్షించి (తస్మిన్ శమ్యాథమునయో విస్మితాముక్త సంశయాః-భూయాం సంశ్రద్ధధు ర్విష్ణుం యతశ్శాంతి ర్యతోభయం) అని శాంత్యాది గుణయోగము చేత యితడే అధికుడని నిర్ణయించుటచేతను (జృంభితంతు ధను ర్దృష్ట్వా శైవం విష్ణుపరాక్రమైః-అధికం మేనిరే విష్ణు దేవా సర్షిగణా స్తదా) అని దేవతలు పరీక్షించి నిర్ణయించిన ప్రకారమును భార్గవుడు చెప్పుటచేతను, భార్గవుడు రుద్రునివద్దకు పోగా అతడపుడు ధ్యానములోనుండగా, నీవు యెవరిని ధ్యానము చేయుట అని ప్రశ్నించగా (యోగీశ్వరం జగన్నాథం విష్ణుం జిష్ణుం జగత్పతిం-పద్మనాభం విశాలాక్షం చింతయామి జగద్గురుం) అని జగత్పతియైన విష్ణువును ధ్యానించుచున్నాను అని చెప్పుటచేతను, (నహ్యాతి స్మాదితన్యే అన్యత్ పరమస్తి నతస్యేశే కశ్చన, సత్యం సత్యం పున స్సత్యం నారాయణా త్పరో దేవో నభూతో నభవిష్యతి-ఏతద్రహస్యం వేదానాం పురాణానాంచ సమ్మతం-నప్రమాతు ర్మహాయోగీశక్యో భారత కేశవః-పరమేభ్యః పరం తస్మాత్-విశ్వరూపాన్నవిద్యతే) అని యితనికంటె పరుడుగ ఉండువాడు లేడనుటచేతను, యితడే స్వరస్మాత్ పరుడు.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్వశేఖరము—ద్వితీయ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

తత్వశేఖరమ్—తృతీయ ప్రకరణమ్.

శ్రీమన్నారాయణునికి సర్వచేతనవర్గములు సర్వప్రకారములచేతను పరతంత్రులు. ఈచేతనవర్గములు దేహాదివిలక్షణములు. (స్థూలోఽహం, కృశోఽహం) అని దేహము లో అహంబుద్ధివ్యవహారము జరుగుటచేత అహం అర్థభూతుడు ఆత్మ దేహము మాత్రమే. ఈ అహంబుద్ధి వ్యవహారమునకు దేహాతిరిక్తుడు విషయమని చెప్పకూడదు. అతనికి స్థౌల్యాదులు అన్వయించనందున, ఘటపటాదులును పార్థివమైన శరీరమునకు చైతన్యము చేరదే అనగా మదశక్తివలె పరిణామవిశేషముచేత చేరును. బాల్యయౌవనవృద్ధశరీరములు అన్యోన్యము భిన్నములు అని చెప్పవలయును. ఏకమైతే పరిణామభేదములు ఉండ కూడదు. భేదమునకు సమ్మతించినచో బాల్యములో అనుభవించిన విషయమును యౌవనములో స్మరించుటకు వీలుపడక ఉండవలెను. అటుల స్మరించినప్పటికిని ఒకని అనుభవమును యింకొకడు స్మరించవలసిఉండును. ఇటుల సంభవించుటలేదు. బాల్యాదులలో అనుభవించిన విషయస్మృతి తదితరఅవస్థలలో చూచుచున్నాము. అందుచేత ఆత్మ దేహాతిరిక్తుడుగ ఉండవలయును అనగా, ఇదియు అనుపపన్నము. శరీరభేదములేనందున ఒకనికే కాలభేదముచేత పరిణామభేదము కూడును. బాల్యములో దుఃఖము పొందిన నేనే యౌవనములో సుఖిగనున్నాను. బాలుడుగనుండిన నేనే యువానుడుగ అయితిని అను ప్రత్యభిజ్ఞచేత యువశరీరము పాతది అనుట సిద్ధము. అటుల కాకపోయినచో, బాల్యములో అనుభవించినదానిని స్మరించుటకు వీలు ఉండకూడదు. స్మృతి ప్రత్యభిజ్ఞలు అహంఅర్థమునకు కాదా, దేహమునకు లేదే అని చెప్పకూడదు. దేహవ్యతిరిక్తమైఉండు ఒక అహం అర్థము అగుపడనందున. మరియు, దేహములో పెద్ద కాలము ఉండినను (సఏవాయం) అని యితనికి కలుగు ప్రత్యభిజ్ఞయు కూడదు. ప్రత్యభిజ్ఞకు విషయము దేహాతిరిక్తుడు అని చెప్పకూడదు. అతడు కన్నులకు గోచరము కానందున. ప్రత్యభిజ్ఞ భ్రాంతి యని చెప్పరాదు. బాధకము లేనందునను (విపక్షే స్మరణానుపపత్తి) యైన బాధకము ఉండినను. ఇటుల దేహములో అహంబుద్ధి గ్రహించనపుడు విధినిషేధమును దేహాత్మభ్రమమును దానియొక్క విప్రత్యర్థమైన శాస్త్రశ్రవణాదులును కూడవు. కనుక, దేహమే ఆత్మఅగును అనినటులైతే, అది అనుపపన్నము.

దేహము అనేక అవయవ సంఘాతాత్మకమనుట సిద్ధము. దానిలో సర్వ అవయవములకును చైతన్యము ఉండినటులైతే అనేకచేతనోపలబ్ధి (జ్ఞానము) ప్రసంగించును. అవయవములకు అన్యోన్యము అవివాదనీయత్వమును దానిలో మమతా బుద్ధియు మమతా

వ్యవహారమును కూడదు. ఒక అవయవమునకే చైతన్యము స్వీకరించినటులైతే అవయవాంతరము అనుభవించినదానిని స్మరించుటకు వీలుపడదు. పిమ్మట, అహంబుద్ధి వ్యవహారములును మమతాబుద్ధివ్యవహారములును పోగొట్టవలయును. సర్వశరీరవ్యాపియైన సుఖదుఃఖానుభవమును కూడదు. అవయవసంఘాతాత్మకమని శరీరావయవి, దానిలో చైతన్యమని చెప్పకూడదు. ఉపలంభానుపపత్తి లేనందున అవయవిస్వీకారము అనుపపన్న మగుటచేత. మరియు, (బాలదేహోఽహం మందజ్ఞానః, యువదేహోఽహం బహుజ్ఞానః, మమశరీరం) అని శరీరాహమర్థములో కలుగు భేదప్రతిపత్తియు భేదవ్యవహారమును కూడదు. (మమాయమాత్మా) అనుటలోవలె అముఖ్యం అనియు చెప్పకూడదు. ముఖ్యబాధకము లేనందున. అటులకాకయు అహంబుద్ధికి శరీరమే విషయము అని స్వీకరించినను శ్రుతిచేతను శ్రుత్యర్థాపత్తులచేతను దేహాతిరిక్తుడై, దేహాంతర పరిగ్రహాయోగ్యుడైన ఆత్మసిద్ధించును. బాహ్యేంద్రియములును ఆత్మ కానేరవు ఒకడే సర్వేంద్రియములను తెలిసికొనుటచేత. ఇటుల స్వీకరించనపుడు యెవడైనను ఒకడు నేనొక అర్థమును వింటిని అట్టి నేనే స్పర్శించితిని అను ప్రతిసంధానము కూడదు. చక్షుస్సే ఆత్మ అయినటులైతే అంధుడు రూపమును స్మరించక ఉండవలయును. శ్రోత్రమే ఆత్మఅయితే బధిరుడు శబ్దమును స్మరించక ఉండవలయును. ఇటులనే తదితరఇంద్రియవిషయములను గ్రహించవలయును.

అంతఃకరణమును ఆత్మకానేరదు. కర్తయొక్క స్మరణాదికార్యములకు కారణము కల్పితమగుటచేత. ఈయంతఃకరణమే స్మరించుచున్న దనకూడదు. స్మరణమునకు కారణము లేనందునను కరణమును తానే అని చెప్పకూడదు. విరుద్ధమగుటచే, ఇంకొకటి కరణమని చెప్పినటులైతే అది బాహ్యకరణమైతే అదిలేనివానికి స్మృతికూడదు. అంతఃకరణము అనపేక్షితమైతే ఇంద్రియార్థ సంబంధము కలిగినపుడంతయు జ్ఞానము పుట్టవలయును. అందుచేత మనస్సు ఆత్మ కానేరదు.

ప్రాణములును ఆత్మ కానేరవు. సంఘాతరూపము లగుటచేత. దేహమే ఆత్మ అను పక్షమునకు చెప్పిన దూషణములు యిక్కడను అన్వయించును.

జ్ఞానము ఆత్మ కానేరదు. నాకు జ్ఞానము కలిగినది. నశించినది అని క్షణికమై ఆత్మధర్మమై తోచుటచేత. స్థిరుడైనట్టి ఒకఆత్మ ఉండును అనుట నిన్నచూచిన నేనే యిప్పుడును చూచుచున్నాను అను ప్రత్యభిజ్ఞచేత సిద్ధము.

నిర్విషయమై నిరాశ్రయమైన సంవిత్తు (జ్ఞానము) ఆత్మ అని చెప్పకూడదు. అటుల ఉండునట్టి ఒకజ్ఞానమును చూడనందున. జ్ఞానము ఆత్మధర్మము కాదని తోచుచు

న్నది. అంతఃకరణమైన అహంకారమునకు ధర్మముగకదా తోచుచున్నది అని చెప్పకూడదు. దృశ్యమై పరాగర్థమై పరిణామియునై జడమై ఉండుటచేత దేహాదులవలె అహంకారమును జ్ఞాత కానందున. చైతన్యసన్నిధి కారణముగ ఛాయాపత్తిచేత జ్ఞాతృత్వము చెప్పవచ్చును అనగా అటుల చెప్పకూడదు చైతన్యమునకు జ్ఞాతృత్వము చేరనందున. దర్పణ జలఖండములు ముఖచంద్రగ్రహణమునకు వ్యంజకమగుటచేత తన్నిష్ఠమై తోచుచున్నది అనగా, స్వయంప్రకాశుడైన ఆత్మకు అజడమైన అహంకారవ్యంజకమగుట అనుట శాంతాకారము ఆదిత్యుని ప్రకాశింపచేయును అనినటుల ఉండుట ఒకటి దర్పణమును జలమును ముఖమునకును చంద్రునికిని వ్యంజకము కాదు. చాక్షుష తేజఃప్రతిఫలమునకు కారణము మాత్రమే. వ్యంజకము అలా కాదులు. జాతివ్యక్తినిష్ఠయై తోచుట వ్యక్తికిఆకారమగుటచేత. మరియు చైతన్యముచేత వ్యంగ్యము అహంకారము దానికి వ్యంజకము కానేరదు. ఆదిత్యకిరణముచేత అభివ్యంగ్యమైన కరతలము దానికి వ్యంజకముగ చూచుచున్నాము అనగా కరతలము వ్యంజకము కాదు. కరణబాహుళ్యమునకు హేతుమాత్రమే. సుషుప్తిలోను ముక్తిదశలోను అహమర్థము లేనందున అదిఆత్మ కానేరదు. అనగా, సుషుప్తి ముక్తిదశలోను ఉండును. సుషుప్తిలో లేకపోయినటులైతే నిదురించిలేచినవాడు తత్పూర్వము దీని నేను చేసితిని దీని చూచితిని దీని అనుభవించితిని అను పరామర్శము చేయకూడదు. ముక్తిదశలో ఆత్మ లేనటులైతే ఆత్మనాశము మోక్షమగును. స్వనాశమును సమ్మతించి మోక్షోపాయములో దిగువారు లేనందున మోక్షశాస్త్రము అప్రమాణము. (మత్తస్సర్వ మహం సర్వం—అహమేవప్రథమమాసమ్) అని తత్త్వజ్ఞానము కలిగిన ముముక్షువులును (అహమన్నమ్) అని ముక్తుడును (యస్మాత్క్షరం తతో౽హం అహమాత్మా శుద్ధాకేశవత్వేనాహం, అహంకృత్స్నస్య)- అని పరబ్రహ్మము అహమని వ్యపదేశించకూడదు. అహమర్థము ఆత్మ అయితే (మహాభూతా న్యహంకారః-)' క్షేత్రాంతర్భావము చేరుట యెటుల. అహంకారమును అచట చెప్పుట. అహమర్థము కాదు. అహంకారమును శాస్త్రములలో హేయముగ చెప్పుచున్నదే అనగా, అచట చెప్పినది గర్వరూపమైన అహంకారమును అగుటచేత. అహమర్థం అహంకారము కాదు. ఆత్మయే యగుటచేత దేహాది విలక్షణుడు. వానివలె అనిత్యుడు కాదు. (నజాయతే మ్రియతేవా విపశ్చిత్, జ్ఞాజ్ఞౌద్వావజావీశనీశౌ, అజోనిత్యశ్శాశ్వతో౽యం పురాణః, నిత్యోనిత్యానాం) అని ఉత్పత్తి వినాశము లేదు అనుటచేత. (ప్రజాపతిః ప్రజా అసృజత, సమ్మూలః, యతోవా ఇమాని భూతాని జాయంతే, యతః ప్రసూతా జగతః ప్రసూతీతోయేనజీవాన్ వ్యససర్జ భూమ్యాం) అని ఉత్పత్తివినాశములను చెప్పుచున్నదే అనగా, దానిలో చెప్పుట దేహసంబంధమునున్ను, దేహవియోగమునున్ను. నిత్యుడైతే సృష్టికి పూర్వము యేకత్వావధారణము

కూడదే అనగా, ఏకత్వము అనగా నామరూప విభాగాభావమగుటచేత కూడును. సంసారదశలో ఆత్మలేనట్లైతే ఈశ్వరునికి ఉపాదానత్వముకూడదు. అకృతాభ్యాగమ కృత విప్రణాశములును సంభవించును. ఆత్మనిత్యుడు. (అమృతాక్షరంహరః-ఆత్మాశుద్ధోక్షరః—ఏకం సదేకం-) అనుటచేతను వానివలె ఉపచయాపచయములకు (వృద్ధిక్షయములకు) విషయముకాక ఏకరూపముగ ఉండును. దేహపరిమాణము అనుపక్షము ఆత్మ నిర్వికారుడు అను శ్రుతిచేత బాధితము (స్థూలోఽహం-కృశోఽహం-పాదే మే వేదనా-శిరసి మే సుఖమ్) అను ప్రతిపత్తికూడదే యనగా, అది దేహాత్మ భ్రమముచేత కూడును. అనేకశరీరపరిగ్రహము చేయుచున్న యోగులయొక్క స్వరూపమునకు శైథిల్యము వచ్చును. ఇతని స్వరూపము వానివలె జడముకాక (హృద్యంతర్జ్యోతిః పురుషః అత్రాయం పురుషజ్యోతి ర్భవతి-విజ్ఞానఘనం తచ్చ జ్ఞానమయస్యాపి స్వయం వేద్యం తత్ జ్ఞానం) అనునటుల స్వయంప్రకాశమై ఉండును. స్వయంప్రకాశమగుట అనుట జ్ఞానములేకయును తానే ప్రకాశించుట. స్వరూపము నిత్యమై తానే తోచునట్లైతే సుషుప్తిలోను తోచవలదా అనగా అప్పుడు తోచకపోయనను నిద్రలేచినపుడు ఇంతసేపు సుఖముగ నిద్రించితిని అనిచెప్పకూడదు. నాకేమియును తెలియలేదు అనుట యెటులనగా తెలిసికొనలేదు అనుట నన్నుకాక తదితరవిషయములను తెలిసికొనలేదు అనుట. నేను నన్నుకూడ తెలిసికొనలేదు అనినచో యేమనగా నన్ను తెలిసికొనలేదు అనుట శరీరవిశిష్టుడైన నన్ను నేను తెలిసికొనలేదు. స్వరూపము ప్రకాశించకపోయినట్లైతే నేను అని చెప్పకూడదు. (అయ మహ మస్మి) అని యీ అర్థమును శ్రుతియు చెప్పినది. అప్పుడు విశదముగ తోచకపోవుట తమోగుణాభిభవముచేత. ప్రకాశము అనుకూలముగ ఉండును. సుఖముగ నిద్రించితిని అను ప్రత్యభిజ్ఞయె దీనికిప్రమాణము. ఇపుడు సుఖము కలుగునటుల నిద్రించితిని అని కదా దానికి అర్థమని చెప్పకూడదు. ప్రతిపత్తి శరీరము (స్వరూపము) అటులకాక ప్రియముగ పాడితిని అనునటుల ఉండుటచేత స్వరూపము అనుకూలము లేకపోయినట్లైతే ప్రేమాస్పదత్వము కూడదు. (ఆశ్చర్యవత్పశ్యతి కశ్చి దేనం) ఇత్యాదులచేతను యీయర్థము సిద్ధమగుటచేత (అర్ద్రిం జ్వలతిజ్యోతి రహ మస్మి) అనునటుల ఆత్మ జ్ఞానానందస్వరూపుడై ఉండును. అంతమాత్రమేకాక జ్ఞానానందములకు ఆశ్రయముగను ఉండును. (అథయో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే-నపశ్యో మృత్యుం పశ్యతి-యోఽయం విజ్ఞానమయః-ప్రాణమయేషు హృద్యంతర్జ్యోతిః పురుషః విజ్ఞాతా రమరేకేన' విజానీయాత్-జానాత్యేవాయం పురుషః ఏవహి ద్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః-ఏవమేవాస్య పరిద్రష్టుః) ఇత్యాది శ్రుతిచేతను యీయర్థము నేను అనుభవించినాను అను. ప్రత్యక్షముచేతను జ్ఞాత అనుట సిద్ధము.

ఈప్రత్యక్షమును (జానాత్యేవాయం పురుషః) అని శ్రుతియు చెప్పినది జ్ఞానముమాత్ర
మే ఆత్మ, అది క్షణికము అను పక్షములో నిన్న తెలిసికొనిన విషయమును నేడు చూ
చితిని అనుటకూడదు. నిన్న జ్ఞానము లేనందున. అనిత్యము అను పక్షము అటుల ఉండు
ఒకజ్ఞానము లేనందున నిరస్తము (త్రోసివేయబడినది). కించ జ్ఞానముమాత్రమే ఆత్మఅ
యినచో దేహాత్మభ్రమముకూడదు. దేహమును జ్ఞాతగ భ్రమించుటచేత. (నహి విజ్ఞాతు
ర్విజ్ఞాతే ర్విపరిలోపోవిద్యతే, జ్ఞానం వైరాగ్యం ఐశ్వర్యం ధర్మశ్చ మనుజేశ్వర-ఆత్మ
నో బ్రహ్మభూతస్య నిత్యమేతత్ చతుష్టయం) అనునటుల జ్ఞాతృత్వము నిత్యము. అయి
తే, ఉత్పత్తివినాశములు ఉండును అని చెప్పుట యెటులనగా (సర్వం హి పశ్యః ప
శ్యతి, సచానన్త్యాయ కల్ప్యతే) అని ముక్తిదశలోను సర్వవిషయముగ చెప్పుటచేత
సర్వమును సాక్షాత్కరించుటకును తగినటులుండినను (యయాక్షేత్రత్వశక్తిసాపేక్షితా
నృప సర్వగా) అనునటుల కర్మముచేత సంకుచితమై (తారతమ్యేనవర్తతే- అప్రమాణ
స్తు సంస్వల్ప సాస్వరేషు తతోధికా) అనునటుల కర్మానుగుణమైన తారతమ్యము కలి
గినదై దానితోడ (తతోస్య క్షరతి ప్రజ్ఞాదృతే మదాదివోదకమ్,) అనునటులయింద్రి
యములద్వారా బయలువెడలి విషయములను గ్రహించుటకు యోగ్యముగ ఉండును.
కనుక, ప్రసరణాదినిపట్టి ఉత్పత్తి వినాశము చెప్పుచున్నది. ఏకముగ ఉండునపుడె అనే
కముగతోచుట అందుచేతనే. అజడమై సంకోచవికాసములకును సంయోగాదులకును
ఆశ్రియమై ఉండుటచేత ఈజ్ఞానము ద్రవ్యము. జ్ఞానము నిత్యద్రవ్యమై అజడమై ఉం
డినటులైతే సుషుప్తిలో తోచవలదా అనగా, అపుడు తోచకపోవుట తిరోహితము
లైన మణిప్రకాశాదులనువలె ప్రసరణము లేనందున సర్వమును భగవదాత్మక మగుట
చేత అనుకూలముగ తోచుటచేత యిది ఆనందరూపముగ ఉండును.అటులైతె,యిపుడు
విషశస్త్రాదులు ప్రతికూలములుగను చందనకుసుమాదులు అనుకూలములుగను, లోష్టా
దులు ఉపేక్షావిషయములుగను, యివి స్వతంత్రములుగను తోచుటకు కారణమేమ
నగా కర్మదేహాద్యాత్మాభిమానములచేత యిటుల తోచుటమాత్రమేకాని స్వభావము
కాదు. స్వభావము అయితే ఒకకాలములో అనుకూలములైన చందనకుసుమాదులు
కాలాంతరములో ప్రతికూలముగ తోచగూడదు. (వస్త్వేక మేవ దుఃఖాయ దుఃఖా
యోప్యాగమాయచ-కోపాపాయచ తత్ తస్మాత్ వస్తు వస్త్వాత్మకం కృతః-తదేవ ప్రీ
తయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే-తస్మాత్ దుఃఖాత్మకం నాస్తి నచకించిత్ సు
ఖాత్మకం) అని ఋషియు చెప్పిరికదా. అందుచేత జ్ఞానమునకు ఆనందమే స్వభావము.
ఇటువంటి జ్ఞానమును కలిగినవాడగుట ఆనందము కలిగినవాడు అగుట. ఇటుల ఆత్మ
జ్ఞాత అయితే(యో విజ్ఞానే తిష్ఠన్, విజ్ఞానం యజ్ఞంతనుతే) అని జ్ఞానశబ్దముచేత చెప్పుట
యేమనగా, జ్ఞానైకనిరూపణీయమై స్వయంప్రకాశమై ఉండుటచేతనె అటుల చెప్పుట.

అందుచేతజ్ఞాతయున్నై ఆనందియున్నై ఉండును. (తేన ప్రద్యోతేనైష ఆత్మానిష్క్రామతి) అని ఉత్క్రమణమును చెప్పుటచేత ఆత్మ అణుపరిమాణుడు. ఉత్క్రాంతి అనుట శరీర వియోగముమాత్రమే అని చెప్పినచో అటులైనను (ఏవైకే చాస్మాల్లోకాత్ప్రయంతి, చంద్రమసమేతే సర్వే గచ్ఛంతి, తస్మాల్లోకాత్ పునరేత్యస్మైలోకాయ కర్మణే) అనునటుల గత్యాగతులుకూడదు. (ఏషోణురాత్మా-వాలాగ్రశతభాగస్య) ఇత్యాదులచేత శ్రుతియే అణువని ముక్తకంఠముగ చెప్పినది (హృది హ్యేషాయ మాత్మా హృద్యంత ర్జ్యోతిః) అనుటచేత వీడు నిలుచుట హృదయప్రదేశములోనే. ఆత్మ అణువై హృదయప్రదేశములో నిలిచినటులైతే పాణిపాదాదులలో సుఖదుఃఖానుభవములు జ్ఞానవ్యాప్తిచేతకూడును. ఆత్మలు అనేకములు. సుఖాదులు నియతములగుట చేత దేహభేదముచేత నేకాని, యీసుఖాదులు నియతములుగ అగుచున్నవి అని చెప్పినచో సౌభరి శరీరములోను యిటులనే నియతములుగ కావలయును. దేహభేదము సుఖాదిభేదమునకు హేతువు కాకపోతే, జన్మాంతరములో అనుభవించినదానిని యీజన్మములో స్మరించవలసియుండదో అనగా స్మరించకపోవుట సంస్కారముయొక్క అభావముచేతగాని నాశముచేత కాదు అటులైతే, శరీరాంతరములో సుఖదుఃఖస్మృత్యాదులు లేకయే పోగొట్టుట రెంటిలో ఒకటిచేత అనగా ఒక శరీరములోను స్మృతిలేకపోవును. ఆత్మ ఒకడే అయితే బంధాది వ్యవస్థ విషమసృష్టియు తగదు. వైషమ్యనైర్ఘృణ్యము ప్రసంగించును. (నిత్యోనిత్యానాం) అని శ్రుతియు చెప్పినది. ఈశ్రుతులు ఔపాధిక భేదమును చెప్పుచున్నవి. అటులకాకపోతే, జీవాద్వైతశ్రుతులతో విరోధించును అని చెప్పకూడదు. దానిలో చెప్పినది ప్రకారాద్వైతమును ఆగుటచేత (సదాపశ్యంతి-మమసాధర్మ్యమాగతాః) అని మోక్షదశలోను భేదమును చెప్పుటచేత భేదము ఔపాధికము కాదు. అందుచేత ఆత్మలు అనేకులు అనుట సిద్ధము. (ఆత్మా జ్ఞానమయోఽమలః-జ్యోతిర్జ్వలతి) అనునటుల వీరు పరిశుద్ధులు.(యస్యాస్మి-యోహామస్మి,బ్రహ్మహామస్మి-దాసభూతాః, కృష్ణస్యహికృతే-) అనుటచేత వీరు భగవత్ శేషభూతులు.(యస్యాత్మాశరీరం-పూఃప్రాణినః తత్సర్వం వై హరేస్తనుః, తానిసర్వాణి తద్వపుః-అపరేయమిత స్త్వన్యాం) అనుటచేత యీశేషత్వము శరీరతయా ఉండును. ఏతావతాప్రబంధేన, యిటుల ఆత్మలు మనః ప్రాణ బుద్ధులకంటె విలక్షణులై, స్వయం ప్రకాశముకలవారై, ఆనందరూపులై, జ్ఞానానందములకు ఆశ్రయభూతులై, నిత్యులై, అణువులై, పరిశుద్ధులై, భగవత్ శేషభూతులై ఉందురు అని చెప్పబడినది.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్వశేఖరము—తృతీయ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

తత్వశేఖరమ్—చతుర్థ ప్రకరణమ్.

ఆత్మలకు పురుషార్థమతమ్(యథా) ఇత్యాది (స్వేనరూపేణాభినిష్పద్యతే) స్వరూపావిర్భావపూర్వకమై నిత్యనిర్దోష నిస్సీమానందకమై ఉండు సవిభూతిక సమస్త కల్యాణగుణాత్మక పరమాత్మ యాథాత్మ్యానుభవ జనిత ప్రీతికారిత కైంకర్యము. కైంకర్యము దుఃఖరూపము అని కదా లోకములో చూచుచున్నాము (సేవా శ్వవృత్తిర్వ్యాఖ్యాతా తస్మాత్ తాం పరివర్జయేత్) అని నిషిద్ధముగ ఉండగా యిదే పురుషార్థము అగుట యెటుల అనగా లోకములో కైంకర్యమంతయు పురుషార్థము కాదు. ప్రియతమవిషయములో కైంకర్యము పురుషార్థముగ చూచుటచేత శ్వవృత్తి అని నిషేధించుట తదితర కైంకర్యమును. ఇది పురుషార్థము అనుట ధర్మగ్రాహక ప్రమాణముచేత బాధితము. పురుషార్థము అగుటకు హేతువు పాపార్థము (పుణ్యపాపే విధూయ) అనుటచేత యిది పాపకార్యము కాదు. తన స్వరూపమును తెలిసికొనినవాడు దానికి తగునటుల ఉండును. పురుషార్థమనుట సురనరతిర్యగాదులలో చూచుచున్నాము. అందుచేత ముక్తుడు తనను శేషముగ తలంచుటచేత కైంకర్యమే పురుషార్థమగును. అదితప్ప తదితర మపురుషార్థముగ ఉండును దేహాది విలక్షణుడగుటచేత శబ్దాద్యనుభవము పురుషార్థము కాదు. పరతంత్రుడగుటచేత స్వానుభవముమాత్రము పురుషార్థము కాదు. స్వరూపము నిత్యమగుటచేత స్వరూపోచ్ఛేదనము పురుషార్థము కాదు. నిత్యజ్ఞానగుణియగుటచే జ్ఞానాది వైశేషిక గుణవినాశము పురుషార్థము కాదు సుఖమైతే దుఃఖమిశ్రముకాక ఉండవందున. విషసంప్రక్తమైన యన్నమువలె త్యాజ్యమని చెప్పకూడదు.(మోక్షసుఖం నరోగం నోత దుఃఖం) అని దుఃఖమిశ్రము కానందున, దుఃఖనివృత్తి పురుషార్థము కానేరదు. సుఖరూపము కానందున. అయితే, దుఃఖనివృత్తిలో ప్రయత్నము కూడదు అనగా దుఃఖము ప్రతికూలమగుటచేత కూడును. సుఖముకంటె దుఃఖనివృత్తియే పురుషార్థమనినచో దుఃఖమిశ్రమైన సుఖసాధనములలో దిగకూడదు. అవిద్యానివృత్తియే మోక్షమను పక్షమును అనుపపన్నము అది సుఖరూపము కానందున. సుఖసాధనమని చెప్పకూడదు. బ్రహ్మమునకు సుఖము స్వీకరించనందున. సుఖముగ స్వీకరించినచో బ్రహ్మ సవిశేషము (సగుణము) అగును. ఉపాధివియోగము మోక్షమను పక్షము చేరదు. సుఖరూపము లేనందున. తిరోహితమైన సుఖమునకు ప్రకాశమనినచో జీవునియొక్క సుఖమునకు ప్రకాశమో, లేక, పరమాత్మసుఖమునకు ప్రకాశమో.

జీవునిసుఖమునకు ప్రకాశమని చెప్పకూడదు. దానికి తిరోధానము లేనందున. ఉపాధిప్రదేశములో సుఖము తిరోహిత మనినచో సర్వజ్ఞుడుగ కాకపోవును. స్వాభావిక భేదాభేదపక్షములోను మోక్షము పురుషార్థము కాదు. ముక్తునికి బద్ధునితో భేదము ఉండుటచేత, బద్ధునియొక్క దుఃఖమే ముక్తునికి రానందున. ఈశ్వరునికి జీవునితో అభేదము ఉండుటచేత ఈశ్వరుడు జీవునియొక్క దుఃఖమును తనదుఃఖముగ యెంచి సత్యసంకల్పుడగుటచే తానే పోగొట్టును. అందుచేత ఆత్మకు మోక్షోపాయములో దిగుట అనవసరము-సర్వముక్త ప్రసంగము కలుగును. అగుటచేత నిర్దోష నిరతిశయానంద రూపమైన పరమాత్మ కైంకర్యమే మోక్షము.

(తం యథాయోపాసతే తథైవ భవతి, పృథగాత్మానం ప్రేరితారంచ మత్వా, జుష్ట స్తత స్తేనామృతత్వ మేతి, ఏతత్ సామగాయన్నాస్తే, నిరామయ తేనిత్యం, భవంతి నిరుపద్రవా, అగచ్ఛయత్ స భద్రింతే పుండరీక మహామతే, మదుంపధారి నిత్యాత్మా మమ పారిషదాశ్రయ) ఇత్యాది ప్రమాణములు అనంతము. (బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి, యత్రిత్వస్య సర్వమాత్మైవాభూత్, విభేదం జనకే జ్ఞానే నాశమాద్యంతికంగతే, ఆత్మనో బ్రహ్మణో భేద మసంత మకరిష్యతి, పరమాత్మనా భవత్యభేది) ఇత్యాదులచేత మోక్షదశలో ఐక్యము చెప్పక కైంకర్యము కూడుట యెటులనినచో (పరమాత్మాత్మనోయోగః పరమార్థమితీష్యతే-మిథ్యైతదన్య ద్రవ్యంహి నైతి తద్ద్రవ్యతాం యతః) అనుటుల హేయప్రతిభట వస్తువునకును హేయ యోగ్యవస్తువునకు ఐక్యము చెప్పుట వ్యాహతము. ఐక్యమును స్వీకరించితే (ఆత్మభావం నయంత్యేనంతత్ బ్రహ్మధ్యాయినంమునే, వికార్యమాత్మన శ్శక్త్యా లోక మాకర్ష కో యథా, నిరంజనః పరమం సామ్య ముపైతి, మమసాధర్మ్యమాగతాః, తద్భావ భావమాపన్నః)అని చెప్పబడిన పరమాత్మ సాధర్మ్యము కూడదు. (బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి) అనుటలో చెప్పుట సాధర్మ్యమును. (విష్ణురేవ భూత్వా) అనుటలోవలె ఏవ అనుట ఇవ అనియర్థమై బ్రహ్మమువలె నగును అని చెప్పుట. అవధారణమైనను యిదే అర్థము. (యత్రత్వస్య) అనుచోటయున్నియు పరమాత్మకు ప్రకారము (విశేషణము) అని సాక్షాత్కరించిన విధమును చెప్పుచున్నది. (బిభేద జనకే-పరమాత్మనా భావత్వభేది) యనుచోట దేవాదిరూపభేదము లేదనుట. (దేవాది భేదోపధ్వస్తే) అని యిది కంఠోక్తము. కింకరుడయితే (స్వస్వరామభవతి) అను స్వాతంత్ర్యముచేరుట యెటులనగా స్వరామ అనుట కర్మవశ్యుడనుట. అయితే, సామ్యము కూడుట యెటులనగా, సామ్యము భోగమాత్రి

ములలో, సాయుజ్యము అనుటయుం దీనినే. సర్వథా సాధర్మ్యములేదు. జగద్వ్యాపారాదులు లేనందున. జగన్నియమనాదులు లేకపోయినచో భోగసామ్యమైనను యెటుల కూడును. అవి యిద్దరికిని సమముగ అనుకూలముగ ప్రకాశించుటచేత కూడును. (అశరీరంవా వసంతం నప్రియాప్రియే స్పృశతః) అనునటుల శరీరశూన్యుడైనవానికి కైంకర్యము కూడదే అనినచో (స ఏకధా భవతి) అని సశరీరుడుగ చెప్పుటచేత కూడును. అశరీరమగుట కర్మకృతమైన శరీరము వీనికి లేదు అనుట. (సహవై శరీరస్యసతః ప్రియః ప్రియయోరపహతి రస్తి) అని శరీరవిశిష్టుడైతే సుఖదుఃఖములు కలుగవో అనినచో అచట చెప్పుట కర్మకృతశరీరమునే. శరీరమైతే కర్మకృతముగకదా ఉండుట అనిచెప్పరాదు. భగవద్విగ్రహము కర్మకృతము కానందున. వాడు సత్యసంకల్పుడగుటచేత వానికి కూడును. వీనికి కూడదే అని చెప్పకూడదు. వాని సంకల్పముచేత వీనికిని కూడుటచేత. (సంకల్పాదేవాస్యపితరస్సముత్తిష్ఠంతి) అని సత్యసంకల్పుడుగ చెప్పుటచేత వీడు తనయొక్క సంకల్పముచేతను శరీరము కూడును. ఇందుచేత అశరీరత్వమును సిద్ధము.

ఈశ్వరుడు సత్యసంకల్పుడగుటచేత పునరావృత్తియు కూడునా అనగా(ప్రియోహి జ్ఞానినోత్యర్థం-సమహాత్మాసుదుర్లభః) అని ఉండు ఈశ్వరుడు వీని సంసారిగ చేయుటకూడదు కనుకను, సంసారహేతువైన కర్మము నిశ్శేషముగ నివృత్తమగుటచేతను, (నచ పునరావర్తతే, ఇమాం మానవ మావర్తంనావర్తంతే, మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్, నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాంగతాః మాముపేత్యతుకౌంతేయ పునర్జన్మనవిద్యతే) అనుటచేత పునరావృత్తికి ప్రసక్తియే లేదు అందుచేత సవిభూతిక సమస్త కల్యాణగుణాత్మక పరమాత్మ యాథాత్మ్యానుభవ జనిత ప్రీతికారిత కైంకర్యమే పురుషార్థము. ఈ పురుషార్థమునకు ప్రతిబంధకమై యిటుల పరమాత్మ యాథాత్మ్యానుభవముచేత నిరతిశయానంది అగుటకు యోగ్యుడైన ఆత్మ ఈశ్వరునియొక్క స్వరూపగుణచేష్టితములనున్ను, స్వరూపయాథాత్మ్యమునున్ను తెలిసికొనక, స్వరూపవిపరీతములై స్వతంత్రణ స్వభావత్వాది ధర్మవిశిష్టములైన అనేక ప్రకారమైన దేహములలో ఆత్మబుద్ధిచేసి, దేహానుబంధులై భగవదీయములై ఉండు గృహక్షేత్ర ఆరామాదులను ఆత్మీయములుగను, వానిని భగవదీయత్వ ఆకారమునుతప్ప స్వాతంత్ర్యేణభోగ్యములుగను తలచి, అవి లభించుటకు అనుకూలించినవారివిషయమై రాగము, ప్రతికూలించిన వారివిషయమై ద్వేషమును చేసి, వాని యితడు పొందుటకు సాధనములైన పరస్త్రీ పరహింసా దేవతాంతర భజనములలో అన్వయించి, దానిచేత నానావిధ శరీరములను పరిగ్రహించి, బాల్యయౌవన వార్ధక అవస్థలలో, ఆధ్యాత్మిక, ఆధిదైవిక, అధిభౌతిక, తాపత్రయతప్తుడై మరణదశలో యమకింకర పీడితుడై దుఃఖేన శరీరమును విడిచి, యాతనా శరీరములలో ప్రవేశించి, రౌరవాది నరకములలో నానావిధ

దుఃఖములను అనుభవించి, ధూమ రాత్రి అపరపక్ష దక్షిణాయన పితృలోకాకాశ చంద్ర క్రమముచేత ఉపరితన లోకములకు పోయి నారకిదర్శన నైరంతర్యముచేతను, అధికసుఖానుభవముచేతను, అసురరాక్షస పీడచేతను, పతనభయముచేతను, దుఃఖబహుళమైన క్షుద్ర సుఖములను అనుభవించి, ద్యుపర్జన్య పృథ్వీ పురుష యోషిత్ స్థానములలో ఛాయాసోమవర్షాన్న రేతోరూపావిష్టుడై ప్రవేశించి యిటుల జన్మజరామరణ నిరయాదులలో నానావిధదుఃఖములను చక్రనేమి క్రమముచేత అనుభవించునటుల చేయును కర్మసంబంధము.

(అనృతేనహి ప్రత్యూఢాస్తస్మిన్ శ్చాన్యో మాయయా సన్నిరుద్ధః, మమమాయాదురత్యయా, ఆపస్త్వితి కర్మహి ఘటత్వం తస్మాన్ నవిజ్ఞానం ఋతేవ సంభావ ఏవం) అని శ్రుతిపురాణములలో (అనృతం-మాయై-యథైవనాస్తి-అసత్యం) యిత్యాదిశబ్దములచే చెప్పుటచేత మిథ్యాభూతమైన అజ్ఞానము బంధహేతువు. బంధమును మిథ్యయని కొందరు చెప్పెదరు. అదియు అనుపపన్నము. దానిలో ప్రమాణము లేనందునను, అనేక ప్రమాణబాధితమగుటచేతను. అనృత శబ్దముచేత చెప్పుట సాంసారిక ఫలమునకు హేతువైన కర్మమును కాదు.(ఋతేతర మనృతం.) ఋతమనగా కర్మఫలము.(ఋతం పిబంతౌ) అనుటచేతను (ఏతత్ బ్రహ్మలోకం నవిందతి) అనుటచేతను, యీస్థలములలో అనృతమని భగవత్ ప్రాప్తికి విరోధమైన కర్మమును చెప్పిరి. మాయ అనుట ప్రకృతిని. (మాయాంతు ప్రకృతిం విద్యాత్) అనుటచేత ప్రకృతిని మాయ అని చెప్పెదరు. విచిత్రమైన కార్యములను చేయుటచేత (వస్త్వస్తికిం) ఇత్యాది శ్లోకములచేత వినాశమును చెప్పుట మిథ్యాత్వమును చెప్పుట కాదు. మిథ్యా భూతమైనచో శుక్తి రజతమువలెను, రజ్జుసర్పమువలెను, బాధితము కావలయును. (శుక్తికేత్యేవసత్యం, సర్వమేతత్ వ్రతంమన్యే యన్మాంవదసి కేశవ, కాలస్యహిచ మృత్యోశ్చ జంగమస్థావరస్యచ, ఈశతే భగవానేక స్సత్యమేతద్బ్రవీమితే, సత్యంసత్యం పునస్సత్యం ఉద్ధృత్యభుజముచ్యతే, వేదశాస్త్రాత్ పరం నాస్తి నదైవం కేశవాత్పరం) ఇత్యాది ప్రమాణములతో విరోధించును. అగుటచేత బంధమును బంధహేతువును పరమార్థము. (తత్ త్వమసి-అథాయమాత్మా బ్రహ్మ) అని బ్రహ్మమునకును జీవునకిని తాదాత్మ్యము చెప్పుటచేత బ్రహ్మమే సంసరించుటయు అసంగతము. బ్రహ్మమో నిత్యనిర్దోషము, సమస్తకల్యాణగుణాత్మకము, జీవాద్విలక్షణమని చెప్పబడుచున్నది. (అపహతపాప్మా-యస్సర్వజ్ఞః- పృథగాత్మానం-) ఇత్యాది శాస్త్రములతో విరోధించుటచేత (తత్వమసి) యిత్యాది వాక్యములలో శరీరశరీరి భావము చెప్పబడినది అగుటచేత (తస్మిం శ్చాన్యః పిప్పలంస్వాద్వత్తి ఈశ్వర ప్రేరితః-) అనునటుల జీవుడు సంసరించుచున్నాడు. ఇటులుండగా ప్రతిబంధక నివృత్తికి ఉపాయము న్యాసాంగ నిక్షేపశరణాగత్యాది శబ్దవాచ్యమై

సత్యవచనాది ధర్మములవలె సర్వాధికారమై ఉండు పరమాత్మప్రపదనం భగవదాజ్ఞానువర్తనం నివృత్తి భగవదానుకూల్యం సర్వశక్తిత్వానుసంధానం మొదలగువానితోకూడియుండు అజ్ఞాగర్భమైన విజృంభ రూపజ్ఞానవిశేషము. దానిలో జ్ఞేయాకారము ఈశ్వరునియొక్క నిరపేక్షసాధనత్వము, జ్ఞానాకారము, వ్యవసాయము. ఇదే శాస్త్రార్థము అగుటచేత సకృత్కర్తవ్యము. (ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే-తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్తమాహుః, త్వామేవ శరణం ప్రాప్య, అహమస్మి అపరాధానామాలయః, అనన్య సాధ్యే స్వాభీష్టే, యద్యేన కామకామేన, యాని నిశ్శ్రేయసార్థాని చోదితాని తపాంసివై, తేషాంతు తపసాం న్యాస మతిరిక్తం తపశ్శ్రితం భవశరణం, సకృదేవ ప్రపన్నాయ, మామేకం శరణంవ్రజ) ఇత్యాదులు దీనికి ప్రమాణములు. దీనికి అధికారులు పరమప్రాప్య తృష్ణయును, ప్రాప్యాంతరవైతృష్ణతయును, భగవదౌదార్య గుణాధ్యవసాయమును కలిగినవారు. దీనికి అంగము అకించన్యము. ఈయధికారి ప్రపత్తిచేసి మోక్షము కావలయునని అప్పుడే కోరినచో ఫలముగ ఉండును. ఉపాయము అపుడె నిష్పన్నమగుటచేతను, (సాధ్యభక్తిస్తు సాహంత్రీ ప్రారబ్ధస్యాపిభూయసీ) అని ప్రారబ్ధమును నశించుటచేతనున్ను. అటుల కానపుడు (మాశుచః) అనుట అన్వయించదు. ఇటుల ఆర్తులై ఉండునప్పటికిని కొందరు ఉండుట ఈశ్వరేచ్ఛచేత. దానికి ప్రయోజనము సంసారిసంరక్షణము విగ్రహానుభవము మొదలైనవి. ప్రపత్తి ఉత్తరకాలములోను సంసారములోను సంగము కలిగినటులైతే, సంగము నివృత్తి అగు పర్యంతము యితని దేహములో ఉంచును.

అయితె, దుఃఖాంశమును పోగొట్టకుండుటకు కారణ మేమనగా, ఈశ్వరుడు హితపరుడగుటచేత వైరాగ్యము కలుగుటకై శరీరముతోడ ఉంచును. ఇదే స్వతంత్రకార్యకరమగుటకాక రయే భక్తియోగమును కలిగించి కార్యముచేయును. భక్తి అనగా (భక్త్యా త్వనన్యయా, య మేవైష వృణుతే, భజతాం ప్రీతిపూర్వకం, ప్రియోహి జ్ఞానినః) అనునటుల, స్మర్తవ్యవిషయము ప్రియతము మగుటచేత తాను అత్యర్థ ప్రియరూపమై, భావనాప్రకర్షముచేత (తస్మిన్ దృష్టే- ఆత్మా వా రేద్రష్టవ్యః) అనునటుల ప్రత్యక్ష సమానాకారమై, (ధ్రువాస్మృతిః) అనునటుల అవిచ్ఛిన్న స్మృతిరూపమై ఉండు ధ్యానవిశేషము. ఇదే కాలక్రమముగ అభ్యాసముచేత అతిశయమై (సఖల్వేవం వర్తయన్యావదాయుషం, బ్రహ్మలోక మభిసంపద్యతే) అనునటుల ప్రాణప్రయాణమువరకు అనువర్తించినంగాని కార్యకరము కానేరదు. ఇటువంటి ధ్యానము నిష్పన్నమగుట(యజ్ఞేన దానేన తపసా నాశకేన బ్రాహ్మణా వివిదిషంతి-యజ్ఞ దాన తపః కర్మ న త్యాజ్యం కార్యం, స్వకర్మణా తమభ్యర్చ్య) అనునటుల భగవత్సమారాధనరూపమై ఫలాభిసంధివిధురమై ఉండు నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానముచేతను(శాంతోదాంత ఉపరతస్తితిక్షు

స్సమాహితో భూత్వా ఆత్మ న్యేవాత్మనాంపశ్యేత్) అను శమదమాదులచేతను, ఉక్త కర్మనుష్ఠానములచేతను (ధర్మేణ పాప మపనుదతి) అనునటుల పుణ్యపాపములు నశించును. దానిచేత రజస్తమస్సులు తలవంచి సతము త్వలయెత్తును. దానిచేత ధ్యానము నిష్పన్నమగును. ఇటుల అవ్యవహితముగను వ్యవహితముగను, పరమాత్మ ప్రపదనమే ప్రతిబంధక నివర్తకముఅగును. కొందరుతత్త్వమస్యాది వాక్యములచేత కలుగు వాక్యార్థ జ్ఞానమే ఉపాయమని చెప్పిరి. అది అనుపపన్నము. ధ్యానాదివిధులకు వైయర్థ్యము ప్రసంగించుటచేతను అనంతరము ముక్తుడు కావలనియుండుటచేతను. ముక్తుడైతే దుఃఖానుభవము కూడనందునను జ్ఞానము విధేయము కాకయేపోవును. జనకాదులు కర్మనిష్ఠులగుటచేతను, (కుర్వన్నేవేహ కర్మాణి, జిజీవిషేచ్ఛతం సమాః) అని యావజ్జీవము కర్మానుష్ఠానమును చెప్పుటచేతను కర్మమే పురుషార్థసాధకము. ఆకర్మమును అనుష్ఠించునపుడు దేహాతిరిక్తమైన ఆత్మను తెలిసికొనవలసియుండుట జ్ఞానము దానికి అంగమని కొందరు చెప్పిరి. అదియు అనుపపన్నము. (కిమర్థం యక్ష్యామహే) అని జ్ఞానికి కర్మత్యాగము చెప్పుటచేతను, అగ్నిహోత్రి దర్శపూర్ణమాసాదులు లేనట్టి ఊర్ధ్వరేతులకు బ్రహ్మనిష్ఠ కలుగుటచేతను (కిం ప్రజయా కరిష్యామః) అని విరక్తునికి గార్హస్థ్యము కలుగుటచేతను (క్షీయంతే చాస్య కర్మాణి) అని విద్యచేత పుణ్యపాపములకు నాశముకలుగుటచేతను విద్య కర్మమునకు అంగముకానందున విద్యానిష్ఠుడును మరియు కర్మమును అనుష్ఠించుట యెందుకనగా, విద్య కర్మాంగమగుటచేత అనుష్ఠించుచున్నారు. యావజ్జీవము కర్మానుష్ఠానము చెప్పుట విరక్తిలేనివారికేను. జ్ఞానకర్మసముచ్చయము ఉపాయమను పక్షము అనుపపన్నము. (అవిద్యయామృత్యుం తీర్త్వా-యజ్ఞేనదానేన) అని కర్మమునకు విశేషముగ చేసి వినియోగించుటచేత ప్రపత్తి స్వతంత్రోపాయమైతే (నాన్యఃపంథాః) అనగా భక్తితప్ప ఉపాయములేదని చెప్పినదానితోడ విరోధించదా అనగా ప్రపత్తియుజ్ఞానవిశేషమగుటచేత విరోధించదు. గురులఘులకు వికల్పము కలుగుట యెటుల అనగా, (ఉపాయ స్సుకర స్సోఽయం దుష్కరంచ మతో మమ) అని అధ్యవసాయ గౌరవముచేత గురువు అగుటచేతచేరును. లఘువు అయినప్పటికిని భక్తి అంగములైన కర్మములలో శాఖాభేదముచేతను, వర్ణాశ్రమ భేదముచేతను గురులఘు ఉపాయముఉండగా వికల్పము కూడినటుల యిక్కడను వికల్పము కూడును. ఉపాయాంతరనిషేధమును, అంగాంగిభావమును, విషయభేదము ఈమూడును అధికారిభేదము మొదలైనవానిచేత ఘటించును ఏతావతాప్రబంధేన- అఖిల భువన జన్మస్థేమభంగాదిలీలుడై, విధి శివ శతమఖప్రముఖ నిఖిలదేవతా నిర్వాహకుడై, ముముక్షూపాస్యుడై, మోక్షప్రదుడై ఉండు నారాయణునికి దేహేంద్రియాది విలక్షణులైన సకల ఆత్మలు సర్వప్రకారములచేత పరతంత్రులు. ఆత్మలకు స్వరూపానుగుణ పురుషార్థము

సకల బాహ్యకు దృష్టిష్ట మోక్షవిలక్షణమైన పరమాత్మ కైంకర్యము, తత్ ప్రతిబంధక నిబర్హణోపాయము, నిఖిల జంతుజాతశరణ్య నారాయణ చరణారవింద శరణాగతి అను జ్ఞానము తత్వజ్ఞానము అగును.

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

తత్వశేఖరము—ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

అర్చిరాది—ప్రథమప్రకరణమ్.

శ్రియఃపతియైన సర్వేశ్వరునికి విభూతిద్వయము శేషముగ నుండును. వీనిలో భోగవిభూతిలోనుండువారు శ్రియఃపతియైన సర్వేశ్వరునియొక్క ఆజ్ఞయే జరుగునటుల వానియొక్క అభిమానములో అంతర్భవించి ఉందురు. లీలావిభూతిలో నుండువారు, అనిత్యవిభూతిలో నుండువారివలె, ఆజ్ఞానువర్తులుగ నుండక, సంకల్పానువిధాయులై, (నమఇత్యేవవాదినః) అనుటకు విరుద్ధముగ (న నమేయం, ఈశ్వరోఽహం) అనునటుల అందరును, నిత్యసూరులవలె ఎంబెరుమానె దైవమను భావములేనివారై, దేవతాంతరములను స్తోత్రముచేసి వారివలె గొప్పగౌరవము కలిగియుండక అల్పులై వారివలె దివ్యజ్ఞానోపపన్నులుగ ఉండక జ్ఞానహీనులై, అప్రాకృత తేజోమయమైన దానికి విరుద్ధముగ అభాసమైన శరీరమును పరిగ్రహించి, (విపన్యవః) అనుటకు విరుద్ధముగ లోకములో చూచినవారినందరిని స్తోత్రముచేయుచు ఆసర్వేశ్వరునియొక్క పాదారవిందములలో కైంకర్యము చేయక, మన్మథబాణములకు కింకరులై, సర్వేశ్వరునికి దాసులై ఆఅమృతమును అనుభవించక, స్త్రీల అధరామృతమును పానముచేయుచు, (స ఏకధా భవతి, ద్విధా భవతి) అనుటకు విరుద్ధముగ, ఎన్నియో కులములలో జన్మించి, ఆసర్వేశ్వరునియొక్క శంఖుచక్రాదులను శిరస్సులో వహించుకొని అతనితోడనే ఉండు భాగ్యమును పోగొట్టుకొని, శరీరము లాగినటుల పోవుచు, (ఏతత్ వ్రతం మమ) అను వానియొక్క వ్రతమునకు విరోధముగ, ఏదేని ఒక వ్రతమును పట్టి ఈశ్వరునికృప తొలగునటుల చేసికొని, స్త్రీలయొక్క సంబంధమునే తలంచుకొని ఒకచోటనిలువక అతనిచేతికి సహా చిక్కక, పరుగెత్తుచు, అల్పసారముగల విషయములను అనుభవించుచు, అతని విడిచి తొలగిపోవునట్టి దుర్దశలో పడిపోదురు. ఈప్రజల దుర్గతిని జూచి వీరిని చేయువిడువక స్వాభావిక సంబంధమే హేతువుగ విడుచుటకు శక్తిలేనివాడై వీరికై అనేక అవతారములుచేసి, తిరుగుచుండు సర్వభూతసుహృత్తైన సర్వేశ్వరునియొక్క యత్నవిశేషము

ఒకప్పుడు ఫలించి అద్వేషాభిసంధికలిగినవాడై మోక్షసమీక్షాయుక్తుడై ప్రవర్తమాన వైరాగ్యుడై, వివేకాభినివేశియై, సదాచార్యసమాశ్రయణము కలవాడై, సంసారము యొక్క క్రౌర్యమును తలంచి (సంసారసాగరంఘోరం) అని సర్వాప్యగతమైన మండూకమువలెను, కార్చిచ్చులో తగులుకొనిన ఆడుజింకవలెను, ఇరుప్రక్కల మండుచుండు కట్టెలో తగులుకొనిన చీమవలెను, సముద్రములో తుపానులో తగులుకొని మునిగి పోవు నావవలెను సంసారసాగరములో చిక్కుకొని మిగుల శ్రమపడి, ఇంకను నాకెట్టి శ్రమకలిగించుటకు చూచుచున్నావో, పంచేంద్రియములు దిక్కులలో ఈడ్చుచుకొని పోవుచున్నవి, అని యింద్రియములయొక్క క్రౌర్యమును తలంచి యీబాధ సైచలేక గొంతెత్తికూయుచు, మనసులో తలంచుటకు సాధ్యపడని దుఃఖమును కలిగించు యీ లోకముయొక్క స్వభావమును జూచి, మిగుల కష్టపడి, యీసంసారులయొక్క దౌర్భాగ్యమునకు సహించక, ఈసంసారులతో సంబంధమును, జనకకులసుందరియైన పిరాట్టికి రాక్షసులతో సహవాసము అసహ్యమైనటుల, సంహించక, అసత్యమైన యీదేహధారణమును సత్యమని తలంచుకొని, అన్నము వస్త్రమునకై అల్లాడుచు, శౌరిచింతా విముఖులైన సంసారుల సహవాసము దుస్సహమై, ఇట్టి జన్మము యింకొకసారి కలుగకుండ యెపుడు నాకు మంచికాలము వచ్చునో, అది నాకు తెలియలేదు, నాకు దివ్యమైన జ్ఞానము కలిగి నేను యెపుడు ఆమోక్షమునకు పోవుట, ఇకమీదు యీదేహమును ధరించి ఉండను అని అభగవదనుభవము లభించనందున, మిగుల తప్తుడై, అగ్నిని సమీపించిన మయినమువలె, కరిగి, నానేత్రములకు ఆనందమగునటుల నీవు యెదురుగ వచ్చి సేవసాధించవలయునని ప్రార్థించి, అది లభించనందున, ఒకపగలు అనేక యుగములుగ తలంచి, (కృతకృత్యాః ప్రతీక్షంతే) అనునటుల శరీరమును విడుచు సమయమును ప్రతీక్షించి, మహిషియొక్క ఉచ్ఛిష్టమును కోరు రాజపుత్రునివలె, తానుత్యజించిన దేహమును కోరుచుండు ఈశ్వరుని, నాశరీరమును బోగొట్టి నన్ను స్వీకరించుము, అని ప్రార్థించి ఒట్టుపెట్టుచున్నాను, ఇకమీద నిన్నువిడువను అని పోవుచుండువాని ఆటంకపరచి, పోనీయక నిలుపుకొని, పొందవలసిన పరమభక్తి తలయెత్తుట, అంతమాత్రమేకాక, యుక్తిమాత్రములో అన్వయించుట నీమనసు సంతోషము యిచ్చినదే చాలును అని మంచి మార్గమును తెలిసికొని అద్వితీయమైన ఆసర్వేశ్వరుని పొంది మంచిజ్ఞానము కలిగి, నిర్దోషియైనవానికి, శరీరావసానకాలములో ఈశ్వరుడు తనతిరువడిలో వీడు శిరస్సును ఉంచినపుడె గొప్పగ అప్పుపుచ్చుకొని తీర్చుటకు శక్తిలేక శ్రమపడుచుండువానివలె, ప్రత్యుపకారమును వెతకి, యేమియుచేయుటకు తోచక, యితని దిద్దికైంకర్యము స్వీకరించుటకు తలంచి, కోరలు తీసివేసిన పామువలె, సంసారము యితని ఆక్రమించక ఉండినప్పటికిని, శవము లేచి కరచునో అను అతిశంకచేసి, ఈయుపద్రవములేని స్థలమునకు

తీసికొనిపోవుటకు త్వరపడి, వీనిఆర్తి గోష్పదము అగునటుల, సముద్రమువలె అన్ని యుం పానముచేయగల మిక్కిలి ఆర్తిని కలిగినవాడై ఒకనిమిషమైనను విడువక, దశరథచక్రవర్తిపెరుమాళ్ళ తిరు అభిషేకమునకు వశిష్టవామదేవాదులను ఆహ్వానముచేసి గొప్పప్రయత్నము చేసినటుల, నిత్యసూరులను పిలిపించి మార్గమును అలంకరించుటకై (అలంకారవిధిం కృత్స్నంకారయామాస వేశ్మని) అని పరమపదము అలంకరించి, అనాదికాలార్జితములై, ఆచార్య సమాశ్రయణము చేసినపుడె ప్రారంభించి కృషి అను కర్రచే కొట్టబడి, ముందటిమాదిరిని పోగొట్టి, ఉండినచోటు తెలియక దాగి పడియుండు, పూర్వాఘములను, ఉత్తరాఘములను అనుకూలుర విషయముగను ప్రతికూలుర విషయముగను వరుణునిమీద ప్రయోగించిన అస్త్రమును నిర్జలప్రదేశములో విడిచినటుల, ఇంకొకదిక్కులో అది పోవునటులచేసి వీనితో సంబంధముగలదై, నరకానుభవముచేయుచుండువారిని (యేతత్ సంబాధినశ్చాన్యే) అనునటుల స్వర్గస్థులగునటుల తలంచి, (ఊఢః పంచాత్మనా తేన తార్‌క్ష్యరూపేణ) అని చెప్పినటుల, కృపయే స్వరూపమైన పెరియతిరువడిమీద వేంచేసి నాకు సేవసాధించవలయును అని చేతనుడు ప్రార్థించిన ప్రకారమే వేంచేసి సేవ సాధించి, స్వర్ణపర్వతముమీదవుండు మేఘమువలె వుండురూపమును అనుభవించునటుల చేసి, ఆదివాహులను పిలిపించి, యితని సత్కరించవలసిన క్రమములో సత్కరించుటకు ఆజ్ఞాపించగా పిమ్మట (ఇంద్రియైర్మనసి సంపద్యమానైర్వాఙ్మనసిసంపద్యతే-మనః ప్రాణే, ప్రాణస్తేజసి- తేజః పరస్యాం దేవతాయాం) అనునటుల బాహ్యకరణములు అంతఃకరణములో చేరి ప్రాణము యీచేతనునితో సంబంధించి, వీడు భూత సూక్ష్మవిశిష్టుడై పరమాత్మవద్ద చేరును.

పిమ్మట వేసవిలో ఆదిత్య కిరణములచే తప్తుడైనవాడు చెట్టునీడలోచేరి శ్రమపరిహారము చేసికొనునటుల, సంసార దుఃఖార్కతాపతాపితుడైన వీడు వాసుదేవతరుచ్ఛాయను సమీపించి శ్రమను పోగొట్టుకొని లోకములను కొలిచిన ఆసర్వేశ్వరునియొక్క పాదమే తిరుమంగయాళ్వారు తిరుకోవులూరుకు పోవునపుడు పాథేయమైనటుల (ప్రాణః ప్రయాణపాథేయం, పాథేయం పుండరీకాక్షనామ సంకీర్తనామృతం) అనునటుల, ద్వయవచనమే పాథేయముగను (ఏతేనప్రతిపద్యమానాః-దేవయానపదాస్సర్వేముక్తిమార్గాభిలాషిణః) అనునటుల అర్చిరాదిమార్గమే పెద్దమార్గముగను, అండమునకుపైకి యితని తీసికొనిపోవునట్టి స్వామియై, ఆప్తతముడై, పడిగలుగల ఆదిశేషునిపైనపవళించియుండు, మిగుల అందముగనుండు కేశపాశము, కమలములవలెనుండు ముఖముగల కాలమేఘమైన శ్రీరంగములో వాసము చేయువాడే మార్గములో తోడుగను, విరజాతీరము తిల్లవృక్షము అరంప్రాదటమే విశ్రమస్థానముగను, తిరుమామణిమంటపమే గమ్యస్థానముగను, అర్చిరాది పురుషులే సహాయముగను, చూర్ణ్ విశుంబణిముగిలులో

చెప్పబడిన వాద్య ఘోషమే ప్రయాణపటహ ధ్వనిగను యేర్పడి మార్గమును జూపించు దేవతల యీశ్వరుడైన హార్దుడు మార్గమును జూపుచుండగా, పరమపదమునకు పోవుటకు యత్నించి, ప్రీత్యతిశయముచేత అనాదికాలము తనను దాసుని చేసికొనియుండిన సంసారమును జూచి పరిహాసముచేసి, అతిశ్లాఘ్యమైన అపరమపదమును జూచుటకు కలిగిన ఆశ పైపైవృద్ధిపొందగా, పిరాట్టియు శ్రీవిభీషణ పెరుమాళ్ళును లంకను విడిచి ప్రయాణమైనటుల, హృదయకమలములోనుండి బయలుదేరి, (శతంచైకాచ హృదయస్య నాడ్యః) అనుసటుల హృదయమును పొందియుండు నూటఒక నాడులలోను సుషుమ్నా అను పేరుగల మూర్ధన్యనాడిచేత, విద్యామాహాత్మ్యముచేతను, దేవయానానుస్మృతిచేత, ప్రసన్నుడైన హార్దుడు చేతిదీపము పట్టుకొని పోవుచుండగా పోయి శిరః కపాలమును భేదించుకొని (తాసు నాడీషు సృప్తాః, ఆభ్యోనాడీభ్యః ప్రజాయంతే, తే ముష్మిన్ ఆదిత్యే సృప్తాః, అథతైరేవ రశ్మిభిరూర్ధ్వ ఆక్రమతే) అనునటుల ఆనాడితో సంబంధించి, ఆదిత్య రశ్మిని అనుసరించి, (ఓంకారరథ మారుహ్య) అనినటుల ప్రణవమైన రథములోనెక్కి, మనస్సు సారథ్యము చేయుచుండగా వీడు పోవునపుడు, ఉభయవిభూతులను అలంకరించి, సముద్రము సంతోషించగా, ఉపరితనలోకములో ఉండువారందరును ఉపహారపాణులై మార్గములలో తోరణములుకట్టి, ఆకాశమునంతయు పూర్ణకుంభములచేత నిండించి, ధూపము మంచిపుష్పవర్షము వర్షించి, యితడు కొంతసేవు నిలిచిపోడా అనుఆశచేత అచ్చటచ్చట విడుదులేర్పరచి, లోకములన్నియు అదురునటుల సముద్రము ఘోషించునటుల మంగళవాద్యములు దశదిశల మ్రోగగా, మార్గములోనుండువారు అందరు వారివారి గృహములకు యితని పిలుచుకొనిపోయి, వారివారి ఐశ్వర్యములను సమర్పించగా, కొందరు గీతములు పాడగా, కొందరు యాగాది సుకృతఫలములను సమర్పించగా మరికొందరు ధూపదీపాదులచేత అర్చించగా, కొందరు కాహళము యిత్యాది వాద్యములు ఘోషింపచేయగా, మత్స్యములవంటి కన్నులుగల ఆదివాహిక మహిషులు యిది అరాజకముగ ఉండవలయునా, దీని పరిపాలించవలయునని మంగళాశాసనము చేయగా, మరుత్తులు అష్టవసువులు వారివారి దేశములను దాటిపోయిరి అని ఉండక లోకాంతరమువరకును అనుసరించిపోయి యితని స్తోత్రము చేయగా, గొప్పసత్కారముతో పోవునపుడు (అర్చిషమేవాభిసంభవంతి, అర్చిషోహః, అహ్న ఆపూర్యమాణపక్షం, అగ్నిర్జ్యోతి రహః శుక్ల షణ్మాసా ఉత్తరాయణం) అని ఛాందోగ్యవాజసనేయ కౌషీతకీ ప్రభృతులలో చెప్పినటుల అర్చిరాది పురుషులు దారిచూపగా పోవును.

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

అర్చిరాది—ప్రథమ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

అర్చిరాది—ద్వితీయ ప్రకరణము.

ఆమార్గములో ముందుగ అర్చిస్సు అనువాని సంధించి అతడు కొంతదూరము సాగనంపగా, పిదప అహస్సు, శుక్లపక్షాభిమాని, ఉత్తరాయణాభిమాని, వాయుదేవతలను సంధించి, వీరు కొంతదూరము సాగనంపగా (ప్రవిశ్యచ సహస్రాంశుం) అనునటుల హిరణ్మయమై కాలచక్రప్రవర్తకమైన రథముమీద మిగుల తేజస్సు కలిగియుండు సూర్యమండలములో, దృష్టించిచూచుటకు సాధ్యపడనట్టి నిరవధిక తేజస్సుతో యెదురుగ ఒక ఆదిత్యుడు పోవునటుల పోయి, ఈమండలములోపల ప్రవేశించి, దానిదాటి (మాక్రత్ చంద్రమసం ప్రాప్య) అనునటుల గ్రహనక్షత్రతారకానిర్వాహకుడై, అమృతాత్మకుడై యుండు చంద్రుని సంధించి, అతడు సత్కరించగా అతనిదాటిపోయి, అమానవుని సంధించి, అతడు దారిచూపగా సర్వాప్యాయకుడైన వరుణుడు త్రైలోక్యపాలకుడైన ఇంద్రుడు ముక్తులై పోవువారిని సర్వప్రకారములచేతను మిగుల శ్లాఘించుటకు తగినవాడై, సురాసురగంధర్వ యక్షరాక్షస నిర్వాహకుడైన ప్రజాపతిని సమీపించి, వారి లోకములను దాటి అండములను దశోత్తరమైన ఆవరణసప్తకమును, అంతములేనట్టిమూలప్రకృతిని దాటి, పూర్వము సంసారిగ నుండినకాలములో అంధకారావృతమై, జలము నీడలేక, (భీతోఽస్మ్యహం మహాదేవ శ్రుత్వా మార్గస్య విస్తరం) అనునటుల, వినినపుడే భయముకలిగించునట్టి క్రూరమైనమార్గములో, యమభటుల పాశములచేతను, పుత్రదారముల పాశములచేతను కట్టుబడి, యమదూతలచే యీడ్వబడి, తోడేళ్ళు కుక్కలు కఱవగా, శక్తి శంఖు తోమర సాయక శూలాదులచేత నొప్పింపబడి, వ్యాఘ్రకింకరులైన రాక్షసుల ముఖములకు ఆహారమై, దేహమంతటనుండి రక్తము, చీము కారుచుండగా, ఆకలి దప్పి అధికమై, యమదూతలను అన్నము దాహమునకై ప్రార్థించి, ముక్కు ముఖము పెదవి దంతములు పోట్టుకొని, కాలు సేతులువిరిగి, అరచుచుపోయిన ఆదుఃఖము తీరగా, సుఖోత్తరమైన మార్గములో యీయెల్లను దాటినపుడె ప్రారంభించి, చూచినవారందరిచేత సత్కరింపబడి, తనకు ఉపాయమైన లోకము లన్నిటిని కొలిచిన తామరపూలవలెనుండు పాదమువలె, మిగుల వేగముగ పోయి, శబ్దస్పర్శాదులను వ్యాఘ్రాదులను తప్పించుకొని, సంసారమైన మహాపాదలనుండి బయలుదేరి, తాపత్రయమైన కార్చిచ్చులో తగులుకొని పడిన క్లేశములన్నియు నివర్తించగా, (తతస్తువిరజాతీరప్రదేశం, స ఆగచ్ఛతి విరజాంనదీం) అనునటుల అమృతవాహినియై వైతరణికి ప్రత్యక్ష విరోధమైన విరజను సమీపించి, ప్రకృతిని వాసనా

రేణువును కడిగికొని, మేఘావృతమైన ఆదిత్యమండలమువలెను, రాహుగ్రస్తమైన చంద్రమండలమువలెను, బురదలో పడిన మాణిక్యమువలెను, మలశరీరములో చిక్కుకొని, తిరోహిత స్వరూపుడైన వీడు అదియును నివృత్తమై, (తత్తోయ స్పర్శమాత్రేణ) అనునటుల విరజా జలస్పర్శముచేత తిరోధాయకమైన సూక్ష్మశరీరము పోవుటచేత, (సూర్యకోటి ప్రతీకాశః) అనునటుల అనేక వేల సూర్యులు ఒకేకాలములో ఉదయించినటుల కన్నులతో చూచుటకు సాధ్యపడనట్టి నిరవధిక తేజస్సుకలవాడై (అమానవం సమాసాద్య) అనునటుల చతుర్భుజుడై శంఖచక్రగదాధరుడై, విరజతీరములో వేంచేసియుండు అమానవుని సమీపించి అతడు తిరుహస్తములతో స్పర్శించగా లావణ్య సౌందర్యాది కల్యాణగుణాకరమై, శుద్ధసత్వమయమై, భగవదనుభవైకపరికరమైన అప్రాకృత శరీరమునుపొంది, ఇంద్రాది పదములవలె కర్మసాధ్యమై నశ్వరమై గుణత్రియాత్మకమైయుండక, భగవత్ప్రీతిసాధ్యమై నిత్యమై శుద్ధసత్వాత్మకమై అపరిమితమైన గొప్పగుణముగలదేశమై, అజ్ఞానమును కలిగించునట్టి భూలోకమునకు ప్రత్యక్ష విరుద్ధమైనదై, మిగుల జ్ఞానమును గలిగించు గొప్పస్థానమై, సనకాదులమనసునకును తలంచుటకు వీలుపడక, భగవదానుకూల్యైక భోగులైన నిత్యసిద్ధులచేత నిబిడమై, వారిచేతనుపరిచ్ఛేదించుటకు సాధ్యపడనట్టి ప్రమాణమున్ను, ఐశ్వర్యమును, స్వభావమును గలిగియుండు దివ్యదేశమును కన్నులతో పూర్ణముగ నిలిచిచూచి నమస్కరించి, అమానవుని సమీపములో శంఖ కాహళ భేరిధ్వనిని విని మిగుల సంతోషముతో, యీచేతనుని జూచి, ఆటపాటలతో ఘోషించుచు గుంపులుగుంపులుగ వచ్చుచున్న నిత్యముక్తులయొక్క ఆనందఘోషమును విని అనుభవించుచు, మిగుల ప్రీతితో పోవుచుండగా, (తంపంచశతాని అప్సరసాం ప్రతిధావంతి, తత్రాగత్యచ తే దేవా స్సాధ్యాశ్చ విమలాశయాః) అనునటుల దివ్యమాల్యము, దివ్యాంజనము, దివ్యచూర్ణము, దివ్యవస్త్రము, దివ్యఆభరణములు ధరించుకొని, అయిదువందల దివ్యాప్సరసలును నిత్యసూరులును యెదురుగవచ్చి,(బ్రహ్మాలంకారేణ, బ్రహ్మాలంక్రియా) అనునటుల అలంకరించి ఎంబెరుమాన్ ధరించి విడిచిన పీతాంబరము, దివ్యమాల్యము, దివ్యాభరణములు, దివ్యాంగరాగములు మొదలైనవానిచేత అలంకృతుడై ఉండు రీతిని జూచి, విస్మితులై స్తోత్రముచేయగా, పిమ్మట అనేక వేల ధ్వజములతోను, ముత్యములహారములతోను, వితానములతోను అలంకృతమైన దివ్యస్త్రీపరివృతమై, భగవత్సంకల్పితమైయుండు ఒకదివ్యవిమానమును పెరియతిరువడితీసికొనిరాగా, దానిలో యితనిగూర్చుండపెట్టి స్తోత్రముచేయుచు తిల్యకాంతారము సమీపములో పోయినపుడు, నానావిధములైన ఉపహారములను చేతులలోనుంచుకొని మరికొందరు అప్సరసలు యెదురుగవచ్చి స్తోత్రముచేసి సత్కరించగా, పిమ్మట తిల్యగంధము బ్రహ్మగంధము మొదలైన అప్రాకృత గంధములను ఆఘ్రాణముచేసి

సర్వగంధుడై, ధ్వజపతాకాదులచే అలంకృతమైన దివ్యగోపురమును సమీపించి, ద్వారపాలకులుగ నుండువారు గొప్ప ఆదరముతో సత్కరించగా, (సమతీత్య జనాకులం) అనుసటుల మనసును కన్నులను బలాత్కారముతో త్రిప్పుకొని, అయోధ్య, అపరాజితము అని చెప్పబడుచుండు వైకుంఠనగరములోకి ఒక ప్రకారముగ పోయి ప్రవేశించి (శ్రీవైకుంఠాయ దివ్యనగరాయ నమః) అని ఆశ్రిత పరతంత్రుడైన సర్వేశ్వరునియొక్క ఆనగరమునకు నమస్కరించి, వైకుంఠములోనుండు నిత్యులు ముక్తులు, సముద్రజలము సహ్యపర్వతముమీదికి పొంగిపోయినటుల, సంసారస్థుడగు వీనికి యీదేశమునకు వచ్చినట్టి భాగ్యము కలిగినదే అని విస్మితులై స్తోత్రముచేయుగా, పిదప పెరియతిరువడి శ్రీసేనాపతిఆళ్వాను మొదలైనవారు తమతమ తిరుమాళిగలకు పిలుచుకొనిపోయి, గొప్పఆసనములలో వేంచేపుచేయించి వారు క్రిందనిలిచి, వారి మహిషులు తీర్థముపోయగా, పాదప్రక్షాళనము చేసి తమ మహిషులకు యీచేతనుని ప్రభావమును తెలిపి సత్కరించవలసినరీతిగ సత్కరించగా, పిమ్మట, శ్రీశఠగోపము దివ్యచూర్ణములు పూర్ణకుంభములు మంగళదీపములు పుచ్చుకొని, దేశాంతరగతుడై వచ్చిన పుత్రునిచూచిన తలిదండ్రులవలె, చల్లని ముఖములతో ఉండు స్త్రీలు యెదురుగ రాగా, రాజవీథిలో ప్రవేశించి, దివ్యాభరణ శతసహస్రావృతమైన సువర్ణఖచితమైన కోవెలను సమీపించి (శ్రీవైకుంఠాయ దివ్యవిమానాయ నమః) అని దండము సమర్పించి, ఒకసారి వర్షించినటుల, తనరాకచేత చిగిరించి, సురపొన్నవృక్షములయొక్క ఆకులు కొమ్మలు తెలియకుండ బహువిధములైన వర్ణములు గంధము కలిగియుండు అప్రాకృత పుష్పములతో నిండి తేనెలు ప్రవహించుచుండు కల్పవృక్షములు గల ఉద్యానవనములతోను, నానావిధములైన పుష్పములతోను, రత్నములతో పొదగబడిన లీలామంటపములతోను, అపూర్వవద్విస్మయ జనకములైన క్రీడాశైలములతోను, శ్రీవైకుంఠనాథునికి పెరియపిరాట్టియారునకును లీలాపరికరములై, చెవులు పులకరించునట్టి మృదువైన పలుకులుగల శుకశారికామయూరకోకిలాదులతోను ఆకులములై, మాణిక్యము ముత్యము పగడము మొదలైనవానిచేత పొదగబడిన సోపానములుగలదై, నిత్యముక్తులయొక్క తిరువుళ్ళమువలె చల్లగనుండి నిర్మలమై, అమృతరసములైన దివ్యజలములచే నిండి, నానావిధ పక్షిసంఘ సమాకీర్ణమై, నానాప్రదేశములలోను ప్రవహించుచుండు తేనెల ప్రవాహములు కలదై, చంద్రునివంటిముఖములుగల స్త్రీలయొక్క తిరుముఖములకును తిరుకన్నులకును ఉపమానమైన తామరపుష్పములు మొదలైన అప్రాకృత పుష్పములుగల గొప్పతటాకములతోను, నానావిధములైన పూలపాన్పులతోను, పరిమళమువలె పుష్పములలోపడి మధువు ప్రవాహములో మునిగి పాటలచేకనిపెట్టబడెడు దివ్యమైనభ్రమరములయొక్క దివ్యగాంధర్వముచేతను, సమీపించినవారికి పిచ్చికలిగించునట్టి శతసహస్ర దివ్యోద్యానములతోనుచుట్టబడి, నానా

విధరత్నములతో చేయబడిన ప్రదేశములుకలదై, అనేలవేల రత్నస్తంభములచేత అలంకృతమై ఉభయవిభూతులలో నుండువారందరు ఒకమూలలో అణగునట్టి అంతవిశాలమైనదై, చామరపుష్పములు చందనము అగరు కర్పూరము మొదలైనవాని స్పర్శించి వచ్చుచుండు మందమారుతముచేత సేవ్యమానమైన, నిరతిశయానందమయమైన తిరుమామణి మంటపమును సమీపించి (ఆనందమయాయ మంటపరత్నాయ నమః) అని దండము సమర్పించి అన్నిటికిపైన, కారణమైనిలిచిన అపరిమితమైన అమృతమును యెప్పుడును సమముగా పానముచేయుటచేత, యౌవనదశనుపొంది, వైకుంఠనాథునితో సామ్యాపన్నులై, అనుభవజనితమైన హర్షప్రకర్షమునకు అలుగుగ ఉండుటకై సామగానము చేయువారు, సర్వేశ్వరునియొక్క శీలగుణమును అనుభవించువారు, స్వాచార్యుని ఉద్దేశించి ఇట్టిసర్వేశ్వరుని మనకు చూపించిరికదా యని చెప్పువారు, నాస్వామి అనన్యప్రయోజనముగ నీకు కైంకర్యము చేసి నీపాదమును పొందినాను అని చెప్పువారు, నాదౌష్ట్యమును చూడక నాలోపల వచ్చిచేరినవారని చెప్పుటకు శక్తిలేదని వచించువారు, నమో నారాయణాయ అని చెప్పువారు, ఆత్మసమర్పణముచేయువారు, దాస్యరసము అతిశయించి (నమ ఇత్యేవవాదినః, నమశ్శబ్దం ప్రయుంజతే) అని అంతిమదశలో చెప్పుమంత్రమును చెప్పువారు, యిటుల ప్రళయజలధిలో అల్లాడువారివలె ఆనందసాగరములో మునిగి తేలుచు, నిత్యముక్తులు చెప్పునట్టి, చెవులకు యింపు అగుమాటలచేత చెవులకు విందుచేయుచు దివ్యాస్థానమును సమీపించి, ఆగొప్ప గోష్ఠినడుమ తమతమ శిరస్సులలో దివ్యాయుధములు ధరించుకొని అంజలిచేయుచుండు అస్త్రశస్త్రాఖ్యులైన దివ్యపురుషులున్ను తమ సంకల్పముచేత, సకల జగత్ సృష్టి సంహారములు చేయుటకు శక్తిగల సేనమొదలియారు మొదలగు దివ్యపురుషులును క్రమముగా సేవించుచుండగా,

పిళ్ళైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

అర్చిరాది—ద్వితీయ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

అర్చిరాది—తృతీయ ప్రకరణమ్.

ఉభయవిభూతిని కార్యముగ చేసికొని, సర్వాశ్చర్యమయమైన మిగులశ్లాఘ్యమైన సింహాసనములో పండ్రెండు రేకులుగలదై, నానాశక్తిమయమైన దివ్యకమలమై, దానిలో దివ్యమొగ్గలో పుష్పములు పరచబడి విచిత్రమైన దివ్యయోగ పర్యంకమై,

దానిపైన అనేకవేల చంద్రులను కరిగిపోసినటుల, మిగులచల్లని కాంతిగల తిరుమేని కలిగినవాడై, కల్యాణ గుణములకు అవధిలేనందునను, సర్వవిధకైంకర్యములోను అధికృతుడై, కైంకర్యపరులందరికిని ఉపమానముగ ఉండుటచేతను, అనంతుడు శేషుడు అనియు తిరునామముగలవాడై భగవదనుభవమునకు అలుగులుగనుండు అనేక నోరులు శిరస్సులు గలవాడై, విజ్ఞానబలములకును, శైత్యమార్దవ సౌరభ్యాది గుణములకును ఆకరమైన, తిరువనందాళ్వాను అను శయ్యలో రజితగిరిశిఖరములో అనేకవేలసూర్యులు ఏककాలములో ఉదయించినటుల ఉండు, ఫణామండలముయొక్క జ్యోతిర్మండలమునకుము (ప్రతింవిశ్వస్య) అని వానికిని తనపూర్తిచేత పూర్తిచేయదగినట్టి పూర్తియును, వాసనకును వాసనకలుగచేయునట్టి పూలుతురుముకొనిన కేశపాశమున్ను, పుండరీకాక్షునిగూడ వశపరచుకొనతగిన మిగుల అందమై చెవులవరకు వ్యాపించియుండు నేత్రములనున్ను, భోగమునకు యోగ్యమైన యౌవనమునున్ను, మాటలాడినంతలో వాడిపోవు సౌకుమార్యమునున్ను, మిగుల భోగ్యతాప్రకర్షమును, భోగోపోద్ఘాతకేళిలో భగవత్స్వరూపమును స్వల్పముగ చేయునట్టి గౌరవమును గలదై, దివ్యపరిజనములను తత్తదవస్థానురూపముగ, దివ్యపరిచర్యలో నియోగించునట్టిదై, సర్వాత్మల విషయములో ఆదరము గలదై, శీలరూపగుణవిలాసాదులచేత, సర్వేశ్వరునికి యోగ్యముగనుండు, తామరపుష్పములో ఉద్భవించిన, పెరియపిరాట్టియార్ కుడిప్రక్కలో వేంచేసిఉండగా, ఆమెకంటె మిగుల అధికరించిన క్షమదయాదిగుణములు, నాలుకతో చెప్పుటకు సాధ్యపడని అందముకలిగి, ఆమెకు నీడవలెఉండు భూదేవినీళాదేవులును యెడమప్రక్క సేవించియుండగా, వీరికి నడుమ మెరుపుతోకూడి, తామరపూలు పూచిన ఒక నల్లనిమేఘము వెండికొండను మూసికొని బాగుగ గట్టుకొని ఉండినటుల, తిరుముఖ మండలముయొక్క కాంతిప్రవాహము పైకిపోయినటుల ఉభయవిభూతులకును నిర్వాహకుడు అనుటను చెప్పక చెప్పుచుండునట్టియు, తనకాంతిచేత తదితర కాంతులను తగ్గించు తిరు అభిషేకము (కిరీటము)ను, చూచినవారికన్నులు మనసు నల్లగపోవునటుల, నల్లగచుట్టుకొని, అష్టమిచంద్రునిమీద అమృతధార పడినటుల తిరునెత్తిలో ధరించుకొనిన తిరునామమును, మరచియు చూపునటుల, అల్లలాడి పడుచుండు, మిగుల పరిమళముగల తిరుత్తుళాయి వాసన వాసించుచుండు, నీలముగనుండు కేశపాశమును, సౌకుమార్యాతిశయముచేత భక్తులకు మంచిధనుసులుగనుండు కనుబొమలును, వికసించియుండు రెండు తామరపుష్పములలో మదముచేత ప్రవేశించి రెండుతుమ్మెదల పంక్తులవలె ఉండు తనచేతిలోధరించిన శార్ఙ్గమను ధనుసువంటి కనుబొమలును, చేరి యెడబాసినవారికి యమునివలెను, చేరియుండువారికి తల్లివలె, రక్షించగలదై, చేతనులమీద వాత్సల్యాతిశయముచేతను, పిరాట్టిని యెపుడును కటాక్షించుటచేతను, ఉభయవిభూతి ఐశ్వర్యములచేతను, యెర్ర

నై, (పతింవిశ్వస్య) అను ప్రమాణము అనవసరమగునట్టి, సర్వేశ్వరత్వచిహ్నమై, ఇం కొకఅందములోకి పోకుండ తన్నే చూచునటుల చేయునదై, త్రిపాద్విభూతులను తనకు దాసులుగ చేసికొనందగిన చల్లనిదై, అందముగలదై, పెరియపెరుమాళు తిరునేత్రము లవలె ఉండునదిగను, అరవిందమువలె ఉండియు పొడవై, మితోబద్ధస్పర్ధస్ఫురిత శబరిద్వంద్వలలితములై, నిత్యసూరుల గోష్ఠిని ఆజ్ఞాపించతగినదై, ఉండు కన్నులను, కల్పకవృక్షముయొక్క లతయో, చిగురో, అను నిత్యసందేహజనకములైన, పొడవైన నాసికయు, ఆకల్పవృక్షముయొక్క పల్లవోల్లాసమువలె ఉండు దివ్యకపోలమును, దానిపుష్పమువలెను, పూర్ణచంద్రుడు చంద్రికను వెదచల్లినటుల, ముత్యముల ప్రకాశమువలెనుండు మందస్మితము, పగడమువలె వర్ణించుటకు సాధ్యముకాక ఉండునట్టియు, శ్లాఘ్యమైనపలుకులకు ఆకరమైన తిరుఅధరమును, ప్రీత్యతిశయముచే శిరఃకంపనము చేయుటచేత, చలించి దిగంతములకు వ్యాపించి, లావణ్యసాగరములో ప్రవేశించి అదురుచుండు, జ్వలించుచుండు మిగుల అందమైన మకరకుండలములను, కాంతిశైత్యమార్దవ సౌరభ్యాదిగుణములచేత సకలకళాపూర్ణమై సర్వాహ్లాదకరమై కళంకరహితమైఉండు చంద్రమండలమును, అపుడే వికసించిన యెర్రతామరపుష్పమును, పరిహసించునట్టి, సమీపించిన వారికి పిచ్చిపట్టునటులచేసి మోహము కలిగించు ఆశ్చర్యమునకు మందిరమైన అందముగల ముఖమును, నాయిచ్చిమారులయొక్క హస్తాభరణములచే ముద్రితములై, క్రముకతరుణగ్రీవాకంబు పతిమమైన తిరుకంఠమును, నాయిచ్చిమారులయొక్క చెవులలో నుంచుకొనిన పుష్పములచేతను కర్ణభూషణములచేతను వికసితమైన కేశపాశములచే కలిగిన విమర్దనచేత (సీతాయాశ్శోభితమ్) అనునటుల అలంకృతములై రెండుప్రక్కలలోను, మరకత పర్వతమును మలిచి పెట్టినటుల దృఢముగనుండు, ఉభయవిభూతులను తమనీడలోనుంచుకొని రక్షించుటకు తగినవియై, కోటలోపల ఉండువారివలె తన్ను ఆశ్రయించుటచేత, సంసారములో ఉండినను, నిర్భరుడు అగునటులచేసి, తనకు ఉభయవిభూతులను యిచ్చి దివ్యాస్త్రపుష్పితములై ఉండు కల్పవృక్షములుగనుండు భుజములను, పెరియపిరాట్టియారుకు వాసస్థానమై, నిత్యానుభవము చేయుచుండినను, ఒకనిమిషమైనను విడిచి ఉండను అనునటుల పిచ్చిపట్టునటుల చేయదగినదై ఆమె తిరువడిలో ఉంచబడిన అలక్తకముచేతను శ్రీభూమిపిరాట్టియారుయొక్క స్తనమండలములో ఉంచబడిన కుంకుమచేతను అలంకృతమై, వనమాలావిరాజితమై, పెరియపిరాట్టియారుకు హిరణ్యప్రాకారమైన అందముగల హారమున్ను, ముత్యాలహారము, శ్రీకౌస్తుభము మొదలైన ఆభరణములచే ప్రకాశించుచుండు వక్షస్థలమును, కాళమేఘముమీద తటిల్లత(మెరుపు) పడినటుల తిరుమేనికి పరభాగరసావహమై, లావణ్యసాగరమునకు ఆనకట్ట కట్టినటులుండు తెల్లగనుండు యజ్ఞోపవీతములును, నిత్యముక్తులచేత సదాధ్యేయమైన ఉదరబంధనము లావణ్య సాగరములో సుడియేర్పడినటుల మనసును నేత్రములను లాగుకొని పోవు

నట్టి నాభియు, శ్రీపాంచజన్యము శ్రీసుదర్శన ఆళ్వానును చంద్రాదిత్యులుగ తలచి వికసించుట ముకుళించుటయు విధిశివనిధానమైన నాభీపద్మమును అతిసూక్ష్మమైన నడుమును సంధ్యారాగరంజితమైన ఆకాశమువలెనుండు మధ్యప్రదేశమునకు పరభాగరసావహమై మధ్యప్రదేశము పుష్పించినటులుండు దివ్యపీతాంబరమును, రంభాస్తంభములవలె గంభీరమయిన తిరుతొడలును, తామరనాళమువలె కంటకితములైన తిరుమణికట్టులును, (చీలమండలును), శంఖరథాంగకల్పక ధ్వజారవిందాంకుశవజ్రలాంఛనమయి, నాయిచ్చిమారులుకూడ స్పర్శించుటకు భయపడునటుల అత్యంత మృదువై నిరతిశయ భోగ్యములైన దుఃఖమునం పోగొట్టునట్టి ప్రకాశములైన తిరువడిగళును, లావణ్యసాగరము యొక్క తరంగ పజ్తివలె ఉండు తిరువేళులును, వానిలో అనేక చంద్రులు ఉదయించినటుల ఉండు దివ్యనఖములును, (పుంసాం దృష్టిచిత్తాపహారిణాం) అని పురుషులకుకూడ మోహము కలిగించి పరమపదములోనుండు ఆ దేవాదిదేవుని చూచినపుడె యెంతకష్టపడియైనను యితని పొందవలయునని ప్రేరేపించదగినదై, చూచినపుడె సకలతాపములుపోయి చూచినకన్నులకు పులకలు కలిగించి చల్లగనుండి సామ్యాపన్నులైన నిత్యసూరులయొక్క మనసులను కన్నులను, వీరిని యెచ్చటనో చూచితిమి, ఇట్టివారని తెలియలేదే అని సందేహము కలుగచేయతగినదై, సకలజనజీవాతువై వైదగ్ధ్యవిద్యాగృహమై మనోరథానామభూమియై శ్రుత్యంతవాక్యసర్వస్వమై మాణిక్యబరిణెలో బంగారమును ఉంచినటుల ఉండగా జ్యోతిస్స్వరూపమైన దివ్య ఆత్మస్వరూపమునకు ప్రకాశకమై, ఒకటి యింకొకటిని నెట్టుకొని చిన్నప్రదేశములో ప్రవాహమువలె సుడిపడినిలిచి వ్యాపించుచున్న ఆయుధాభరణములయొక్క కాంతి ప్రవాహములోపల ఉన్నేయమైన నల్లనై మిగుల అందమైన తిరురూపమును, నిత్యసూరులు పదేపదే చూచుచుండు చూపులనుకూడ సైచనట్టి సౌకుమార్యమును, పెరియపిరాట్టియారుయొక్క విశాలమైన నేత్రములకు నిత్యలక్ష్యమగుటచేత మొగ్గయనియు లేదా పుష్పమనియు చెప్పవచ్చునటుల ఉండుఅందమును, ప్రవాహమునకు ఆనకట్టకట్టినటులుండు తిరుమేనికి యోగ్యమైన అనేక ఆభరణములును, నిత్యసూరులకు అధికమైన అనుభవమును యిచ్చుచు, మిగుల తాపము గలిగినవారి ముఖములో జలప్రవాహమును తెరచి విడిచినటుల సకలశ్రమ పోవునటుల చల్లగనుండి నిర్మలమై కనకగిరిని కరిగించి సముద్రములో చల్లినటుల స్వర్ణము ప్రకాశించుచుండు శ్యామళమైన తిరుమేనికాంతిచేత (విశ్వమాప్యాయయన్) అనునటుల సకల జగమును ఆప్యాయనముచేసి అన్ని ప్రదేశములలోను ప్రవహించుచుండు తిరుమేనియొక్క పరిమళముచేత శ్రీవైకుంఠప్రదేశమంతయు పరిమళింపచేసి వడిగండ్లను విసరివేసినటుల దేహమంతయు వణకునటుల చల్లనై అరక్షణము కటాక్షించకపోయినచో నిత్యసూరులను యెండిపోవునటులచేయు కటాక్షామృతవృష్టిచేత దివ్యగోష్ఠిని చిగిరించి

పుష్పించునటులచేసి గాంభీర్యమాధుర్యాద్యనవధిక గుణగణభూషితములై, అతిమనోహర దివ్యభావగర్భములై, పూలువికసించునటుల ఉండు తిరుముఖమును, ప్రసన్నముగ చేసి చెప్పుచుండు దివ్యలీలాలాపములచేత నిత్యసూరుల హృదయములను సంతోషించునటులచేసి ఉభయవిభూతులను ఆసనబలముచేత జయించి,

పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్.

అర్చిరాది—తృతీయ ప్రకరణము ముగిసినది.

శ్రీమతే రామానుజాయ నమః.

అర్చిరాది—చతుర్థ ప్రకరణమ్.

ఏతల్లోకములలోను తన ఆజ్ఞాచక్రము చెల్లునటుల నిత్యసూరులసమూహముఅంజలిచేయగా వేంచేసి ఉండు శ్రీవైకుంఠనాథుని, యెప్పుడు చూడగలుగుదునో అను దుఃఖము పోవునటుల (దృష్ట్వైవహినశ్శోకమ్) అని యితడు మనోరథించుకొని పోయిన ప్రకారమే కన్నులార చూచి (సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయ నమః) అని హర్ష పరవశులై సాగిలబడి లేచి గొప్పప్రీతితో పోయి పాదపీఠములో అడుగు పెట్టి దివ్యసింహాసనములో యెక్కగా, ఆసర్వేశ్వరుడు(అవాకీఅనాదరః) అను ఆకారముపోయి, చంద్రునిజూచిన సముద్రమువలె ఉప్పొంగి, తన్నువిడిచి పెద్దకాలము మిగుల కష్టపడుచుండిన దుఃఖము పోవునటుల (అంకేభరతమారోప్య) అనునటుల, తొడమీద ఉంచుకొని శ్రీభరతాళ్వానును ఆకూరుని ఆలింగనము చేసినటుల ఆలింగనముచేసి, ప్రీత్యతిశయముచేత (కోఽసి) అనునటుల నీవెవరు అని అడుగగా (అహంబ్రహ్మాస్మి) అనినేను రాజకుమారుడు అని యితడు బదులు చెప్పగా నీవు యింతకాలము చేసిన దేమని అడుగగా, స్త్రీల ఆలింగనాదులలో తగులుకొనియుంటిని అనిచెప్పగా, నీవు దానిచేతపొందిన ఫలమేమియని వారడుగగా, మిగుల క్రూరమైన నరకములో పడదగిన ప్రయోజనము పొందితిని అని వీడు బదులుచెప్పగా, పిమ్మట నీవుచేసినదేమి అని వారుప్రశ్నచేయగా అటులనే తిరుగుచుంటిని అని వీడుబదులుచెప్పెను. నీవు పొందిన ఉపాయమెట్టిది అని వారడుగగా పుణ్యుడుగనుండు నీవే ఆయుపాయమని వీడు బదులుచెప్పగా, దానిలోనుండి నీవు చేసినదేమని వారడుగగా, నిన్ను పొందితిని అని వీడు బదులు చెప్పెను. నన్ను సమీపించినందున నీవు పొందిన ప్రయోజన మేమని వారడుగగా,

నా పాపములను పోగొట్టుకొంటిని అని యితడు బదులుచెప్పెను. అంతట సర్వేశ్వరుడు శ్రీమానుగను, గుణమునకు యెల్లలేనట్టి పరమపదములో వర్తించుటకు భాగ్యములేక, సుఖములేకుండ ఉండు క్రూరమైన భూలోకములో బహుకాలము ఉంటివికదా. అది లోనే ఫలమును యిచ్చునట్టి భగవద్విషయములో అవగాహించక అనేకములైన ఆశ్చర్యకరములైన జన్మములలో అవగాహించి మిగుల శ్రమపడితివికదా. అంతములేనట్టి సుఖప్రవాహమును పోగొట్టుకొని అల్పమైన స్త్రీసంగతిచే కలుగు సుఖప్రవాహములో అవగాహించి నిత్యదుఃఖినిగ అయితివికదా. అది తప్పు అని తలంచి నన్ను పొందవలయునని నీవు ప్రార్థించునపుడే నీకు ముఖము చూపకపోతినే. నేను ఉండిన దేశమునుజూచి దుఃఖించి అంజలిచేసి, నన్ను యెప్పుడుస్వీకరించి కైంకర్యము లభించుకొనెదవో అని మిగుల కష్టపడునటుల నేను తామసించితినే. దుఃఖసాగరములో ప్రవేశించి వైకుంఠనాథుడు అను తెప్పను పొందక మిగులకష్టపడుచున్నాను అని క్లేశించిన నీవు దానిలోనుండి గట్టుయెక్కి నన్ను పొందునట్టి భాగ్యము కలవాడవైతివే. సంసారతాపము పోవునటుల నిత్యసూరుల గోష్ఠిలోనుండి చల్లనైతివికదా. నాయొక్క సృష్ట్యాది వ్యాపారములు సఫలమైనవి కదా. (ప్రణష్టస్యయథాలాభః) అనినటుల లభించకూడని వస్తువు లభించినదే. నీయొక్క రాకచేత యీ దేశము సనాథమైనదే. ఈగోష్ఠికి నాయకరత్నమువలె ఉండి నీవు సమీపించి ఔజ్జ్వల్యమును కలిగించితివే. (మనోహారైశ్చాటుభిరార్ద్రయంముదా) అనునటుల స్తుతి పాఠకులవలె స్తోత్రముచేసి, ఓఘమేఘస్వనముచేత నెమలివలె ఆడునటులచేసి, వ్యాధులకు ఆకరమైన శరీరములో తగులుకొని పెద్దకాలము కష్టపడి (వైద్యోనారాయణోహరిః) అనునటుల భేషజుడుగ ఉండిన సర్వేశ్వరుని సమీపించి, సకలవ్యాధులను నివర్తిచేసికొని, కృపాసముద్రములో అవగాహించిన యితని వ్యాధికుదిరి ఆరోగ్యస్నానముచేసిన పుత్రునిపిత చూచునటులను, సర్వేశ్వరునియొక్క వాత్సల్యసౌశీల్యాది గుణములలో లయించి, లేచినఆళ్వారును జూచినటులను, (లోచనాభ్యాంపిబన్నివ) అని శ్రీవిభీషణపెరుమాళును పెరుమాళుచూచినటులను, ముందు నన్నుచూడకపోతివే అను యితని దుఃఖముతీరగా తామరరేకులవలెనుండు నేత్రములతో కటాక్షించిపెద్దకాలము అనుభవించిన తాపమంతయు తీరునటుల అనుగ్రహించి, వీని మనోరథములను అన్నిటిని సఫలముచేసి (వివృణుతే తనుం స్వాం) అనునటుల యితనివిడువక (ఏషసర్వస్వభూతస్తు) అనునటుల ఆలింగనము చేసికొని, (కింనుస్యాచ్చిత్తమోహోయం) అనునటుల నిరతిశయ వ్యామోహముచేత పెరియపిరాట్టియారు తిరుహస్తములో నప్పగించగా, కంసవధానంతరము కృష్ణుని జూచిన దేవకీపిరాట్టివలె, పాలుపొంగి పారిన స్తనములచేత శరీరము అంతయు తడియునటుల ఆలింగనముచేసికొని ఉభయవిభూతి ఐశ్వర్యమును యీయగా, పుష్పములో పుట్టిన పెరియపిరాట్టియారుయొక్క కృపనుపొందిఆమె

యొడిలోనుండిదిగి, ముందుగనిలిచి వారి అందమును సేవించి అనుభవించి, ప్రవాహము ను యెదిరించి పోవుటకు సాధ్యపడనటుల యెదురుగనిలిచి అనుభవించుటకు సాధ్యపడ నందున పార్శ్వమునకు పోయి నిలిచి అనుభవించి, పిమ్మట వచ్చి వారి అందమును అను భవించి (పూర్వాంగాదధికాపరాంగకలహం)అని దానిలో ముందుగనిలిచి సేవించుటె మహా భోగ్యముగ ఉండుటచేత మరియు యెదురుగ వచ్చినిలిచి సౌందర్యతరంగ తాడ నతరళ చిత్తవృత్తిగలవాడై ఉత్తంసిత అంజలిగలవాడై ప్రదక్షిణములుచేసి విస్మితహృ దయుడై తన్నుపొందిన ప్రీతిచేత కలిగిన వారి ఆనందమును అనుభవించి(యత్రనాన్యత్ పశ్యతి) అనునటుల యింకొకవిషయములోకి మనసు పోక (హావుహావుహావు అహమన్న మహమన్న మహమన్నమ్) అను ప్రీతికి అలుగు యేర్పరచి, నోటినిండుగ స్తోత్రముచే యగా, శ్రీవైకుంఠనాథుడు చల్లని దృష్టిచేత కటాక్షించి సస్మితముగా స్నిగ్ధగంభీర మధురమైన మాటలతో పిలిచి, పిరాట్టిపట్టుకొనుటకు తగిన తామరసపుష్పమువలె, అ ధికభోగ్యమైన తిరువడిగళుచేత అతని శిరస్సును అలంకరించి తన తిరువడిలో చేర్చుకొ ని నిత్యకైంకర్యములో నియోగించగా ఆకైంకర్యమును పొంది, అభినివేశాతిశయము చేతనానావిధములైన దేహములను పరిగ్రహించి అశేషశేషవృత్తిలో అన్వయించి అస్థా నేరక్షావ్యసనములు గల నిత్యసూరులతో గుంపుగగూడి మంగళాశాసనము చేసి అమృత సాగరాంతర్నిమగ్నసర్వావయవములు గలవాడై యావత్కాలము ఉండును.

పిళ్లైలోకాచారియర్ తిరువడిగళే శరణమ్.

అర్చిరాదిముగిసినది.

శ్లో॥ లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్య సూనవే,
సంసారభోగిసందష్ట జీవజీవాతవే నమః.

MUSIC BOOKS

మిగుల మేలైన సంగీత గ్రంథములు.

గొప్ప విద్వాంసులగు మెసర్సు టి. శింగరాచార్యులు బ్రదర్సుచే వ్రాయఁబడినవి.

ఇదివరకు అనేక వేలు విక్రయమైనవి.

50 సంవత్సరముల నుండి వాడుకలో నున్నవి.

1. స్వరమంజరి—(10-వ కూర్పు) ఇందుస్వరావళులు, హెచ్చుస్థాయి వరుసలు, అలంకారములు, పిళ్ళారిగీతములు, గీతములు, స్వరజతులు, తానములు మొదలగు నంశములు గలవు. వెల రూ. 0-5-0

2. గాయకపారిజాతము—(8-వ కూర్పు) ఇందు విశేష స్వరావళులు, హెచ్చుస్థాయివరుసలు, జంటవరుసలు, 35 అలంకారములు గీతములు తాళపథకము నందమర్చబడిన 27 వర్ణములు ఆయా విద్వాంసులచే చెప్పబడిన 80 కృతులు, రాగమాలికయు గలవు. వెల రూ. 1-4-0

3. సంగీతకళానిధి—(4-వకూర్పు) ఇందు సంగీత శాస్త్రిలక్షణాంశములు, మేళకర్తలు, 400 జన్యరాగముల ఆరోహణావరోహములుగల రాగప్రకరణము రసకౌముది, అభినయదీపిక, దీక్షిత త్యాగరాజ ప్రభృతులచే జెప్పబడిన 143 కృతులు, (25 స్వరపరచబడినవి)జావళ్ళు, పదములు, ఇత్యాది అంశములు గలవు. వెల రూ. 1-4-0

4 గాయకలోచనము—(2-వ కూర్పు) ఇందు స్వరప్రస్తారము, రాగప్రస్తారము, తాళప్రస్తారము వేయిరాగములకు లక్షణము, అనేక పెద్దలు రచియించిన 330 కృతులు ఇంకనేక గొప్పయంశములు కల్గి యున్నది. వెల రూ. 5-0-0

5. గాయకసిద్ధాంజనము—(మొదటిభాగము,2-కూర్పు) ఇందుద్వావింశతి శ్రుతిస్వరూపము, శ్రుతిజాతివిభాగపథకము, మూర్ఛనాప్రస్తారము 72 మేళకర్తలు, 400 జన్యరాగములు, అకారాది ఛాయాస్వరములతోగూడిన 25 దీక్షితుల కృతులు, 60 త్యాగయ్యకృతులు, 2 కుప్పయ్యగారి కృతులు, 10 శ్యామాశాస్త్రిల కృతులును గలవు. వెల రూ. 2-0-0

6. గాయకసిద్ధాంజనము—(రెండవభాగము) ఇందు గాయక విద్వత్కవి జీవితములు, సంపూర్ణ షాడవ, సంపూర్ణ ఔడవ, షాడవ సంపూర్ణాది భేదములు గలరాగముల ఆరోహణావరోహణ క్రమములు, రాగముల ప్రస్తారక్రమము, ఛాయాస్వరములతోగూడిన 15 దీక్షిత, 60 త్యాగరాజ, 20 పట్ణం సుబ్రహ్మణ్యయ్య, 15 తచ్చూరు శింగరాచార్యులకృతులను, జావళ్ళు, హిందూస్థాని, తిల్లానలు, మొదలగు ననేకాంశములు గలవు. వెల రూ. 3-0-0

7. గానేందుశేఖరము—ఇందు పూర్వభాగమున 72 మేళకర్తలకును, అందలి జన్యరాగములకును దాదాపుగా 350 లక్షణగీతములు, పివప, తానములు, ఇంగ్లీషుస్వరములు, స్వరప్రస్తారవిషయము గలవు. ఉత్తరభాగమున 35 త్యాగయ్యగారి కృతులు పెద్దలు పాడినపల్లవులు, 20 జావళ్ళు, 2 రాగమాలికలు, 5 తిల్లానలు, 12 క్షేత్రియపదములు స్వరపరచి వ్రాయబడినవి. ఇది సుమారు 400 పుటలగ్రంథము. వెల రూ. 3-8-0

8. భగవత్సారామృతము—ఇందు శ్రీత్యాగరాజుగారు రచించిన భజన సంప్రదాయ కీర్తనములు గలపూర్వోత్తర భాగములును అందులకు సంబంధించిన ఇతర కృతులును దాపు 60 స్వరపరచి యున్నవి. వెల రూ. 0-4-0

ఈ ధరలలో వి. పి. పి. కర్చులు చేరలేదు

పది పుస్తకములు మొత్తముగా కొనువారికి ఒకపుస్తకము వెలలేక ఇవ్వబడును.
మా గ్రంథములను, వాని ధరలను వానిలో గల అంశములను తెలుపు
కేటలాగ్ కోరినవారికి ఉచితముగా పంపబడును.

తచ్చూరు • నరసింహాచార్యులు,
కోపు వెంకటాచలయ్య వీధి వద్దనుండు తంబునాయకన్ వీధి,
నెం. 2, గానోల్లాసినీశాల, (శశిలేఖా ఆఫీసు) మద్రాసు.